సాహితీ గది నిర్వహణకు అతిపెద్ద వేదిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు

: fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-5-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 93 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్ నౌకలను అనుమతించబోం

తెరుచుకున్న బద్రీనాథ్ దేవాలయం

5లో

# మూడేళ్లలో 'అమరావతి'



**• పర్యవేక్షణ బాధ్యత మంత్రులదే • త్వరలోనే నామినేటెడ్ భర్తీ**

**• కడపలో 3 రోజులు మహానాడు • టెలి కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు**

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** మూడేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణ పనులను పూర్తి చేసి, ఘనంగా ప్రారంభోత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ విషయంలో ఆకుంఠిత దీక్ష,సంకల్పంతో అందరు కలిసి పనిచేద్దామన్నారు. వాగ్దానం చేసాం, ఇక పనైయిపోయిందనే దిశలో కాకుండా పరిపూర్ణ కార్యచరణతో పని చేయాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులకు ఆకర్షించడంలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు ఒక స్థిర లక్ష్యంతో శ్రమించాలన్నారు. ప్రధాని సభ విజయవంతమైన నేపథ్యంలో కూటమి మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు, ముఖ్య నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇక అంతా మీ చేతుల్లోనే ఉందంటూ పురపాలక శాఖ మంత్రి నారాయణకు లక్ష్యాన్ని నిర్ధేశించారు. నిర్ధేశిత లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా సిఎంకు నారాయణ తెలిపారు. రాజధాని పునఃప్రారంభానికి ప్రధాని మోడీ అంకురార్పణ చేయడంతో ఇక పనులపై దృష్టి సారించినట్లు తెలిపారు.

ఇప్పటికే రూ.49వేల కోట్ల విలువైన 74 పనులకు అధికారులు ఏజెన్సీలను ఖరారు చేసి, ఎల్‌ఓఎలను అందచేశామన్నారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టరులను త్వరగా ప్రారంభించేలా చూడటంతో పాటు సకాలంలో పూర్తి చేయించడంపై దృష్టి సారించారు. ఐకానిక్ టవర్లు, హైకోర్టు, అసెంబ్లీ భవనాల లోపలి భాగాల నిర్మాణంపై చర్చిం చారు. త్వరలో ఐఐటి నిపుణుల క్షేత్ర పరిశీలన చేస్తామని తెలిపారు. నమూనాల పరిశీలన, ఖరారుకు సీఆర్డీఏ, ఐఐటి మద్రాసు మధ్య ఒప్పందం ఉంది. భవనాల డిజైన్లను ఐఐటి నిపుణులు పరిశీలించి ఆమోద ముద్ర వేస్తారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల నీటిలో నానిన ఐకానిక్ టవర్లు, హైకోర్టు పునాదుల పటిష్టతను ఐఐటీ నిపుణులు మరోసారి పరిశీలించనున్నారు. గతేడాది ఆగస్టులో నీరున్నప్పుడు ఓసారి పరిశీలించారు. నీరు తోడాక మరోసారి పరీక్షించాలని ఐఐటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి 2 నెలల క్రిందటే సిఆర్‌డిఏ లేఖ రాసింది. ఇప్పటికే హైకోర్టు నిర్మాణానికి టెండరు ఖరారైంది. ఐకానిక్ టవర్ల టెండర్లూ ఖరారైతే నిపుణులను అమరావతికి రప్పించాలన్న ఆలోచనలో సిఆర్‌డిఏ అధికారులు ఉన్నారు. నమూనాలు ఖరారైనందున, ఆ భవనాల్లో అధికారులు, సిబ్బంది ఛాంబర్లు ఎలా డిజైన్ చేయాలనే అంశంపై నమూనాలను పరిశీలించారు. హైకోర్టు భవనం టవర్ పైకి సందర్శకులు వెళ్తే అమరావతి నగరం మొత్తం కనిపించేలా డిజైన్‌లో స్వల్ప మార్పులు చేయాలని సూచించినట్లు మంత్రి సిఎం చంద్రబాబు నాయుడుకు వివరించారు. సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల టవర్ల టెండర్ల గడువును 5వ తేదీ వరకు సిఆర్‌డిఏ అధికారులు పొడిగించిన విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు. గత నెలలో 3 ప్యాకేజీల క్రింద రూ.4,689.82 కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ప్రస్తుతం మొదటి ప్యాకేజీ క్రింద రూ.1,126.51 కోట్లతో జిఎడి టవర్ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రూ.1,897.86 కోట్లతో 1.2 టవర్లు కలిపి, మూడో ప్యాకేజీ కింద రూ.1,684.45 కోట్లతో 3.4 టవర్లు కలిపి నిర్మించనున్నారు. తొలుత ఈ నెల 1 వరకే బిడ్లుదాఖలు చేసేందుకు >>2



# పాక్‌కు భారత్ మరో ఝలక్

## బాగ్‌లిహార్ డ్యామ్ గేట్లు మూసివేత

### పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌కు నీరు లేనట్లే

**న్యూఢిల్లీ, మే 4:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి భారత్ దిగ్బంధిస్తోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపేసిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి దాయాది దేశానికి నీటి సరఫరాను నిలిపివేసింది. పొరుగు దేశాన్ని ఎండగట్టే చర్యల్లో ఇది రెండోదిగా చెప్పాలి. ఓ క్షిపణిని పరీక్షించిన నేపథ్యంలో ఆ విషయం బయటకు వచ్చింది. నీటి ప్రవాహాన్ని ఆపేందుకు బాగ్‌లిహార్ డ్యామ్ స్లూయిస్ స్పిల్‌వేపై ఉన్న గేట్లను కిందకు >>2



# కడపలో మహానాడు

### 26, 27, 28 తేదీల్లో నిర్వహణ

### మహానాడు వేదిక ముస్తాబు షురూ

**కడప (పెండ్లిమర్రి) మే 4, ప్రభాత వార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు వేదిక ఖరారు అయ్యింది. మొదటిసారిగా కడపలో ఈనెల 26, 27, 28 తేదీలలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మహానాడును కడప నగర శివారులోని పబ్బాపురంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన స్థలంలో నిర్వహిస్తున్నారు. మహానాడు వేదిక ఖరారు కావడంతో ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితో పాటు >>2

# పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**నాయుడుపేట, మే 4 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా నాయుడుపేట, ఓజిలి మండలాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట మండలం వద్దిగుంట కండ్రిగలో అల్లం భాస్కర్(45), ఓజిలి మండలం గొల్లపాళెంలో కార్తీక్ (13)అనే బాలుడు పిడుగుపాటుకు మృతిచెందారు. బాలుడు కార్తీక్ పంటపొలాల్లో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురై అపస్మారకస్థితిలో పడిఉండటంతో పక్కనే ఉన్న స్థానికులు గుర్తించి 108సహాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే బాలుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడి తల్లిదండ్రుల రోదన పలువురిని కంటతడి పెట్టిం చింది. ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 4, ప్రభాతవార్త :** నేడు ప్రపంచమంతా భారతీయ యోగాను అభ్యసిస్తూ, సాధనకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో యోగా ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన విస్తరిస్తోందని, యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చునని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని లయన్స్‌క్లబ్ సమావేశ మందిరంలో గాయత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన అభినందన, సన్మాన సభకు రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల



ఆదివారం విజయవాడ సమీపంలో బందరు రోడ్డులో చెట్టుకూలిన దృశ్యం

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

## దెబ్బతిన్న ఉద్యాన పంటలు

### వరి, మొక్కజొన్నకు తీరని నష్టం

### విజయవాడలో ఈదురుగాలులతో వర్షం

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం ఉదయం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈదురు గాలుల దాటికి చెట్లనుంచి మామిడికాయలు రాలిపోయాయి. దీంతో మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. పలుచోట్ల రహదారుల వెంట వృక్షాలు నేలకొరిగాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. వర్షం ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది.

విజయవాడ నగరంలో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. పలుచోట్ల రహదారులపై నీరు నిల్చింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులకు ఈ వర్షం కొంత ఉపశమనంకల్గించింది. విజయవాడలోని మొగల్రాజపురం, పటమట ప్రాంతాల్లో భారీ వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిల్చింది. పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపం లోకి వర్షపు నీరు చేరింది. భారీ వర్షాల వల్ల ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేశారు. శ్రీ కనకదుర్గానగర గుండా భక్తులు రాకపోకలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశారు. పెనమలూరు, గన్నవరం నియోజక వర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు కొన్ని చోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. ఉయ్యూరు-కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కల్గింది. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం కల్గింది. ఎన్టీఆర్ జిల్లాలో భారీ వర్షం పడుతోంది. చెట్లు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. రోడ్లపై మోకాళ్ల లోతులో నీరు నిలిచింది. స్వయంగా కలెక్టర్ లక్ష్మీశా రంగంలోకి దిగారు. మోటార్లు పెట్టి నీటిని తోడించే చర్యలను కలెక్టర్ చేపట్టారు. రోడ్లపై పడిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించేలా దగ్గరుండి కలెక్టర్ లక్ష్మీశా పర్యవేక్షించారు. ఈరోజు ఈదురు గాలులతో కూడిన వర్షం పడిందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ట్రాఫిక్‌కు అంత >>2



# టెలికమ్యూనికేషన్ బ్యూరో డైరెక్టర్‌గా రేవతి

### అంతర్జాతీయ పదవికి శ్రీకాళహస్తి మహిళ

**తొట్టంబేడు,మే 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన ఓ మహిళకు అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ బ్యూరో డైరెక్టర్‌గా భారత దేశం తరఫున నామినేట్ చేసారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. ఆదివారం ఈ సమాచారం అందటంతో పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు. గతంలో రేవతి ఇండియా తరఫున ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్‌లో రేడియో రెగ్యూలైజేషన్ బోర్డులో అడ్వకేటింగ్ సేవలో పని చేస్తున్నారు. ఆదినుంచి శ్రీకాళహస్తికి చెందిన మహిళలకు అరుదైన అవకాశం లభిస్తుంది. జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన మహిళల్లో >>2

# క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో 25 వేల ఉద్యోగాలు

## భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశపు తొలి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజా రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ శుభపరిణామాన్ని ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. 25,000 ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపొందిందని వివరించారు. విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించడానికి పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో స్థానికుల ప్రతిభను ప్రపంచానికి అందించే శక్తివంతమైన సాధనమిదని చెప్పారు. ఈ ప్రపంచస్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, కథల తయారీతో పాటు ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుందని వెల్లడించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ వేదిక కానుందని తెలిపారు. సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా ఇది మారుతుందన్నారు. పరిపాలనా విధానాల్లో తాము తీసుకుని వస్తున్న మార్పులకు ప్రజలనుంచి అనుహ్య స్పందన లభిస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఎక్స్' ఖాతాలోనే ఒకప్పుడు పాలనను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లామని చంద్రబాబు అన్నారు.. ఇప్పుడు ఏకంగా ప్రజల చేతుల్లోకే పరిపాలన వెళ్లిందన్నారు. పాలన సంస్కరణల్లో మనం తీసుకున్న ప్రతి రంగం విజయవంతమైందన్నారు. వాటవ్స్ గవర్నెన్స్‌తో ప్రజలు ప్రభుత్వం నుంచి >>2



ప్రమాదంలో ధ్వంసమైన వాహనాలు

# ఒక్కచోటే మూడు ప్రమాదాలు

### ఐదుగురు మృతి

**ఒంగోలు, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లాలో దాదాపు ఒకే సమయంలో మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున ఒంగోలు మండలం కొప్పోలు సమీపంలో కోడిగుడ్ల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడి ముగ్గురు మృతి చెందారు. నెల్లూరు నగరానికి చెందిన లారీ డ్రైవర్ రమణయ్య(60), నెల్లూరు జిల్లా గుడిపల్లిపాడుకు చెందిన ఆర్.బాబు(45), అదే గ్రామానికి చెందిన నాగేంద్ర (25) అక్కడికక్కడే మృతి చెందారు. బోల్తా పడిన లారీని మరో లారీ ఢీకొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆ ట్రాఫిక్‌లో ఆగి ఉన్న కారును వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు లారీల మధ్య ఇన్నోవా కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న టి.పావని(25), కౌషిక్(14) మృతి చెందారు. వీరు గుంటూరు జిల్లా కాకాణి నుంచి తిరుమలకు దైవదర్శనం కోసం వెళ్తున్నట్లుగా గుర్తించారు. ఈ కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.

**సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్న ఎస్పీ:** ఒంగోలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదస్థలాన్ని స్వయంగా పరిశీలించిన >>2

# ప్రపంచస్థాయి డిజైన్లతో 'అమరావతి'

### - మంత్రి నారాయణ

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగరంలో నిర్మించే భవనాలు ప్రపంచ ప్రఖ్యాత డిజైన్లతో ఉండేరీతిలో చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆయన 'ఎక్స్' వేదికలో ఆ విషయంలో రాజీపడొద్దని రాజధానికి డిజైన్లు అందిస్తున్న నార్మన్ ఫోస్టర్స్, హాఫీజ్ కాంట్రాక్టర్, ఎల్‌అండ్‌టి సంస్థల ప్రతినిధులకు స్పష్టం చేసారు. వారితో కీలకంగా జరిపిన సమావేశంలో అసెంబ్లీ, సెక్రటేరియట్, ఇతర నిర్మాణాల్లో ఆధునికత ఉట్టిపడేలా ఉండాలని సూచించినట్లు వివరించారు. గ్రీన్ బిల్డింగ్ తరహాలో నిర్మిస్తున్న భవనాలకు తగిన విధంగా రూపకల్పన ఉండాలని సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా డిజైన్లు సిద్ధం చేయాలన్నారు. దీనిపై ఆయా సంస్థల ప్రతినిధులు వారు >>2



# కుప్పం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేకరణ సర్వే

**కుప్పం, మే 4 ప్రభాతవార్త :** కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం, శాంతిపురం మండలాల మధ్యలో ఎయిర్‌పోర్ట్ నిర్మించాలని సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించిన విషయం విదితమే. 2019లో సిఎం చంద్రబాబునాయుడు ఎయిర్‌పోర్టు నిర్మాణంకు శంకుస్థాపన చేసి 100 కోట్ల నిధులు కూడా మంజూరు చేశారు. అప్పట్లో దాదాపు 483 ఎకరాల మేర భూములను కార్గో ఎయిర్‌స్ట్రిప్ నిర్మాణం కోసం సేకరించి పలువురు రైతులకు భూపరిహారం సైతం అందించారు. అయితే అదే ఏడాది వైఎస్సార్సీ ప్రభుత్వం రావడంతో కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది జరిగిన ఎన్నికల్లో సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి మరలా అధికారంలో వచ్చింది. దీంతో కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణ ఆశలు రెక్కలు తొడిగాయి. శాంతిపురం మండలం అమ్మవారిపేట, రామకుప్పం మండలం కిలాక్ పోడు, విజలాపురం ప్రాంతాల మధ్య >>2




ఆదివారం న్యూఢిల్లీలోని సుబ్రమ్మణ్యం ఆడిటోరియంలో కొత్తగా రూపొందించిన వరివంగడాలను ఆవిష్కరిస్తున్న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

# మూడేళ్లలో 'అమరావతి'

>> గడువిచ్చామన్నారు. కాంట్రాక్టర్లు విజ్ఞప్తిపై మరో 4 రోజులు పొడిగించారు. ఈ సందర్భంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ అమరావతి ఒక నగరం కాదు, ఆధునాతన శక్తిగా మారుతుంది అంటూ అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన ప్రసంగం స్ఫూర్తి నింపిందని తెలిపారు. ప్రధాని ఇలా అనడం గర్వకారణమని చెప్పారు. ప్రజలందని భాగస్వామ్యం, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల కృషితో సభ విజయవంతమైందని వెల్లడించారు. మంత్రులు, ఎంఎల్ఏలు సమన్వయంతో పనిచేశారని, ప్రభుత్వ యంత్రాంగం సమర్ధంగా విధులు నిర్వర్తించిందంటూ సిఎం అభినందించారు. రాష్ట్ర వృద్ధిరేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందన్న ప్రధాని వ్యాఖ్యలు భవిష్యత్తు రాజధానిని ఆవిష్కరించాయని పేర్కొన్నారు. ప్రజా రాజధానికి ఆయన భరోసా ఇచ్చారని, దేశానికే అమరావతి మార్గదర్శిగా రూపొందుతుందన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతోనే సభ విజయవంతమైందని చెప్పారు. అమరావతి ఆవశ్యకతను వివరించేందుకే ప్రధాని చేతుల మీదుగా పనులు పున:ప్రారంభించామని వివరించారు. అమరావతి నగరం కాదు, ఒక శక్తిగా మారుతుందన్న ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయని తెలిపారు. రాష్ట్ర వృద్ధి రేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ఆయన చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయని చెప్పారు. మోడీ ప్రసంగం ప్రజల పట్ల ఉన్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. మంత్రులు, నేతలకు అప్పగించిన పనులను బాధ్యతగా వ్యవహరించి బ్రహ్మాండంగా పని చేశారని అభినందించారు. లక్షల మంది ప్రజలు పోటెత్తినా ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అన్ని ప్రాంతాల ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా కార్యక్రమం జరిగిందన్నారు. సభ నిర్వహణకు సమస్త ప్రభుత్వ యాంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని వివరించారు. ఈ కార్యక్రమంపై అన్ని వర్గాల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని మంత్రులు పార్థసారథి, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, తమ అభిప్రాయాలు చెప్పారు. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు కూడా జరపాలని చంద్రబాబు ఈ సందర్భంగా అన్నారు. మూతబడే స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించాం.

మూతబడే స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించాం. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. బిపిసిఎల్, ఆర్సెలార్ మిట్టల్, సీమలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్స్, ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసుకుంటున్నాం. లేపాక్షికొప్పర్తి కారిడార్ తీసుకొస్తాం. ఇటీవల 11 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులు ప్రారంభించాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లో పార్కులు ఏర్పాటు చేస్తాం. కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు..

**మిగిలిన నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ చేస్తామన్న సిఎం చంద్రబాబు..**

రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతంలో కార్యకర్తల కృషి అభినందనీయమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేసినా వైఎస్సార్సీ చౌకబారు విమర్శలు చేస్తోంది.. తిప్పికొట్టండని శ్రేణులకు సూచించారు.

# పాక్‌కు భారత్ మరో ఝలక్

>> దించేశారు. దీంతో పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. ఇది స్వల్పకాల చర్యగా అక్కడి అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో అవసరమైతే భారత్ కఠిన చర్యలు తీసుకోగలదని పాక్‌కు తెలియజేసినట్లైందని చెప్పారు. బాగ్ లిహార్ డ్యామ్‌ను 900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి నిమిత్తం చినాబ్ నదిపై 2008లో నిర్మించారు. డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు కాగా, సింధు జలాల ఒప్పందం కింద పాక్‌కు అత్యధిక వాటా నీళ్లు లభించిన నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎక్కువగా పంటపొలాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. ఉగ్రదాడి జరిగిన తర్వాత ఏప్రిల్ 26న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేసింది. ఆ తర్వాత 29 నాటికే ఈ డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు వెళుతున్న జలాలు నిలిచిపోయినట్లు ఉపగ్రహ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్‌లోని సియాల్ కోట్ వద్దకు వచ్చేసరికి చినాబ్ పూర్తిగా ఎండిపోయింది. పాక్‌లోని పంజాబ్‌లో పత్తి, వరి సాగుకు ఈ నీరు చాలా ముఖ్యం. గత వారం జీలం నది వరద ప్రవాహం పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భయపెట్టింది. అక్కడి ముజఫరాబాద్ సమీపంలో గత వారం జీలం నదిలో నీటి మట్టం ఒక్కసారిగా కొన్ని అడుగులు పెరిగిపోయింది. దీంతో స్థానిక అధికారులు హట్టియాన్ బాలా అనే ప్రాంతంలో ఎమర్జెన్సీ ప్రకటించాల్సి వచ్చింది.

**ఎయిర్‌చీఫ్‌తో ప్రధానిమోడీ ఎమర్జెన్సీ మీట్**

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోడీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ తో ప్రధాని భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ముందురోజు భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా రెండుసార్లు సమావేశమైంది. తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తాయని తెలిపారు. గతవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఎఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

# 25 వేల ఉద్యోగాలు

>> అవసరమైన సేవలు అందుకుంటున్నారన్నారు. గతంలో నేను ప్రజల వద్దకు పాలన ప్రవేశపెట్టాను. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచం వేగంగా మారుతోంది. ఈ పోటీ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉండాలి. ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలి. కేవలం 25 ఏళ్లలోనే అమెరికన్ల కంటే రెండింతలు ఆదాయం సంపాదించింది మన తెలుగువారే అయినందుకు నాకు గర్వంగా ఉంది. నేనూ, ప్రధాని మోడీ, మిత్రులు పవన్ కల్యాణ్ ఆలోచించేంది ఒకటే. మన రాష్ట్రం, దేశం బాగుండాలని. ప్రపంచంలో మనదేశం అగ్రస్థానంలో ఉంటే, దేశాన్ని నడిపించే శక్తి తెలుగుజాతికి ఇవ్వాలని ఆ భగవంతుణ్ని కోరకుంటున్నాను. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం కళ తప్పిందన్నారుజ. గత ప్రభుత్వ పాలనలో ఆ ఐదేళ్లూ రాష్ట్రం కళ తప్పింది. అందరం కూర్చుని సంతోషంగా మాట్లాడుకునే పరిస్థితి లేదు. గడిచిన ప్రభుత్వం సృష్టించిన సమస్యలు నా సుధీర్ఘ రాజకీయ అనుభవంలో ఏనాడు చూడలేదు. అన్నీ చిక్కుముడులే. ఒక్కో చిక్కుముడిని విడదీస్తూ వ్యవస్థను సరిచేస్తున్నాం. ఈ ఏడాది రూ. 3.22 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాం. ప్రజల ఆదాయం పెరగాలి. తద్వారా జీవన ప్రమాణాలు పెరిగి అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి. మనం విశాలతతో ఆలోచించాలి. టెక్నాలజీని యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఆనాడు నేను హైటెక్ సిటీ నిర్మించాను. ఐటీని ప్రమోట్ చేశాను. దీంతో వేలాది మంది ఐటీ నిపుణులు పుట్టుకొచ్చారు. వారంతా దేశ, విదేశాల్లో ఆర్థికంగా స్థిరపడ్డారు. వారి తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు. అప్పుడు ఐటీ ప్రమోట్ చేశాను. ఇప్పుడు ఎఐ, క్వాంటమ్ వ్యాలీ గురించి మాట్లాడుతున్నాను. అలాగే ఆనాడు నేను సెల్ ఫోన్లను ప్రమోట్ చేస్తే దాన్ని కూడా కొందరు ఎగతాళి చేశారు. ఈరోజు సెల్ ఫోన్ లేకపోతే మనం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. అయితే సెల్ ఫోన్‌ను సక్రమంగా వినియోగించుకుంటే జీవితంలో అనూహ్య మార్పులు వస్తాయి. వ్యసనంగా మారితే మాత్రం సమస్యలు వస్తాయి. పేదరిక లేని రాష్ట్రమే గమ్యం. అందుకే పీ4ను తీసుకుని వచ్చాను. ప్రపంచం మొత్తం అధ్యయనం చేసి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఇది డబ్బుతో పరిష్కారమయ్యేది కాదని మనస్సు పెట్టి పనిచేసి సమస్యను పరిష్కరించేదని చెప్పారు. సాయాజీరావు చేసిన సాయం అంబేద్కర్ ఎదుగుదలకు ఎలా ఉపయోగపడిందో మార్గదర్శిలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఇలా కొందరు గొప్ప వ్యక్తులుగా ఎదగడానికి వెనుకుండి దోహదపడిన వారు ఉన్నారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ లేకుంటే తానూ సాధారణే వ్యక్తిగానే ఉండేవాడినని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన వద్ద నేర్చుకున్న క్రమశిక్షణ, పట్టుదలే తన ఎదుగుదలకు ఆదర్శమని వెల్లడించారు. పీ4 విధానం సరికొత్త చరిత్రకు శ్రీకారం అవుతుందన్నారు. రాష్ట్రాన్ని పేదరికం లేని ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకే ఉగాది నాడు ఈ విధానానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. గత ఐదు దశాబ్దాలుగా రాజకీయరంగంలో తనను ఆదరిస్తున్న తెలుగు ప్రజలకే ఈ జీవితం అంకితం తప్ప వేరే ఆలోచనలు లేవని సీఎం స్పష్టంచేశారు. జనసంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది.

ఈ 9 నెలల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా పీపుల్స్ ఫస్ట్ నినాదంతోనే పాలన సాగిస్తున్నాం. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి అందిస్తూనే మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం. ఇప్పటి వరకూ అనుకున్న ఏ ప్రణాళిక విఫలం కాలేదు. అలాగే పీ4 కూడా విజయవంతమవుతుందనే నమ్మకం ఉంది. సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్న 10 శాతం మంది నిరుపేదలుగా ఉన్న 20 శాతం మందితో కలిసి పనిచేయడమే ఈ విధానం. ప్రజల్ని ఆస్తిగా తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి. మట్టిలో మాణిక్యాల్ని అబ్దుల్ కలాంల్లా తయారు చేద్దాం. బంగారు కుటుంబాల జీవితాల్లో మార్పు తెచ్చే వరకూ నా ప్రయత్నాన్ని వదిలిపెట్టనుఅని చంద్రబాబు స్పష్టంచేశారు.

# రావిగుంటపల్లిలో పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**రాపూరు (నెల్లూరు), మే 4, ప్రభాతవార్త :** రాపూరు మండలంలోని రావిగుంటపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై తాటిబోయిన చిన్నయ్య(51), మృతి చెందాడు. మృతుడు గ్రామానికి సమీపంలోని అడవులలో గోర్రెలు మోపుతుండగా ఒక్కసారిగా వచ్చిన ఈదురుగాలులు, ఉరుములు, మేరుపులతో కూడిన గాలికి పిడుగుపడటంతో పిడుగు పాటుకు గురైనాడు. సహచర గోర్రెల కాపరుల సమాచారంతో చిన్నయ్య కుటుంబ సభ్యులు, సహచరులు అక్కడికి వెల్లి చూడగా చిన్నయ్య మృతి చెంది వున్నాడు. మృతునికి బార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. నీరుపేద కుటుంబం అయిన మృతుని కటుంబాన్ని అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కడపలో మహానాడు

>> పలువురు నాయకులు పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమానికి పూజ చేశారు. సుమారు 10 జేసీబీలను, ప్రొక్లైన్లను ఏర్పాటు చేసి స్థలాన్ని చదును చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 9వ తేదీన భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించి పనులను మొదలు పెట్టనున్నారు. నాలుగు లైన్ల రింగురోడ్డు కావడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అధికారులు పేర్కొన్నారు. సుమారు నగరానికి పది కిలోమీటర్ల దూరంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు గానీ మరే ఇతర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# ప్రపంచస్థాయి డిజైన్లతో 'అమరావతి'

>> రూపొందించిన డిజైన్లకు సంబంధించిన పద్ధతి, అలా ఎందుకు ఏర్పాటు చేశామనే అంశాలను మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి మాట్లాడు తూ.. వీలైనంత త్వరగా వాటిని ఖరారు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గతంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి మాకీ అసోసియేట్స్, నార్మన్ ఫోస్టర్స్, వాస్తుశిల్పి సంస్థలు ప్రణాళికలు రూపొందించాయి. వీటిల్లో తొలుత మాకీ అసోసియేట్స్ ప్లాను ఎంపిక చేశారు. అనంతరం వాటిని వద్దనుకున్నారు. తరువాత నార్మన్ ఫోస్టర్స్ రూపొందించిన ప్లానును ఆమోదించారు. ప్రస్తుతం అదే ప్లానును అమలు చేయాలని నిర్ణయించారు. రాజధాని .పున:ప్రారంభ పనులు మొదలైన నేపథ్యంలో ఆలస్యం చేయడానికి వీల్లేదని సూచించారు. అయితే ప్రస్తుతం ఉన్న ప్లాను నార్మన్ ఫోస్టర్స్ సంస్థ ఇచ్చిన నేపథ్యంలో వాటిని మెరుగుదల చేయడం, మరింత అధునాతనంగా రూపొందించే అంశంపై మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 05-05-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
అష్టమి ఉ.7.37
ఆశ్లేష మ.2.05
వర్జ్యం రా.3.00-తె.4.43
దు.మ.12.31-మ.1.22, 2) మ.3.04-3.55
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాలు నిదానిస్తాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** కొత్త ఋణ యత్నాలు చేస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం:** ఉద్యోగాలలో పనిభారం పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గుంటారు.

**సింహం:** కొత్త వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. పాతబాకీలు వసూలవుతాయి. వస్తువులు సేకరణ.

**కన్య :** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో హోదాలు పొందుతారు. ఇంటా బయటా అనుకూలం.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆప్తుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృశ్చికం:** నూతన పరిచయాలు విస్తరిస్తాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు. వాహనయోగం.

**ధనుస్సు:** వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో మరింత ఉత్సాహంగా సాగుతారు. వస్తులాభం.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** ఋబాధలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా సాగుతాయి.

**మీనం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

>> రాయం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. కూలిన చెట్లను వెంటనే తొలగించామని చెప్పారు. రేపు, ఎల్లుండి కూడా ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద నిల్చోవద్దని, వాహనాలు రక్షణగా ఉండే ప్రదేశాల్లో పార్కింగ్ చేయాలని చెప్పారు. వర్షాలు పడే సమయంలో తప్పని సరైతేనే ప్రజలు బయటకు రావాలని అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా కాల్ చేయాలని కలెక్టర్ లక్ష్మిశా సూచించారు.

ఇక అల్లూరి, అనకాపల్లి, శ్రీసత్యసాయి జిల్లాల్లో శనివారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. వర్ష బీభత్సవానికి పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శ్రీసత్యసాయి జిల్లాలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రెండు గంటలపాటు ఏకధాటిగా కుండపోత వర్షం పడింది. ఉరుములు, మెరుపులతో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. అరకులోయ సహా పలు ప్రాంతాల్లో వానకు గాలి తోడైంది. రాజవొమ్మంగిలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోని భారీ మామిడి చెట్టు పడి వ్యవసాయ శాఖ కార్యాలయ భవనం దెబ్బతింది. కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ కొత్త బొర్రంపేటలో ఈదురుగాలులకు ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో భారీ వర్షానికి పలు గ్రామాల్లో రోడ్లు జలమయమయ్యాయి. నక్కపల్లిలో మోటమర్రి సత్రం వద్ద చెట్టు విరిగి షాపులపై పడింది. వైసిపి కార్యాలయంతోపాటు అక్కడ ఉన్న పలు దుకాణాలు దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రాజయ్యపేటలో విద్యుత్ స్తంభం, కొబ్బరి చెట్టు విరిగిపోయాయి. మాడుగుల మండలం ఘాట్‌రోడ్డు, పాడేరు వెళ్లే ప్రధాన రహదారిలో చెట్లు పడిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. శ్రీ సత్యసాయి జిల్లాలో వర్షం కన్నా విపరీతమైన ఈదురు గాలుల వల్ల ఎక్కువ నష్టం జరిగింది. బుక్కపట్నం, నల్లమాడ, ధర్మవరం, కదిరి మండలాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. 22 ఎకరాల్లో అరటి చెట్లు నేలకు ఒరిగినట్లు అధికారులు తెలిపారు. భీమవరంలో ఉదయం నుంచి కుండపోతగా వర్షం కురుస్తోంది. భారీ ఈదురుగాలులకు పలు ప్రాంతాల్లో వృక్షాలు నేలకూలాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. ఉండి, భీమవరం, ఆకివీడు, కాళ్ల మండలాలల్లో ఆరబెట్టిన ధాన్యం రాసులు వర్షానికి తడిసి ముద్దమడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏలూరు జిల్లా పోలవరం, జంగారెడ్డిగూడెం నియోజకవర్గాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపిలేని వర్షంతో జనజీవనం స్తంభించింది. రహదారులన్నీ జలమయమయ్యాయి. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డి టగూడెం మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. వర్షాలతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు వేసవితాపం నుంచి ఉపశమనం పొందారు. కోనసీమజిల్లాలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. అమలాపురం, అంబాజీపేట, అయినవల్లి, మామిడికుదురు, కొత్తపేట, పి.గన్నవరం మండలాల్లో జోరు వాన కురిసింది. వర్షం కురవడంపై కొబ్బరిరైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. అకాల వర్షానికి ధాన్యం తడవడంతో వరి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిప్రాంతాల్లో పొలాల్లో కోతకోసి ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రైతులు పట్టలు కప్పుతున్నారు.



ఆదివారం ఎమ్మెల్యే బాలకృష్ణను సత్కరిస్తున్న అనిల్, నాగరాజు దంపతులు

# ఎమ్మెల్యే బాలకృష్ణకు సన్మానం

**హిందూపురం మే 4 ప్రభాతవార్త :** తెలుగు సినీ పరిశ్రమ దిగ్గజం, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌర సన్మాన సభ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో సాయంత్రం ఆహ్లాదకరమైన వాతావరణంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన వేడుకలను వీక్షించేందుకు నియోజకవర్గం నుంచి కాకుండా జిల్లా నలుమూలల నుంచి వేలాదిమంది నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. సాయంత్రం 7:40 గంటలకు వేదిక వద్దకు బాలయ్య, వసుంధర దేవి దంపతులు రాగానే ప్రాంగణమంతా జై బాలయ్య నినాదాలతో హోరెత్తించింది. బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాస్ రావు, పిఏలు వీరయ్య, బాలాజీ లతోపాటు మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు కార్యక్రమం నిర్వాహకులుగా సక్సెస్ అయ్యారు. ముఖ్య అతిథులుగా మంత్రి సవితమ్మ ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ పార్థసారథి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న మొదలగు నాయకులు హాజరయ్యారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ హిందూపురం ప్రజల దాహార్తి తీర్చిన బాలయ్య దేవుడు అని పొగడ్తలతో ముంచేత్తారు. బాలకృష్ణ సినిమాల్లో పంచ్ డైలాగులను పల్లె రఘునాథ్ రెడ్డి వేదికపై చెప్పడంతో బాలయ్య అభిమానులు కేరింతలు కొట్టారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ తండ్రి ఎన్టీఆర్ మంచి స్ఫూర్తి పొంది సినీ, రాజకీయ రంగాల్లో ప్రజల ఆశీస్సులను పొందాలని అన్నారు. పద్మభూషణ్ అవార్డు తనకు రావడం తల్లితండ్రుల ఆశీర్వాదం అన్నారు. హిందూపురం అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. తనపై అభిమానంతో నాయకులు ఇంత పెద్ద ఎత్తున పౌర సన్మాన సభ చేయడం పై అభినందనలు తెలియజేశారు. అనంతరం బాలయ్యను పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు సన్మానం చేశారు. హైదరాబాద్ శ్రేయ సంస్థ నేతృతంలో ఏర్పాటు చేసిన భారీ వేదికపై డాన్సర్లు బాలయ్య పాటలకు స్టెప్పులేసి అదరహో అనిపించారు. పలువురు సంగీత కళాకారులు అద్భుతమైన రీతిలో పాటలు ఆలపించి శభాష్ అనిపించుకున్నారు.

# టెలికమ్యూనికేషన్ బ్యూరో డైరెక్టర్‌గా రేవతి

>> మొదటి మహిళ శ్రీకాళహస్తికి చెందిన ఉపాధ్యాయురాలు కావటం విశేషం. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో రేవతికి గుర్తింపు రావటం శ్రీకాళహస్తికి గర్వకారణం అని పలువురు అభినందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం చిన్నకనపర్తికి చెందిన కోడలు ఎం.రేవతి. భారత ప్రభుత్వం సారథ్యంలో రేడియో కమ్యూనికేషన్ శాఖలో అత్యున్నత స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. తన ప్రతిభా పాటవాలతో అంచెలంచెలుగా ఎదిగిన రేవతి రెండేళ్ల క్రితం ఇండియా తరఫున ఇంటర్నేషనల్ రేడియో కమ్యూనికేషన్ సలహా కమిటి సభ్యురాలుగా ఎంపికయ్యారు. 136 దేశాలు మద్దతుతో రెండేళ్ల క్రితం ఎంపికైన రేవతి ప్రస్తుతం అరుదైన బ్యూరో డైరెక్టర్‌గా ఎంపికయ్యారు.

అంతర్జాతీయ స్థాయిలో మొట్టమొదటి సారిగా టెలికమ్యూనికేషన్ రంగంలో ఓ మహిళ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈ గొప్పదనం భారత దేశానికి దక్కింది. అది కూడా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి చెందిన కోడలికి దక్కటం ముదావహం అని పలువురు ప్రశంసించారు. అత్యంత జనాభా కల్గిన ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం అందుకున్న మొట్టమొదటి మహిళ శ్రీకాళహస్తికి చెందిన వారు కావటం ఈ ప్రాంతంలోని ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు. రేవతి టెలిస్పక్ట్రమ్ సాటిలైట్ అర్బిటర్ మేనేజ్‌మెంట్ విభాగంలో సుమారు 30 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తున్నారు. ఆమెకు శివయ్య ఆశీర్వదంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావటం శివయ్య ప్రసాదంగా చెబుతున్నారు.

## రాహుల్ గాంధీని హిందూమతంనుంచి బహిష్కరిస్తున్నాం.. బద్రీనాథ్ స్వామీ అవిముక్తేశ్వరానందజీ సంచలనం

**డెహ్రాడూన్, మే 4:** కాంగ్రెస్ నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ శ్రీరాముడిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈక్రమంలో జ్యోతిర్మఠానికి చెందిన శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి సంచలన ప్రకటనచేసారు. రాహుల్ గాంధీ ఇకపై హిందూ మతంలో భాగం కాదని అన్నారు. ఆతడిని హిందూ మతంనుంచి బహిష్కరిస్తామని ప్రకటించారు. బద్రీనాథ్‌లోని శంకరాచార్య ఆశ్రమంలో స్వామి అవిముక్తేశ్వరానంద మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నిత్యం హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా వ్యాఖలుచేస్తున్నారని, మనుస్మృతికి సంబంధించి రాహుల్‌గాంధీ పార్లమెంటులోచేసిన ప్రకటన సనాతన ధర్మ అనుచరులందరినీ బాధకు గురిచేసిందన్నారు.

# భూసేకరణ సర్వే

>> పూర్తిస్థాయిలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు సిఎం చంద్రబాబు అంగీకరించారు. దీంతో గతంలో సేకరించిన ఎయిర్‌పోర్టు భూములకు అదనంగా మరో 600 ఎకరాల భూసేకరణ చేసి పూర్తిస్థాయి ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టడంతో పాటు ఇక్కడే విమానాల మరమ్మత్తుల కేంద్రం ఏర్పాటుకు సైతం ప్రభుత్వం తగు చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం ఓ పక్క రెవెన్యూ మరో పక్క ఆర్‌అండ్‌బి అధికారులు భూముల్ని గుర్తించి సర్వే పనుల్లో నిమగ్నమవుతున్నారు. సుమారు 1100-1200 ఎకరాల విస్తీర్ణంలో కుప్పం ఎయిర్‌పోర్టును నిర్మించనున్నారు. శనివారం రాష్ట్ర ఉన్నతాధికారి ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలాలను స్థానిక అధికారులతో కలసి పరిశీలించారు. ప్రతిపాదిత భూములను సమీప గ్రామాల ప్రజలు ఇబ్బంది పడకుండా భూసేకరణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిసింది. భూసేకరణ సాధ్యాసాధ్యాలపై త్వరగా నివేదిక అందించాలని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. అవసరమైన రోడ్ల నిర్మాణంపై కూడా చర్చించినట్లు తెలిసింది. ఏది ఏమైనా సాధ్యమైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు అవసరమైన భూములు సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) అనుమతులు రాగానే కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# ఒక్కచోటే మూడు ప్రమాదాలు

>> ప్రకాశం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ప్రమాద కారణాలపై ఆరా, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. వాహన చోదకులు వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి వాహనాలను నడపాలని, రహదారి భద్రత సూత్రాలను పాటిస్తూ సురక్షితంగా, క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని ఎస్పీ కోరారు. ఎన్‌హెచ్-16 నేషనల్ హైవే కొప్పోలు ఫ్లైఓవర్ బ్రిడ్జి ఒంగోలు నుండి నెల్లూరు వైపు మార్గంలో ఆదివారం తెల్లవారుజామున మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మరణించడం అత్యంత బాధాకరంగా ఉందని ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదం చాలా దురదృష్టకరమని మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రమాదం జరిగిన తీరు, కారణాలను పరిస్థితిని నిషితంగా సమీక్షించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి సమగ్ర విచారణ జరుపుతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ దామోదర్, ఒంగోలు ఉప రవాణా కమీషనర్ సుశీల అన్నారు. కొప్పోలు నేషనల్ హైవే మీద ఆగి ఉన్న లారీని వెనుక వస్తున్న కోడిగుడ్ల లారీ ఢీకొనడంతో లారీ తిరగబడిన ప్రమాదంలో ముగ్గురు మరణించారని, అదే మార్గంలో సుమారు 500 మీటర్ల సమీపంలో ఆగి ఉన్న కారు, ట్రాక్టర్‌ను అదే మార్గం వైపు నుండి వెళ్తున్న లారీ రెండింటిని ఢీకొనగా ఎటువంటి ప్రమాదం జరగలేదని, సుమారు 500 మీటర్ల సమపంలో అదే మార్గంలో ఆగి ఉన్న కారును, నెల్లూరు వైపు వెళ్తున్న కారును వెనుక ఉన్న లారీ బలంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మరణించగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయని ఎస్పీ తెలిపారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ సంఘమిత్ర ఆసుపత్రికి పంపించడం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్‌ను ప్రొక్లైన్‌ల సహాయంతో త్వరితగతిన చర్యలు చేపట్టి ట్రాఫిక్ క్లియర్ చేశారని ఎస్పీ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్‌కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, గిద్దలూరు సీఐ సురేష్, నేషనల్ హైవే అధికారులు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.



# డిప్యూటీ స్పీకర్‌పై చర్యలు తీసుకోండి

## సీఎం చంద్రబాబుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు బహిరంగ లేఖ

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే కె.రఘురామకృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆదివారం బహిరంగలేఖ రాశారు. కె.రఘురామకృష్ణంరాజు ఆదేశాలు, ప్రోద్బలంతో పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళను, చిన్నదుకాణాలను బుల్డోజర్లతో తొలగించటం. పాలకోడేరు అల్లూరి సీతారామరాజు నగర్ పేదలపై, మహిళలపై మగపోలీసుల బలప్రయోగాన్ని ప్రదర్శించటంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పాలకోడేరు, ఆకివీడు, ఉండి, కాళ్ల మండలాలు కలిగి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే కె.రఘురామకృష్ణంరాజు ప్రోద్బలంతో ప్రారంభంలో ఆకివీడు మండలంలో 355, పాలకోడేరు మండలంలో 165, కాళ్ల మండలంలో 100 మొత్తం 700 పైగా పేద ఇళ్లను, ఉండిలో చిన్న దుకాణాలు అక్రమంగా కూల్చేశారు. నియోజకవర్గంలో ఇంకా పెద్దసంఖ్యలో కూల్చడానికి పేద ప్రజలకు నోటీసులు కూడా ఇచ్చియున్నారు. మే 15లోగా అన్ని ఇళ్లు కూల్చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఇళ్లను సైతం కూల్చేస్తామనడం చాలా అన్యాయం అమానుషం. అందరికీ ఇళ్ళు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వ నిర్ణయానికి, స్ఫూర్తికి ఇది పూర్తి విరుద్ధం.

# అభివృద్ధిని అటకెక్కించిన గత ప్రభుత్వం: మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 4, ప్రభాతవార్త-వైద్యం:** వ్యక్తులపై అక్రమ కేసులు బనాయించడంపై పెట్టిన శ్రద్ధతో పదోవంతు దృష్టి కూడా విద్యాలయాలపై వైసీపీ ప్రభుత్వం పెట్టలేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు సాగిన జగన్ సర్కార్ అస్తవ్యస్థ పాలనతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో మూతపడ్డ వీఆర్ హైస్కూల్‌ని ఆధునీకరించి నిరుపేద విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి నారాయణ వీఆర్‌సీ పాఠశాల పునర్నిర్మాణ పనులను కమీషనర్ నందన్‌తో కలిసి పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్‌లో ఉన్నటువంటి పాత శిధిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. నెల్లూరు నగర బొడ్డులో మూడు షిప్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు.

గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని పేదలు, నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తామన్నారు. ఎన్‌ఎంసీ కంపెనీ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తి చేసి వచ్చే విద్యాసంవత్సరం పాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలో వేయి మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు, భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద దించుతామన్నారు. ఆ విధంగా వచ్చే విద్యాసంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, స్థానిక కార్పొరేటర్లు, టీడీపీ నేతలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

# అమ్మవారి అండదండలతో రాష్ట్రాభివృద్ధి: మంత్రి ఆనం



**వరికుంటపాడు (నెల్లూరు), మే 4, ప్రభాతవార్త** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగ అత్యంత ప్రతిష్టాత్మకంగ నిర్మించిన అంకాళమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,నెల్లూరు పార్లమెంటుసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్,కనిగిరి శాసనసభ్యుడు ఉగ్ర నరసింహారెడ్డి,ఎంఎల్‌సిలు బీదా రవిచంద్ర,కంచర్ల శ్రీకాంత్‌లు అమ్మవారి సన్నిదికి చేరుకొని గ్రామ దేవత అంకాళమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.గ్రామ పెద్దలు,పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదే గ్రామంలో విపిఆర్ అమృతధారలో భాగంగ విపిఆర్ ఫౌండేషన్ ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంటును మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎంఎల్‌ఎలు కాకర్ల సురేష్,ఉగ్ర నరసింహారెడ్డి,ఎంఎల్‌సిలు బీదా రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్‌లు ప్రారంభించారు. అనంతరం మహిళలకు బిందెలతో నీటినిఅందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డి,మాజీ ఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మీనాయుడు,మండలపార్టి కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు,మాజీ జట్‌పి చైర్మన్ చెంచల్‌బాబుయాదవ్, నాయకులు ముజ్జె లక్ష్మీనారాయణ,నాదెండ్ల రాజేంద్ర, పోలు బోయిన శ్రీకాంత్‌యాదవ్, ఎంఎల్‌ఎ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కాకర్ల వెంకట్,జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర,వివిద గ్రామాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, మే 4, ప్రభాతవార్త :** స్థానిక బుజబుజ నెల్లూరులో విజయ్ అనే దుండగుడు కత్తితో దాడి చేసిన ఘటనలో మహిళ చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. వివరాల్లోకి వెళితే బుజబుజ నెల్లూరుకు చెందిన మాబున్నీసా తన పిల్లలతో కలిసి వెళుతున్న సందర్భంలో అదే ప్రాంతానికి చెందిన విజయ్ అనే వ్యక్తి కత్తితో దాడికి దిగాడు. ఈ క్రమంలో తీవ్ర గాయాల పాలైన మాబున్నీసాను స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఆమె మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## వాల్ పోస్టర్స్ విడుదల చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల ముసాయిదాలో ప్రకటించి మోసగించారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు అన్నారు. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు, మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారు తెలిపారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్‌ను రైతు పేట చంద్ర రాజేశ్వర రావు భవన్ నందు విడుదల చేసారు,మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చినా ఇప్పటికి ఆ హామీ అమలు కాలేదని, తాను చెప్పిన ఏటా 2 కోట్ల ప్రకారం ఇప్పటికి 12సంవత్సరాల కాలంలో 24కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని, మోడీ మాటలన్నీ నీటి మూటలేనని వారు ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో మోడీ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశంలో మత ఉన్మాదం అనే కాషాయ విష బీజాలను విద్యార్థులు, యువత మెదలల్లో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.దేశంలో ఎన్నికల సంస్కరణలు జరగాలని, సామాజిక న్యాయం కొరకు ఉద్యమించాలని, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పుటూరి అరుణ్ కుమార్, ఎఐవైఎఫ్ నాయకులు ఎం. ఈస్వరాచారి, విష్ణు, మనోజ్ లు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు తదితరులు

# చిత్తూరులో భారీ వర్షం

## ఎండ నుండి ప్రజలకు ఉపశమనం

**చిత్తూరు రూరల్, మే 4 ప్రభాతవార్త:** చిత్తూరు, దాని పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి భారీ వర్షం కురిసింది. గత నెల రోజులుగా తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కల్పించింది. మార్చి నెల మధ్య నుండి జిల్లాలో భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండలు తీవ్రంగా వుండటంతో గత నెల రోజుల నుండి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు రోడ్లపై కన్పించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఆదివారం ఒక్కసారిగా ఒక ఒక గంట పాటు ఓ స్థాయిలో వర్షం కురవడంతో ప్రజలకు ఎండల నుండి భారీ ఉపశమనం కల్గించినట్లైంది. ఈ వర్ష సమయంలో చిత్తూరు, దాని పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఈదురు గాలులు వీచాయి. చిత్తూరు కొంగారెడ్డిపల్లి గాండ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ వర్షానికి పెద్ద చెట్టు నేల కూలింది. చిత్తూరు నగర పరిధిలోని కొన్ని ప్రధాన రోడ్లలో చిన్న చెట్లు నేల కూలడంతో ట్రాఫిక్‌కు కొంత అంతరాయం ఏర్పడింది. చిత్తూరు పరిసర ప్రాంతాలైన యాద మరి, బంగారుపాళ్యం, గుడిపాల, తవణంపల్లి మండలాల్లో సైతం ఓ మోస్తరు వర్షం కురవడంతో అక్కడి ప్రజలు ఎండల నుండి ఉపశమనం పొందారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లో సైతం పెద్ద ఎత్తున గాలులు వీయడంతో మామిడి పంటకు తీరని నష్టం వాటిల్లింది. ఇప్పటికే పంట సరిగా లేదని బాధపడుతున్న రైతులకు ప్రస్తుత ఆకాల వర్షంతో మరింత నష్టం కలుగనుంది.



కొంగారెడ్డిపల్లి గాండ్లపల్లి పాఠశాల వద్ద కూలిన చెట్టు

# భారీ వర్షంతో ఘాట్‌రోడ్డు మూసివేత

**ఇంద్రకీలాద్రి, మే 4, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయానికి చేరుకునే భక్తుల భద్రతా దృష్ట్యా ఘాట్‌రోడ్డును ఆదివారం మూసివేశారు. ఈ సందర్భంగా భక్తులను కనకదుర్గానగర్ నుండి రాకపోకలు సాగే చర్యలను ఇఓ కె రామచంద్ర మోహన్ తీసుకున్నారు.

**దుర్గమ్మ భక్తుల భద్రతలో లోటుపాట్లు లేవు: స్పష్టం చేసిన ఇఓ:** దుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునే భక్తులు, మహిళా సెక్యూరిటీ సిబ్బంది భద్రతకు ఎటువంటి లోటు పాట్లు లేవని ఇఓ కె రామచంద్రమోహన్ స్పష్టం చేశారు. దేవస్థానంలో విధి నిర్వహణలో వున్న మహిళా సెక్యూరిటీగార్డు ఉదంతంలో భాగంగా పోలీస్‌స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చామన్నారు. ఈ సంఘటనపైప్రాథమిక విచారణ చేశామన్నారు.

**దుర్గమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ:** దుర్గమ్మ దర్శనానికి ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలో జరిగే నిత్యపూజలు, శాంతి కళ్యాణం, చండీహోమం, లక్షకుంకుమార్చన తదితర ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ చర్యలు తీసుకున్నారు.

**జగన్మాతకు నృత్యకళార్చన:** సనాతన ధర్మప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు సకల కళలకు ఆరాధ్యదేవత ఆదిపరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిధిలో ఆదివారం నూతన రాజగోపుర ప్రాంగణంలో కూచిపూడి నృత్య ప్రదర్శనతో నృత్య కళార్చన నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన నృత్యగురువు మునిపల్లి మహతి ఆధ్వర్యంలో విద్యార్థులు 19 మంది లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేసి భక్తుల మన్ననలందుకున్నారు. వారికి శ్రీ దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాట్లు చేసి, ప్రసాదం, మెమొంటోలు అందించారు. వేదాశీర్వచనాలందించారు.



# ఆఫీసులో అసాంఘిక కార్యకలాపాలు

## టూరిజం ఉద్యోగి తీరుపై విమర్శలు

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని తన అవాంఛనీయ వ్యక్తిగత అవసరాల కేంద్రంగా ఒక ఉద్యోగి మార్చుకున్నాడు. పనివేళలు పూర్తయ్యాక ఆఫీసుకు తాళం వేసి అందరూ ఇంటికి వెళ్లిపోయిన తర్వాత సదరు ఉద్యోగి తిరిగి ఆఫీసుకు వచ్చాడు. వస్తూ ఓ యువతిని తీసుకుని వచ్చేవాడు. బహుశా అతను పనిమీద ఆఫీస్ వచ్చేవాడనుకునే వారు వాచ్‌మెన్‌లు, అయితే ఈ విషయాన్ని నిత్యకృత్యం చేసాడతను.తన వెంట వచ్చేమహిళతో కలిసి అదేపనిగా రావడం వారికి అనుమానం కలిగించింది.ప్రతి రోజు ఇద్దరూ లోపలికి వెళ్లి కొద్ది సమయం తర్వాత తిరిగి బయటకు వచ్చారు. ఆపై ఆఫీసుకు తాళం వేసి వెళ్లిపోయాడు. ఈ ఘటన విజయవాడ టూరిజం డివిజనల్ ఆఫీసులో చోటు చేసుకుంది. ఈ విషయం తీవ్ర అనుమానాలకు దారితీసింది. టూరిజం డివిజనల్ ఆఫీసులో కీలక ఉద్యోగి కావడంతో తనను అడిగే వారు లేరనే ధైర్యమో లేక మరేమిటో కానీ మహిళతో దర్జాగా తన ఇంట్లోకి వెళ్లినట్లు ఆఫీసు తాళం తెరిచి లోపలికి వెళ్లడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం సదరు డిపార్టుమెంట్‌లో కలకలం రేపింది. కార్యాలయం ప్రవేశ ద్వారంలో, లోపలా అమర్చిన సీసీటీవీ కెమెరాల్లో సదరు ఉద్యోగి నిర్వాకం రికార్డైంది. దీనిపై విచారణకు ఆదేశించామని, నివేదిక అందగానే సదరు ఉద్యోగిపై చర్యలు తీసు కుంటామని ఉన్నతాధికారులు వివరించారు. అయితే సదరు ఉద్యోగి చేసిన పని ఇప్పుడు ఆ శాఖలో కలకలం రేపింది.సదరు ఉద్యోగి ఒక్కరేనా ఇంకా ఎవరైనా ఇలా చేస్తున్నారా అనేసందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

# మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**శ్రీశైలంప్రాజెక్టు,మే4,ప్రభాతవార్త:** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్య క్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని రద్దీని తలపించాయి.భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ముందుగా తమ మొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. మల్లన్న దర్శన బాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్య నిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు.



# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.1.50 కోట్ల విరాళం

**తిరుమల, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగుళూరుకు చెందిన సుయుగ్ వెంచర్స్ ఎల్‌ఎల్పీ సంస్థ చైర్మన్ యతీష్ సూరినేని ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఆదివారం రూ.1.50 కోట్లు విరాళంగా అందించారు. తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు.



## తిరుమలలో విశ్రాంతి భవనాలకు భగవంతుడి పేర్లు

**తిరుమల, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి:** పరమ పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ మరింత ఉట్టిపడేలా, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చితున్నాయి. అందులో భాగంగా తిరుమలలోని పలు గెస్ట్ హౌస్‌లకు దాతలు తమ స్వంత పేర్లు పెట్టుకొని ఉండటాన్ని చైర్మన్ తీవ్రంగా వ్యతిరేకించారు. తిరుమలలో ఎదైనా సరే భగవంతుని నామంతో ఉండాలని, గోవిందా నామ స్మరణ మాత్రమే వినబడాలని, దాతల నిర్మించిన టీటీడీకి ఇచ్చిన విశ్రాంతి భవనాల్లో 42 వాటికి దాతల సొంత పేర్లు ఉన్నాయి. వెంటనే వాటిని మార్చాలని గత డిసెంబర్ నెల 24వ తేదీ జరిగిన పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. భగవంతుడికి సంభందించి 75 పేర్లను సూచించి, వాటిలో ఎదైనా ఒకటి గెస్ట్ హౌస్‌కు పేరుగా పెట్టుకోవాలని బోర్డు అదేశించింది. ఈ మేరకు 42 గెస్ట్ హౌస్‌లకు పేర్లు మారాయి. జిఎంఆర్ విశ్రాంతి భవనానికి ఆనంద నికేతనం, మాగుంటనిలయంకు, రాఘవ నిలయం, మైహోమ్ పద్మాప్రియకు పద్మాప్రియ నిలయం, సుధాకృష్ణ నిలయంకు, వైకుంఠ నిలయం, శ్రీరచన కు విధాత నిలయం, పాండవ విశ్రాంతి భవనంకు విరజా నిలయంగా పేర్లు మార్పుచేసారు దాతలు. ఇకపై నిర్మాణాలు జరిగే ఏ కార్యాలయమైనా, విశ్రాంతి భవనమైనా, భగవంతుడి నామాలతోఉండాలని చైర్మన్ అధికారులకు సూచించారు.

## యోగాలో జాతీయ స్థాయి అవార్డు సాధనే లక్ష్యం

### తిరుమల ఆలయం ముందు కాకినాడ చిన్నారి యోగాసనాలు



**తిరుమల, మే 4 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో అవార్డు సాధించాలనేది తన లక్ష్యమని కాకినాడకు చెందిన రేఖాడు చైత్ర వాసుకి పేర్కొంది. ఆదివారం తిరుమలలో శ్రీవారి దర్శనం అనంతరం ఆమె ఆలయం ముందర యోగాసనాలు వేసి ఆకట్టుకుంది. ఈసందర్బంగా వాసుకి మాట్లాడుతూ తాను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణించాలని అందుకు స్వామివారి ఆశీస్సులు కోరినట్లు తెలిపింది. ఇదివరకే తాను 300కుపైగా యోగాసనాల్లో శిక్షణ పొందానని, ఎన్నో యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు చెప్పింది. తమ పాఠశాల ఉపాధ్యాయుడు యోగాలో తనకు ఆదర్శమని తెలిపింది. తన తల్లిద ండ్రుల ప్రోత్సాహం యోగాలో మరింత ముందుకు సాగే దిశగా తీసుకెళ్లిందని

# తిరుపతిలో గాలివాన బీభత్సం

## నేలకూలిన వృక్షాలు.. విరిగిన విద్యుత్ స్థంభాలు

## రెండుకార్లు.. నాలుగు టు వీలర్లు ధ్వంసం, భారీ నష్టం

**తిరుపతి, మే 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మండే ఎండలకు ఉపశమనంగా ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా గాలివాన భీభత్సం సృష్టించింది. ఎండలనుంచి వరుణదేవుడు కరుణించాడని జనం సంబర పడేలోపు తిరుపతి నగరంలో చాలాచోట్ల గాలిధాటికి భారీ చెట్లు నేలకూలాయి. వాటికి అనుబంధంగా ఉన్న విద్యుత్ స్థంభాలు విరగడం, నేలవాలడంతో విద్యుత్ వేర్లు తెగి కిందకుపడ్డాయి. దీంతో ఒక్కసారిగా నగరంలోని అనేక కాలనీలు చీకటిమయంగా మారాయి. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో మొదలైన బలమైన వానకు గాలి తోడైంది. దీంతో గంట సమయం కురిసిన వానకు, ఈదురుగాలుల ధాటికి భారీగానే నష్టం వాటిల్లింది. ప్రధాన ప్రాంతం పెద్ద కాపు లేఔట్, గంగమ్మగుడి, డిఆర్ మహల్, కర్నాల వీధి, దొడ్డాపురం వీధి, టాటా నగర్ తదితర ప్రాంతాల్లో చెట్లు కూలాయి. దీంతో ఆయా చోట్ల కార్లు, స్కూటర్లు భారీగా ధ్వంసమ య్యాయి. వెంటనే విద్యుత్ అధికారులు సరఫరా నిలిపేశారు. మధ్యాహ్నం 1గంటనుంచి రాత్రి 11గంటల దాకా చెట్లు తొలగించడం, విద్యుత్ స్థంభాలు నుంచి లైన్లు పునరుద్ధరణ కాలేదు. అర్ధరాత్రి దాకా తిరుపతి నగరంలో అనేక ప్రాంతాలు, కాలనీలు చీకట్లో అలమ టించాయి. భారీగా కూలిన చెట్లను తొలగించేందుకు నగర పాలక సంస్థ కమీషనర్ మౌర్య, హెల్త్ అధికారి, విద్యుత్ అధికారులు దాదాపు తొమ్మిది గంటలకు పైగా శ్రమించారు. ఆదివారం కావడంతో జనం ఇళ్లలోనే ఉండడంతో ప్రాణనష్టం జరగలేదు. ప్రజలకు ఇబ్బంది కలిగిన ప్రాంతాల్లో ఎపి యాదవ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహా యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ తదితరులు పర్యటించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగించే కార్యక్రమాల్ని దగ్గరుండి పర్య వేక్షించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు punjab national bank
...విశ్వాసానికి మరో పేరు! the name you can BANK upon!
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సాధారణ పరిపాలన విభాగం-జోనల్ ఆఫీస్: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004. ఈ-మెయిల్: zohydgad@pnb.co.in ఫోన్: (040)-24475113/18
ఎంపానెల్‌మెంట్ నోటీసు
పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ జోనల్ ఆఫీస్, "వివిధ కేటగిరీల పనుల కోసం ఆర్కిటెక్ట్‌లు/ఆర్కిటెక్చరల్ సంస్థలను ఎంప్యానెలింగ్ చేయడానికి దరఖాస్తులను" ఆహ్వానిస్తుంది.
అర్హత, నిబంధనలు & షరతులు మరియు దరఖాస్తు ఫారమ్‌ల వివరాలు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.pnbindia.in/Tender.aspxలో అందుబాటులో ఉన్నాయి. వీటిని 05.05.2025న 10:00 గంటల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
మద్దతునిచ్చే అన్ని పత్రాలతో నిర్దిష్ట నమూనాలో పూర్తి చేసిన పత్రాలను "చీఫ్ మేనేజర్, GAD, పంజాబ్ నేషనల్ బ్యాంక్, జోనల్ ఆఫీస్: హైదరాబాద్, 6-1-73, రెండవ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్ - 500 004"కి 04.06.2025 నాటికి సాయంత్రం 5.00 గంటల లోగా పంపవలెను.
బ్యాంకు ప్రస్తుత ప్యానెల్‌లోని అన్ని ఆర్కిటెక్ట్ /ఆర్కిటెక్చరల్ సంస్థలన్నీ ఈ జాబితా ప్రక్రియలో పరిశీలించబడుటకు తాజాగా దాఖలు చేసుకోనవలసి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ప్యానెల్లు నూతన ప్యానెల్లు ఆమోదం పొందిన తరువాత రద్దు అవుతాయి.
పైన పేర్కొన్న పనికి సంబంధించి ఏదైనా సవరణ/స్పష్టీకరణ పైన పేర్కొన్న బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే విడుదల చేయబడతాయి. కావున బ్యాంకు వెబ్ సైట్ ను తరచుగా సందర్శించగలరు.
చీఫ్ మేనేజర్

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంథేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసిత గృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణ బకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరికి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం / రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1 | యెమ్మిగనూరు LNYMMLAP-04230030976 | లక్ష్మి దాసరి (రుణగ్రహీత) రామాంజనేయులు దాసరి (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.783893/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై మూడు వేల ఎనిమిది వందల తొంభై మూడు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : కర్నూలు-518467, తుగ్గలి, లింగనేని దొడ్డి, వార్డ్ నం.2, ఇ.నం.2-127, సర్వే నం.లు. 31/1డి, 31/1సి, 31/1బి కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. విస్తీర్ణం 93 చ.గ. లేదా 700 చ.అ" సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: రాస్తా, పడమర: బోయ సుంకన్న యొక్క ఇల్లు, ఉత్తరం: కె. నరసప్ప యొక్క ఇల్లు, దక్షిణం: కె. సాంబశివుడు యొక్క ఇల్లు. | | | |
| 2 | యెమ్మిగనూరు LNYMMLAP-06230032180 | కాశీమ్ కందనాతి (రుణగ్రహీత) శాంతి అశాది (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.509473/- (రూపాయలు ఐదు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై మూడు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : కర్నూలు-518467, పొతికొండ, తుగ్గలి, ముద్రూఫ్ మండలం, పెదకల్లూర్, వార్డ్ నం.01, ఇ.నం.1-69, ఎస్.నం.211-1, కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. విస్తీర్ణం 80 చ.గ" లేదా 720 చ.అ" సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: కాశీమ్ యొక్క ఇల్లు, పడమర: తిప్పన్న యొక్క ఇల్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: చిన్న ఉసేని కాశీమ్ యొక్క ఇల్లు. | | | |
| 3 | నంద్యాల LNNANLAP-06230033092 | మద్దిలేటి రత్నాపల్లి (రుణగ్రహీత) సరోజమ్మ రత్నాపల్లి (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.333476/- (రూపాయలు మూడు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఆరు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : ఆం.ప్ర, నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం, H/O బుగ్గానిపల్లి గ్రామం, సిమెంట్ నగర్ గ్రామంలో ఉన్న 93.33 చ.గ" కొలత సర్వే నం.406/బి, నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం, H/O బుగ్గానిపల్లి గ్రామం, సిమెంట్ నగర్ గ్రామం, 7వ వార్డ్‌లో ఉన్న ఇ.నం.7-21/1 కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: రాస్తా, పడమర: రాస్తా, ఉత్తరం: పొతికొండ సుల్తాన్ యొక్క ఇల్లు, దక్షిణం: బొజ్జమ్మగారి రవి యొక్క ఇల్లు, కొలతలు: తూర్పు-పడమరవైపు: 30 అ" లేదా 9.15 మీ" ఉత్తరం-దక్షిణంవైపు: 28 అ" లేదా 8.54 మీ". | | | |
| 4 | నంద్యాల LNNANLAP-06230033111 | మల్లికార్జున మైలా (రుణగ్రహీత) కేశాలునాయుడు మైలా (సహ-రుణగ్రహీత) పద్మావతి మైలా (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.635767/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల అరవై ఏడు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : ఆం.ప్ర, నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం, బేతంచెర్ల నగర పంచాయతీలో ఉన్న 98 చ.గ" కొలత సర్వే నం.874 pyki, నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం, బేతంచెర్ల నగర పంచాయతీ, 21వ వార్డ్‌లో ఉన్న ఇ.నం.21-158 కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: జ్యోతి మద్దిలేటి యొక్క ఇల్లు, పడమర: గంగి పుల్లయ్య యొక్క ఇల్లు, ఉత్తరం-రాస్తా, దక్షిణం: రాస్తా, కొలతలు తూర్పు-పడమరవైపు: 21 అ", ఉత్తరం: దక్షిణంవైపు-42 అ" | | | |
| 5 | నంద్యాల LNNANOHL-07230033706 | శ్రీను నాయక్ బిలావత్ (రుణగ్రహీత) లక్ష్మీదేవి బిలావత్ (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.798791/- (రూపాయలు ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల ఏడు వందల తొంభై ఒకటి మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : ఆం.ప్ర, నంద్యాల జిల్లా, గడివేముల మండలం, LK తండా గ్రామ పంచాయతీలో ఉన్న 97.77 చ.గ" కొలత సర్వే నం.221 pyki, నంద్యాల జిల్లా, గడివేముల మండలం, H/O చెన్నక్కపల్లి గ్రామం, LK తండా గ్రామం, 1వ వార్డ్‌లో ఉన్న ఇ.నం.1-60 కలిగి ఉన్న ఆస్తి మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: రాస్తా, పడమర: మాత్యనాయక్ యొక్క ఇల్లు, ఉత్తరం: నాగునాయక్ ఇల్లు, దక్షిణం: రాస్తా, కొలత: తూర్పు-పడమరవైపు: 40 అ" లేదా 12.19 మీ", ఉత్తరం-దక్షిణంవైపు: 22 అ" లేదా 6.70 మీ" | | | |
| 6 | నంద్యాల LNNANOHL-10230036593 | శివ కేశవా మెట్టుపల్లి (రుణగ్రహీత) కవితా మెట్టుపల్లి (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.650407/- (రూపాయలు ఆరు లక్షల యాభై వేల నాలుగు వందల ఏడు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : ఆం.ప్ర రాష్ట్రం, కర్నూలు జిల్లా, బేతంచెర్ల వద్ద ఉన్న 1299.96 చ.అ" లేదా 144.44 చ.గ" కొలత కర్నూలు జిల్లా-518124, బేతంచెర్ల మండలం, గొర్లగుట్ట గ్రామం, ఇ.నం.2-342, సర్వే నం.24 కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: యన్నా రాముడు యొక్క ఇల్లు, పడమర: సొల్పాది గిడ్డయ్య యొక్క ఇల్లు, ఉత్తరం: రాస్తా, దక్షిణం: కంబలి వెంకట కృష్ణ యొక్క ఇల్లు. | | | |

ప్రదేశం : యెమ్మిగనూరు, నంద్యాల, ఆంధ్రప్రదేశ్
తేదీ : 05.05.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

సోమరిలా, బలహీనంగా నూరేళ్ళ బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.

-అరిస్టాటిల్

# మనిషి ద్రోహమే!


విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ,ఆస్తినష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్‌లో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తంచేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడంఅటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనావాసాలు మార్చడం ఒకటేమిటి ఎన్ని రకాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత జనాభా నూటయాభై కోట్లకు చేరుకోవడానికి ఇంకెంతో సమయం పట్టదు. కానీ అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై పెరగనున్న ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే విషయంలో పటిష్టమైన ప్రణాళికలు లేకపోవడం దురదృష్టకరం. ప్రధానంగా అటవీ సంపద ఊహించని విధంగా హరించుకుపోతున్నది.భారతదేశంలో రోజుకు మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి గతంలో వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ఇక పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం గూర్చి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్య నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ, ధుమ్ముధూళి, అన్ని కలిపి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలుహెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. ముఖ్యంగా భారతదేశంలో ఈ అకాల వర్షాలు వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో గత ఎనిమిది వారాలుగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈదురుగాలులు, వడగండ్ల వానలు, రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. చేతికి అందాల్సిన పంటలు నీటిపాలైపోతున్నాయి.పండ్ల తోటల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఒక్క తెలుగు రాష్ట్రాలకే ఈ అకాల వర్షాలు పరిమితం కాలేదు. దేశమంతా విస్తరిస్తూనే ఉన్నాయి. వీటితోపాటు వరదలు, తుఫాన్‌లు భూకంపాలు లాంటి ఉపద్రవాలు పర్యావరణానికి హాని కలిగించిన కారణంగా జనారణ్యాలపై దాడులు చేస్తున్నాయి. ఏటా సగటున దాదాపు మూడువందల ఎనభైకి పైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులు వెల్లడిస్తున్నాయి. లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల కారణంగా ప్రాణ,ఆస్తుల నష్టం కొంత వరకు నియంత్రించలేకపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంత పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. ఆర్థికంగా, సాంకేతికపరంగా ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. మొన్న ఆ మధ్య చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావెన్సీలో ఒక్కరోజే ఏకంగా 457.5 మిల్లీ మీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లో నది ఉగ్రరూపం దాల్చి ముంచెత్తింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయేకాదు ప్రపంచంలోని అనేకదేశాలు ఈ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చిన్నచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారీ మూల్యం చెల్లించక తప్పదు.

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో, విజయం అంత అధికంగా లభిస్తుంది.



బెర్నార్డ్ షా

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



ప్లినీ

# ప్రజావాక్కు



## మహిళల భాగస్వామ్యం అవసరం

దేశంలో జీడీపీ లెక్కల గొడవలో పడి అసలైన అభివృద్ధికి కొలబద్దగా నిలిచే మహిళ భాగాస్వామ్యంలో రావాల్సిన లేదా పెరగాల్సిన వృద్ధిని పెంచలేకపోతున్నాం. సమానత్వంసాధించకుండావచ్చే అభివృద్ధి ఒకఅభివృద్ధేనా అన్నా అనుమానం రాకమానదు. ఇకపోతే మహిళలు పని చేయడానికి అనువైన పరిస్థితులు కల్పించాలి అని విశాఖ కేస్‌లో చెప్పినప్పటికీ ఆదిశగా అడుగులు పడుతున్నాయా అనేదిపెద్దప్రశ్న. ఇకపోతే దేశంలో సమానత్వం అందించే ఏకీకృత చట్టం,ఉపాధిహామీ ఒకటే అయితే కేంద్రం మితిమీరిన పోకడలువల్ల రాష్ట్ర భౌగోళిక పరిస్థితిని ఆధారంగా పనుల ఎంపికచేసుకునే స్వేచ్ఛలేకపోవడం వల్ల ఆ చట్టం మహత్తర స్ఫూర్తిదెబ్బతింటున్నది.మహబూబ్‌నగర్ వలసలు నివారించేవిధంగా ఆజిల్లా భౌగోళికపరిస్థితికి తగ్గట్టు పనులరూప కల్పన జరగాల్సిన అవసరం ఉంది.

- భారత అవినాష్, జనగామ

## వృక్షో రక్షతి రక్షితః

శబ్ద, వాయుకాలుష్యంతో మానవుడు కకావికలం అవుతున్నాడు.ఇక పశుపక్ష్యాదుల సంగతిసరేసరి.ప్రకృతి అసమతుల్యత వైపు పయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడుమేలుకోలేదన్న విషయం ఆందోళనకరం. ఇదిముమ్మాటికి మానవతప్పిదం.మనం ఎంత భయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమి తల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అటవి సంపద, చెరువులు, భూగర్భజలాలు, ఇంకుడు గుంతలను పరిక్షించుకోవాలి. అభివృద్ధినెపంతో ఇష్టానుసారంగా పరిసరాలకు హాని తలపెట్టే పనులు ఇకనుంచి అయినా మానుకోవాలి.

- ఎం. రాజేష్ నల్గొండ

## మద్యంపై నియంత్రణ అవసరం

మద్యం, మాదకద్రవ్యాలుఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదంమోపాలి. నవతరాన్నికాపాడాలి.మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారినివెంటనే అదుపులోకి తీసుకొనికఠిన శిక్షలు విధించాలి. తిరిగిఅలాంటి పనులు చేయకుండా చూడాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్ల కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగాఉండాలి.పొగతాగడం, మందు వగైరాలకు వెంటనే స్వస్తి పలకాలి. భక్తి, భుక్తి మితంగా ఉండాలి.అప్పుడు వృత్తిలోకూడా ఎదగడానికి ఆస్కారంఎంతో ఉంది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## సీనియర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది.అన్ని డిపార్ట్మెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలోరిజర్వేషన్లు ఉండడం వలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కొంతమంది పుట్టిన తారీఖు నుండి ప్రమోషన్లు ఇచ్చేయమని అప్పీలుచేశారు. ఇంకొంతమంది సెకండరీ టీచర్లు డైట్ కాలేజీ లెక్చరర్‌గా, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లుగా ప్రమోషన్ లో తమకు కొంత శాతం ఇవ్వాలని అప్పీల్ చేశారు. డ్రిల్ మాస్టర్లు కూడా ఏకంగా డిగ్రీ కాలేజీల పీడీలుగా ప్రమోషన్లు ఇమ్మని అడుగుతున్నారు. ఎవరికి తోచిన అప్పీల్ వారు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెకండరీ టీచర్లు కొంతమంది హైస్కూల్లో జాయిన్ అయ్యి ,స్కూల్ అసిస్టెంట్స్ వర్క్ చేయవలసి వస్తుంది.

- వి. భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

## డిప్యుటేషన్ రద్దు చేయాలి

గురుకులాలలో టీచర్స్ పోస్టులను గత సంవత్సరంలో భర్తీ చేయడం జరిగింది. సంవత్సరం పూర్తికాకముందే మళ్లీ డిప్యూటేషన్ అని అంటున్నారు. ఈ విధానానికి స్వస్తి పలకాలి. టీచర్స్ లెక్చరర్స్ ప్రస్తుతం పని చేస్తున్న గురుకులంలో కుటుంబ సమేతంగా క్వార్టర్స్‌లలో ఉండి విధులు నిర్వహిస్తున్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలి. డిప్యూటేషన్ విధానం వలన వికలాంగులైన టీచర్స్ లెక్చరర్స్, మహిళా టీచర్స్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతున్నారు.

-రాపాక, రవీందర్ జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దేశ భద్రతే 'ప్రయార్టీ ఐటమ్'

**అమెరికా, రష్యా, బ్రిటన్‌లు కూడా కంటితుడుపు చర్యగానే ఆ రిజల్యూషన్‌ను భావించారు. ఫ్రాన్స్ కోఆర్డినేట్ చేయాల్సిన పరిస్థితులలో సెక్యూరిటీ కౌన్సిల్ మెంబర్లందర్నీ ఏకతాటిపై నడిపించి మతపరమైన చర్యగా పహల్గాం ఘటనను భావించి, ఉగ్రవాదులు న్యాయానికి పట్టుబడే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే యు.యన్.ఎస్.సి ప్రకటన సముచితంగా ఉండేది. ఉక్రెయిన్ హమాస్ సంఘర్షణలప్పుడు యు.యన్ జనరల్ బాడీసమావేశమై ఏవిధంగా స్పందించిందో ఆ విధంగానే పహల్గాంలో ఉగ్రవాద దాడిని ఖండించే విధంగా స్పందింపచేయాల్సిన అవసరాన్ని గుర్తించాలి. భారత్ ఆ విషయంలో తగు చర్యలు తీసుకొని ఉగ్రవాదానికి, వెనుకుండి నడిపిస్తున్న పాకిస్థాన్‌కు గ్లోబల్ ఖండనను తెలియచేసినప్పుడే వెనుకడుగు వేస్తుంది. భారత్ రక్షణ జాగ్రత్తల బాధ్యతను ప్రయారిటీ ఐటమ్‌గా పెట్టుకోక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

ప్రపంచంలోని అన్ని దేశాలూ అభివృద్ధి సాధనలో అహర్నిశలూ కృషి చేస్తూనే ఉన్నాయి.కానీ దేశాల భద్రత దృష్ట్యా అపరిమితంగా సైన్యాల పెంపుదల కోసం, ఆయుధాల ఉత్పత్తి, దిగుమతుల కోసం, మరీ ముఖ్యంగా అణ్వాయుధాల నిమిత్తం విపరీతంగా ఖర్చు చేస్తున్న మాట వాస్తవం. దేశ సంపదలో అభివృద్ధి కోసం కొంత భాగం వినియోగపడుతుంటే, మిలటరీ దళాల కోసం ఖర్చు ఎక్కువగా ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న విషయాన్ని ఎవరూ కాదనలేని పరిస్థితి. నిజం మాట్లాడుతే ఈ పరిస్థితిని చాలా దేశాలు ఎదుర్కోక తప్పటం లేదు. అలాంటి గత్యంతరం లేని పరిస్థితినే ఇండియా ఎదుర్కోవాల్సి వస్తున్నది. పహల్గాం ఘటన ఈ సందర్భంగా ప్రస్తావించక తప్పదు. జమ్మూ,కాశ్మీరు ప్రాంతం ఈ మధ్యనే పెద్దగా అలజడులు లేకుండా ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా పయనిస్తున్న తరుణంలో ఈ సంఘటన కాశ్మీర్ టూరిజం మీద ఎదుర్కోలేని దెబ్బకొట్టింది. కాశ్మీర్ ఆర్థిక సంపద ఎక్కువ భాగం పర్యాటక వ్యవస్థ మీదనే ఆధారపడి ఉన్నది. అక్కడి ప్రకృతి సౌందర్యంతోపాటు సహజమైన ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించటానికీ, అనుభవించడానికి ఎంతో మంది యాత్రికులు ప్రపంచం నలుమూలల నుంచీ వస్తుంటారు. ఈ మధ్య వారి రాపిడి విపరీతంగా పెరిగింది. ఆర్థిక సంపద కాశ్మీర్‌లో కొత్త పంథాలో నడుస్తున్న సమయంలో ఈ దురదృష్టకర మారణకాండ కోలుకోలేనంతగా కాశ్మీర్ వ్యవస్థను దెబ్బతీసింది. దీనివల్ల ఒక్క కాశ్మీరే కాదు దేశంలోని ఆర్థిక వనరులు, రక్షణ భద్రత నిమిత్తం ఖర్చుపెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. ఎన్ని మాటలు ప్రభుత్వాలు చెప్పినా, మిలటరీ సాయుధ సంపత్తి సమకూర్చలేకపోతే దేశానికి అన్ని వేళలా భద్రత కల్పించడం కష్టం. అభద్రత లోపాలులేకుండా ఉన్నప్పుడే సమగ్ర రక్షణ దేశానికి ఏర్పడుతుంది. ఒకసారి ప్రపంచంలోని ముఖ్య దేశాలు మిలటరీ వ్యవస్థ కోసం పెట్టిన ఖర్చును పరిశీలిస్తే సామాన్యులు ఆశ్చర్యానికి లోనుకాక తప్పదు. ఈ మధ్యనే స్వీడిష్ థింక్ ట్యాంక్ పేరిట మిలటరీ కోసం చేస్తున్న ఖర్చువిషయంలో చేసిన స్టడీ వెలుగులోకి వచ్చింది. 2024 సంవత్సరం బేస్‌గా పెట్టుకొని ఆ స్టడీ కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయటపెట్టింది. 2024లో భారతదేశం తొమ్మిదిరెట్లు పాకిస్థాన్ కంటే ఎక్కువగా మిలటరీ నిమిత్తం ఖర్చుపెట్టింది. పహల్గాం తరువాత అంటే 2025సంవత్సరం నుంచి సైనిక దళాలూ, ఆయుధ సంపత్తి కోసం మరింతగా ఖర్చుపెట్టక తప్పదు. మనదేశం ఈ ఖర్చు విషయంలో అయిదవ స్థానంలో ఉంది. 86.1 బిలియన్ డాలర్ల నుంచి 1.6 శాతం పెరిగింది. పాకిస్థాన్ 10.2 బిలియన్లు పెట్టిందని స్టాక్ హోం ఇంటర్ నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిప్రి) కూడా తెల్పింది. యు.యస్.ఎ, చైనా, రష్యా, జర్మనీ, ఇండియా ఎక్కువగా రక్షణ నిమిత్తం ఖర్చుపెట్టే ప్రథమ ఐదుస్థానాల్లో వరుసగా ఉన్నాయి. మొత్తం గ్లోబల్ టోటల్‌లో ఈ అయిదు దేశాలు పెట్టే ఖర్చు కలుపుతే దాదాపు 60శాతం ఉంటుంది. ఈ అయిదు దేశాలు కలిసి 1.035 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టున్నాయి. చైనా దేశం తన భద్రత ఖర్చును ఏడు శాతం ఎక్కువ చేసింది. ఆసియా దేశాలతో పోలుస్తే చైనా చేసే ఖర్చు 50 శాతం ఉంటుంది. రష్యా కూడా ఖర్చు బాగానే ఎక్కువగా పెట్టున్నది. ఉక్రెయిన్ యుద్ధం వల్ల రష్యా మిలటరీ ఖర్చు దాదాపు 149 బిలియన్ డాలర్లకు 2024 చేరుకుంది. ఇది 8శాతం 2023 సంవత్సరం ఖర్చు కంటే ఎక్కువ. ఉక్రెయిన్ మొత్తం ఖర్చు (మిలటరీ కోసం) 2.9 శాతం పెరిగి 64.7 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. ఈ ఖర్చుల విషయం



ప్రస్తావించడానికి కారణం ఒక్కటే. యుద్ధమేఘాలు దేశాల మధ్య కమ్ముకున్నప్పుడు ఏ దేశమూ భద్రత విషయంలో ఖర్చుపెట్టడానికి వెనుకాడదు. అభివృద్ధి తప్పక కుంటుపడ్తుంది. అది వేరే విషయం. కానీ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడవల్సిన బాధ్యత పదవిలో ఉన్న ప్రభుత్వానిదే! ఇవ్వాల పాకిస్థాన్ అస్తవ్యస్తంగా ఉండటానికి కారణం ఆర్థిక పురోభివృద్ధిని సాధించడానికి ప్రణాళికలను ఏర్పరుచుకొని తగు చర్యలు తీసుకోలేకపోవటమే. కేవలం మతపరమైన భావజాలంతో మిలటరీపరంగా బలాన్ని పెంచుకొని దాయాది ఇండియాను అన్నివిధాల దెబ్బతీయాలనే దురాలోచనే పాకిస్థాన్‌ను బలహీనపర్చింది. ఆర్థికాభివృద్ధి ప్రక్కన పెట్టి ఆర్మీ సహాయాంతో ఇండియాను జయించాలనుకుంటే కుదరదు. ప్రజాస్వామ్య పద్ధతులకు తిలోదకాలు ఇచ్చి చైనాతో జట్టుకట్టి ఇండియా మీద పైచేయి సాధించాలనుకోవటం పాకిస్థాన్ చేసిన పెద్ద తప్పిదం. అందుకే ప్రస్తుత స్థితిని అనుభవించక తప్పటంలేదు. భారతదేశం మొదటి నుంచీ ఏ దేశం జోలికి పోలేదు. తగాదాలు పెట్టుకొని ప్రపంచ నాయకత్వాన్ని పొందాలని ఎన్నడూ ఆశించలేదు. అభివృద్ధి సాధించడంలో ఇతర దేశాలతో పోటీపడిన మాట వాస్తవం. అభివృద్ధి వరకే పోటీని పరిమితం చేయడం వల్ల ప్రపంచ దేశాల్లో గౌరవ ప్రధానమైన స్థానాన్ని పొందగలిగింది. చైనాతో కానీ, పాకిస్థాన్‌తో కానీ కావాలని ఇండియా ఎన్నడూ యుద్ధాలు తెచ్చుకోలేదు. ఆ రెండు దేశాలు తమ బలాలను నిరూపించుకోవడానికి సరిహద్దును తారుమారు చేసి పైచేయి సాధించాలని ప్రయత్నించినప్పుడు దీటుగా జవాబివ్వటమే కాదు. తిరుగులేని రీతిలో దాడులను త్రిప్పికొట్టింది. భద్రతకు సంబంధించినంత వరకు మిలటరీ పరంగా అన్ని అవసరాలను క్రమపద్ధతిలో తీర్చింది. ఆధునిక ఆయుధాలను, యుద్ధవిమానాలను అణ్వాయుధాలను సమకూర్చుకొని శాంతి సూత్రాన్ని పక్కనపెట్టలేదు. ఇండియా తన మీద దాడి చేసినప్పుడు మాత్రమే దేశ రోక్షణ కోసం తగువిధంగా జవాబిచ్చింది. మంచి ఊపులో దేశ ఆర్థిక పురోభివృద్ధి ఉన్నప్పుడు పాకిస్థాన్ పహల్గాం ఘటన ఆధారంగా ఆర్థికంగా బలహీనపర్చేందుకు వేసిన ఎత్తుగడ. యుద్ధం కొనసాగిస్తే పాకిస్థాన్‌కు మంచిది. ఇండియాకు కాదు. అగ్రదేశాలు భారతదేశంతో శత్రుత్వం కావాలని ఎన్నడూ తెచ్చుకోలేదు. కానీ భారతదేశం అగ్రదేశాల సరసన అణుశక్తిగా ఎదగటం ఒక విధంగా ఆ దేశాలకు ఇష్టం లేదు. అందుకే పాకిస్థాన్ వెనుకవుండి ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదాన్ని నిర్దాక్షణ్యంగా ఖండించి నిర్మూలించే పనికి అమెరికా,రష్యా లాంటి దేశాలు పూనుకున్నట్లయితే అఫ్ఘానిస్థాన్, బెలూచిస్థాన్, అంతెందుకు బంగ్లాదేశ్ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు అసలు తలెత్తకనేపోయేవి. అమెరికా తన తప్పిదాన్ని ట్విన్‌టవర్ నిర్మూలనతో తెలుసుకోగలిగింది. వియత్నాం విషయంలో ఇతర చిన్నచిన్న దేశాలలో అవసరమున్నా, లేకపోయినా అమెరికా తలదూర్చిన తర్వాత తనే విచారించింది. అయినా తగురీతిలో యు.యస్ స్పందన ఇప్పుడు లేదన్నది వాస్తవం. ట్రంప్ సమాధానాలు ఎవరికీ అర్థంకాని పరిస్థితిలో చైనా, రష్యాలు ఎలాంటి విధానాలు అమలు చేస్తాయో ఎవరూ ఊహించలేకపోతున్నారు. ఉగ్రవాదాన్ని అన్ని దేశాలూ కలిసి కట్టుగా సమిసిపోయేట్లు చేస్తేనే ప్రపంచంలో శాంతికి విఘాతం ఉండదు.యునైటెడ్ సెక్యూరిటీ కౌన్సిల్ పహల్గాం విషయంలో కొన్ని రోజుల క్రిందట ఆమోదించిన ప్రకటన ఉండాల్సిన విధంగా ఉండకపోవడం వల్ల గ్లోబల్ సమస్యలు, ఉగ్రవాదం వల్ల మరింతగా పెరిగే అవకాశాన్ని అనవసరంగా కల్పించినట్లయింది. పాకిస్థాన్ సభ్యత్వం ఎన్.సిలో నాన్ పర్మినెంట్ మెంబరుగా (2025–2026) ఉండటం వల్ల లభించింది. చైనా పర్మినెంట్ మెంబర్ అవటం వల్ల ఆ రిజల్యూషన్‌ను పటిష్ట రీతిలో ఉగ్రవాదాన్ని నిర్మూలించే విధంగా తయారు చేయనివ్వలేదు. అమెరికా, రష్యా, బ్రిటన్‌లు కూడా కంటితుడుపు చర్యగానే ఆ రిజల్యూషన్‌ను భావించారు. ఫ్రాన్స్ కో ఆర్డినేట్ చేయాల్సిన పరిస్థితులలో సెక్యూరిటీ కౌన్సిల్ మెంబర్లందర్నీ ఏకతాటిపై నడిపించి మతపరమైన చర్యగా పహల్గాం ఘటనను భావించి, ఉగ్రవాదులు న్యాయానికి పట్టుబడే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే యు.యన్.ఎస్.సి ప్రకటన సముచితంగా ఉండేది. ఉక్రెయిన్ హమాస్ సంఘర్షణలప్పుడు యు.యన్ జనరల్ బాడీ సమావేశమై ఏ విధంగా స్పందించిందో ఆ విధంగానే పహల్గాంలో ఉగ్రవాద దాడిని ఖండించే విధంగా స్పందింప చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలి. భారత్ ఆ విషయంలో తగుచర్యలు తీసుకొని ఉగ్రవాదానికి,వెనుకుండి నడిపిస్తున్న పాకిస్థాన్‌కు గ్లోబల్ ఖండనను తెలియచేసినప్పుడే వెనుకడుగు వేస్తుంది. భారత్ రక్షణ జాగ్రత్తల బాధ్యతను ప్రయారిటీ ఐటమ్‌గా పెట్టుకోక తప్పదు. •

# అమరావతి ప్రగతి సంకేతం

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి, పాలనా సామర్థ్యానికి, భవిష్యత్ అభివృద్ధికి ఒక సమగ్ర రాజధాని అవసరమైంది. ఈ నేపథ్యంలో 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించడం జరిగింది. ఈ ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆశలు అమరావతిపై స్థిరపడ్డాయి. కృష్ణా నదీ తీరంలో, అభివృద్ధికి అనువైన ప్రదేశంగా భావించబడిన అమరావతి, భౌగోళికంగా మధ్యలో ఉండటం, తక్కువగా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడం దీన్ని మరింత ప్రత్యేకంగా చేశాయి. అమరావతిని నిర్మించేందుకు 33,000 ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా సమర్పించారు. ఇది దేశంలోనే విశేషమైన ప్రజా భాగస్వామ్య ఉదాహరణగా నిలిచింది. రైతులు తమ భూములను ఇవ్వడమే కాక, భవిష్యత్తులో అక్కడ అభివృద్ధి జరగాలని ఆశతో ఎంతో నమ్మకంతో వ్యవహరించారు. వారి త్యాగం భారత ప్రజాస్వామ్యంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. అయితే 2019లో రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానులు ప్రకటించడంతో, అమరావతికి తీవ్ర అన్యాయం జరిగింది. ఇది రైతుల నమ్మకాన్ని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది. అప్పటి నుండి వేలాది మంది రైతులు నిరవధికంగా ఆందోళనలో పాల్గొంటూ, రాజధాని హక్కు కోసం పోరాటం కొనసాగించారు. ఇదిభారతదేశంలో ఒక అరుదైన ప్రజా ఉద్యమంగా చరిత్రలో నిలిచింది. ఈ నేపథ్యంలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతినే శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ కీలక తీర్పును వెలువరించింది. ప్రభుత్వ విధానాలు ప్రజలనమ్మకానికి విరుద్ధంగా ఉండకూడదన్న సందేశాన్ని కోర్టు స్పష్టంగా తెలిపింది. అయినప్పటికీ, అమలులో అసంపూర్ణత కొనసాగుతుండగా ఇప్పుడు కేంద్రం అడుగులు వేయడం రాష్ట్రప్రజలకు కొత్త నమ్మకాన్ని కలిగిస్తోంది. 2025 మే 2న, గౌరవ ప్రధాని నరేంద్ర



మోడీ అమరావతిలో పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది కేవలం పాలనా కార్యక్రమం మాత్రమేకాదు, రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధికి బలమైన సంకేతం. కేంద్ర ప్రభుత్వం ఈ దశలో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించి, చట్టబద్ధతను కల్పించి రైతుల ఆశల్ని నిలబెట్టాల్సిన బాధ్యతను భుజాన వేసుకోవాలి. రైతులకు సరైన నష్ట పరిహారం, పునరావాసం, జీవితాంత భరోసా కావాలి. భూములు ఇచ్చిన రైతులు అభివృద్ధిలో భాగస్వామ్యంగా మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా విధానాలు రూపొందించాలి. ఇది కేవలం ఓ భరోసా మాట కాదు, ఒక బాధ్యతగా మారాలి. ఇక అభివృద్ధి ప్రణాళికను చూస్తే, అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దే దిశగా నడవాలి. విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు ఏర్పాటుచేయాలి. ఐటి హబ్‌గా అభివృద్ధి చేసి, యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పించాలి.అదేవిధంగా ఆటోమేషన్, బయోటెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా ప్రాంగణాలు, స్టేడియాలు ఏర్పాటు చేయడం ద్వారా క్రీడా అభివృద్ధికి మార్గం వేయవచ్చు. యువతలో స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు,క్రీడా పర్యాటనకు దోహదం చేయవచ్చు.అలాగే,ఆధునిక వైద్యశాలలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలు అందించవచ్చు. ఈమౌలిక వసతులు అమరావతిని ఒక సమగ్ర జీవన కేంద్రంగా తీర్చిదిద్దతాయి. ఇవన్నీ కలిపిచూస్తే, అమరావతి అభివృద్ధి కేవలం రాజధాని నిర్మాణం మాత్రమే కాదు. అది ఒక రాష్ట్రం ఆత్మగౌరవానికి, ప్రజల భవిష్యత్తుకి నిలకడగా మారే మార్గం. ఇది రైతుల త్యాగానికి గౌరవంగా నిలవాలి. కేంద్రప్రభుత్వం చట్టబద్ధత, నిధులు, ప్రాజెక్టులు సమర్థంగా అందించాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతోకలిసి ముందుకు నడవాలి.అప్పుడు మాత్రమే అమరావతి ఒక అభివృద్ధి చిహ్నంగా నిలుస్తుంది. •

# భారత్‌కు సకల దేశాల మద్దతు

కనుమ ఎల్లారెడ్డి

పాక్ కు ఎప్పటికి బుద్ధి వస్తుందో తెలియదు కాని ఉగ్రవాదంతో చెట్టా పట్టాల్ వేసుకుంది. భారత్ పై అంత అక్కసు ఉంటే పహల్గాం దాడి కాకుండా, అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసి చాలా పెద్ద తప్పు చేసింది. భారత్ పై ఎందుకు దాయది దేశం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందో అర్థం కావడం లేదు. ఇప్పటికే భారత్ చాలా నిగ్రహంగా ఉంది. అది భారత్‌ను తక్కువ అంచనా వేస్తోందా! అన్న అనుమానాలు రేకెత్తుత్తున్నాయి. అగ్రదేశాలయిన అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు పాక్ పై గుర్రుమంటున్నాయి. ముఖ్యంగా అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం కూడా భారత్ పక్షాన ఉండటం, ఉగ్రవాదాన్ని తరిమికొడతాం అని చెప్పడం ప్రశంసనీయం. కాగా పహల్గాం దాడిని అల్ జిరియా, గ్రీస్, సియోర్ర లియాన్, గయాన, సోమాలియా, పనామా దేశాలు భారత్‌కు సంఘీభావం ప్రకటించాయి. చివరికి ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ అంటోనియా గుటేర్రస్ కూడా ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ముందుగానే అంతత మాత్రాన ఉన్న భారత్, పాక్ సంబంధాలు ఈ దాడితో విపరీత పరిణామాలు చోటు చేసుకుంటాయి అని ఆందోళన వెలిబుచ్చారు. ఉగ్రవాదాన్ని ఖండించి భారత్‌కు మద్దతు ప్రకటించిన దేశాలకు భారత విదేశాంగా మంత్రి జై శంకర్ కృతజ్ఞతలు చెప్పారు. పాక్ లక్ష్యం ఒకటే భారత్‌ను ఎలాగైనా అస్థిర పరచాలానే తలంపుతో ఉంది. ఆ నేపథ్యంలో పర్యాటకులను లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌తో ఇప్పటికే డంకిలు, డెంకీలు తిన్న పాక్‌కు బుద్ధి రాకపోవటం శోచనీయం.పాక్‌పై దాడికి భారత్‌లోని సైనికులు అవసరం లేదు. భారత తల్లుల గర్భంలోని పసికందులు చాలు. వారి రక్తం సలాసలా కాగిపోతోంది. భారత్ ఇక ఎంత మాత్రం ఉపేక్షించరాదు. ఏ దేశం పాక్‌కు మద్దతు ఇవ్వదు. అందు నిమిత్తమే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా పహాల్గాంలో 28మంది పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రమూకలకు కఠినంగా శిక్ష పడాల్సిందేనని, దానికి తాము పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టంచేశారు. మరో వైపు భారత్ మాపై దాడి చేస్తుంది అని, పహాల్గాం దాడిని, భారత్ ఒక సాకుగా వాడుకోవాలని చూస్తుందని, పాక్ సమాచార, ప్రసార శాఖ మంత్రి తరార్ చెప్పడం విడ్డూరం. తప్పు చేసి దాన్ని ఒక



సాకు అని పాక్ చెప్పడం సహించరాని విషయం. పైగా తమపై దాడి చెస్తే భారత్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని చెప్పడం హేయం. తరర్ మతి ఉండి మాట్లాడుతున్నాడో లేదో అతనికే తెలియాలి. రుజువులు కళ్ల ముందు కనిపిస్తున్నా, పలు దేశాలు పాక్‌ను విమర్శిస్తున్నా పాక్ కు బుద్ధి రాకపోవడం ఆ దేశానికే సిగ్గు చేటు. భారత్‌తో, పాక్ యుద్ధం చెస్తే ఏదేశం కూడా పాక్‌కు మద్దతు ప్రకటించదు. భారత్‌పై పాక్ ఎన్ని ఆంక్షలు విధించినా ఆ దేశానికే నష్టం. ఇప్పటికే చీనాబ్ నది నీరు లేక పూర్తిగా అడగంటి పోయింది. ప్రధాన నీటి వనరు కనుమరుగు కావటం పాక్‌కు తొలి దెబ్బ. పాక్‌లో ఆర్థిక వ్యవస్థ కుదేలు అయింది. భారత్ దాడి చేస్తుంది అని ఆ దేశానికి భయం పుట్టుకుంది. అందుకే భారత్ పై తప్పుడు ప్రచారం చేస్తోంది. యుద్ధానికి భారత్ విముఖంగా ఉందని ఒక ఫేక్ వార్తను ప్రచారం చేస్తోంది. ఇది భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయడానికే ఇటువంటి అసంబద్ధ వార్తలు ప్రచారం చేయడం పాక్ కే చెల్లింది. పాక్‌ను దెబ్బ కొట్టాల్సిందేనని భారత్ కృత నిశ్చయంతో ఉంది. ఈసారి దాడి చెస్తే పాక్‌కు మామూలుగా ఉండదు. అసలు భారత్ అంటే ఏమిటో రుచి చూపిస్తుంది. మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా గట్టి గుణపాఠం చెప్పే రోజు ముందుంది. అందుకే పాక్ వణికిపోతోంది. అమాయకులైన పర్యాటకులను పొట్టన బెట్టుకోవడం కాదు దమ్ము, ధైర్యం ఉంటే నేరుగా భారత్ ఆర్మీని ఎదుర్కోండి మీ సత్తా ఏమిటో, మా సత్తా ఏమిటో బయట పడుతుంది అని ప్రతి భారతీయుడు పిడికిలి బిగిస్తున్నాడు. ఇక ఎక్కడైనా పాక్ ఉగ్రవాదులు దాడి చెస్తే మాత్రం సహించలేదు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన దరిమిళ భక్తులకు పూర్తి రక్షణ కల్పిస్తున్నామని భారత్ ఆత్మ విశ్వాసంతో చెప్పింది. భారత్‌కు వివిధ దేశాలు మద్దతు ప్రకటించడం పట్ల, పాక్ ఇప్పటికైనా భారత్‌కు క్షమాపణ చెప్పాలి. అయినా పర్యాటకుల ప్రాణాలు తీయడం ఏ దేశ సంస్కృతి కాదు. పర్యాటకులకు మర్యాద, గౌరవం, తగిన సహాయ, సహకారాలు ఇవ్వాలి. అది భారత్‌ను చూచి పాక్ నేర్చుకోవాలి. ఇంత వరకు భారత్ ఎంతో సంయనం ప్రకటించింది. పర్యాటకుల ప్రాణాలు పోవడంతో ఇక భారత్ వెనక్కి తగ్గదు. ఏ క్షణంలో నైనా పాక్ పై భారత్ దాడి చేయాల్సిందే. దానికి మిగతా దేశాలు కూడా కలసిరావాలి. అప్పుడు కాని పాక్‌కు బుద్ధిరాదు. ఇక ఎప్పటికి ఉగ్రదాడి చేయదు అనే విధంగా పాక్‌కు గట్టి హెచ్చరిక చేయాలి. అప్పుడే పాక్ అదుపులోకి వస్తుంది. •

# భారత్ నౌకలను అనుమతించబోం

## ప్రతీకార చర్యలకు దిగుతున్న పాకిస్థాన్



**లాహోర్, మే 4:** పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కూడా పెరుగుతున్నాయి. పొరుగు దేశంతో వాణిజ్య సంబంధాలను తెంచుకునే దిశగా భారత్ అడుగులు వేస్తున్నది. ఇప్పటికే పాక్ నుంచి ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ఆ తర్వాత పొరుగు దేశ నౌకలను భారత్‌లోని ఓడరేవుల్లోకి అనుమతించకూడదని నిర్ణయించింది. అయితే కాస్త ఆలస్యంగా పాకిస్థాన్ మరో నిర్ణయం తీసుకుంది. భారత్‌కు చెందిన నౌకలను తమ ఓడరేవుల్లోకి అనుమతించబోమని నిర్ణయించింది. పొరుగు దేశంతో సముద్ర సార్వభౌమత్వం, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ భద్రతను కాపాడటానికి పాక్ తక్షణమే పలు చర్యలను అమలు చేస్తుంది. భారత నౌకలను పాక్ ఓడరేవుల్లోకి వచ్చేందుకు అనుమతులు లేవు అంటూ సముద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాలను జారీ చేసింది. భారత వాణిజ్య మంత్రిత్వశాఖ పాక్ నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. మరో వైపు ఆ దేశం నుంచి భారత్‌కు వివిధ మార్గాల్లో వచ్చే అన్నిరకాల ఉత్తరాలు, పార్సిళ్ల రవాణాను కూడా నిలిపివేస్తున్నట్లు తపాలా శాఖ ప్రకటించింది. 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాక్ దిగుమతులపై 200% సుంకాన్ని కేంద్రం విధించింది. దాంతో అవి చాలావరకు తగ్గిపోయాయి. పహల్గాం ఉగ్రదాడి, సరిహద్దుల్లో కవ్వింపు చర్యల నేపథ్యంలో ఇప్పుడు ఇతర దేశాల మీదుగా పాక్ నుంచి వచ్చే దిగుమతుల్ని సైతం నిలిపివేసింది. దీంతో భారత్‌కు ఎగుమతులపైనే ఆధారపడుతున్న పాక్‌లోని కొన్ని పరిశ్రమలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండడం వల్ల ఆ దేశం ప్రతీకార చర్యలకు పాల్పడుతోంది.



# సింగపూర్ ప్రధానిగా మళ్లీ లారెన్స్ వాంగ్

**సింగపూర్, మే 4:** ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న సమయంలో సింగర్‌పూర్‌లో జరిగిన ఎన్నికల్లో అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) మరోసారి ఘన విజయం సాధించింది. అక్కడ జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని లారెన్స్ వాంగ్ నేతృత్వంలో భారీ గెలుపును సొంతం చేసుకుంది. దీంతో ప్రధానిగా మరోసారి ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. సింగపూర్ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ జరిగింది. దాదాపు 26 లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ దేశంలో ఓటేయడం తప్పనిసరి. అనంతరం రాత్రి జరిగిన ఓట్ల లెక్కింపులో పీఏపీ తిరుగులేని విజయం సాధించింది. సింగపుర్ పార్లమెంటులో మొత్తం 98 సీట్లుండగా 5 చోట్ల ఇప్పటికే పీఏపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికలు జరిగిన 93 సీట్లలో 82 చోట్ల ఆ పార్టీ విజయం సాధించి మొత్తం 87సీట్లను గెలుచుకుంది. ప్రతిపక్ష వర్కర్స్ పార్టీ 10 సీట్లలో గెలిచింది. 66 ఏళ్లుగా సింగపూర్‌లో పీఏపీనే అధికారంలో కొనసాగు తోంది. గత ఏడాది సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లారెన్స్ వాంగ్ (52) తన నేతృత్వంలో జరిగిన తొలి ఎలక్షన్‌లో పట్టును నిరూపించుకున్నారు. అమెరికాలో శిక్షణపొందిన ఈ ఆర్థికవేత్త సింగపూర్ ఆర్థిక మంత్రిగానూ సేవలందిస్తున్నారు. సింగపూర్ సార్వత్రిక ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో విజయం సాధించిన లారెన్స్ వాంగ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆయనతో కలిసి పనిచేయడం కొనసాగించాలని ఎదురుచూస్తు న్నట్లు చెప్పారు. భారత్, సింగపుర్ మధ్య బలమైన, బహుముఖ భాగస్వామ్యాన్ని పంచుకుంటాయి అని అన్నారు. 97 పార్లమెం టరీ స్థానాల్లో 87 స్థానాలను గెలుచుకుంది పీఏపీ. సింగపూర్‌లో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది.



## పాక్‌కు రహస్య సమాచారం

# లీక్ చేసిన ఇద్దరి అరెస్టు

**అమృత్‌సర్, మే 4:** అమృత్‌సర్‌లో భారత ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాలు, వైమానిక స్థావరాలకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారం, ఫొటోలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఇద్దరు వ్యక్తులను పంజాబ్‌లోని అమృత్‌సర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వీరిని పాలక్ షేర్ మసిహ్, సూరజ్ మసిహ్‌లుగా గుర్తించారు. వీరు పాక్‌లోని ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌లతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు సమాచారం ప్రకారం హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ పిట్టు అలియాస్ హ్యాపీ సూచనల మేరకు వీరు పని చేస్తున్నట్లు తేలింది. ప్రస్తుతం హర్‌ప్రీత్ సింగ్ అమృత్‌సర్ జైల్లో ఉన్నాడు. వీరి వద్ద అత్యంత సున్నితమైన విజువల్స్ తోపాటు, డేటా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అధికార రహస్యాల చట్టం కింద వీరిపై కేసులు పెట్టారు. దర్యాప్తు ముందుకు సాగే కొద్దీ మరిన్ని విషయాలు బయటపడవచ్చని, ఇంకొన్ని అరెస్టులు ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు.

# ఇమ్రాన్, భుట్టోల ఎక్స్‌ఖాతాలు నిలిపివేత



**న్యూఢిల్లీ, మే 4:** పహల్గాం దాడి తర్వాత పాక్‌పై భారత్ అనేక చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా తాజాగా పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆ దేశ విదేశాంగ మాజీ మంత్రి పిపిపి చీఫ్ బిలావల్ భుట్టోల ఎక్స్ ఖాతాలను నిలిపివేసింది. పహల్గాం ఉగ్రదాడితర్వాత జమ్ముకాశ్మీర్‌పై వారు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని కేంద్రం నిలిపివేతకు ఆదేశించింది. ఇటీవలే పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా మహ్మద్ ఆసిఫ్ ఎక్స్ ఖాతాను భారత్ నిలిపివేసింది. పాక్ కేంద్రంగా నిర్వహిస్తున్న 16 యూట్యూబ్ ఛానళ్లపైనా వేటు వేసింది. పహల్గాం ఉగ్రదాడిపై ఇటీవల ఇమ్రాన్‌ఖాన్ మీడియాతో మాట్లాడుతూ ఇది చాలా విషాదకర సంఘటన అన్నారు. కాశ్మీర్‌పరంగా భారత్ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రేలాపనలు చేసారు. ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ పాక్‌పై దాడులకు దిగితే గట్టిగా బదులిస్తామని హెచ్చరించారు. పాక్‌మాజీ విదేశాంగమంత్రి భిలావల్‌భుట్టో సైతం ఇదేవిధంగా నోరుపారేసుకున్నారు. సింధూజలాలు ప్రవహించకపోతే రక్తం పారుతుందని రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారు. సింధూనది తమదేనని ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈదాడితో పాక్, భారత్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. పాక్ సీమాంతర ఉగ్రవాదం విడిచిపెట్టేవరకూ ఆదేశంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకొని పాక్ జాతీయులను దేశం నుంచి వెళ్లగొట్టింది.

## ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడి

# ఢిల్లీ-టెల్‌అవీవ్ విమానం అబుదాబీకి




**టెల్‌అవీవ్, మే 4:** ఇజ్రాయెల్‌లోని కీలక నగరమైన టెల్ అవీవ్ శివారులోని బెన్ గురియన్ విమానాశ్రయం సమీపంలో క్షిపణి దాడితో ఎయిరిండియా అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ నుంచి టెల్‌అవీవ్‌కు వెళ్తున్న ఎయిరిండియా విమానాన్ని అధికారులు అబుదాబీకి మళ్లించారు. ఎయిర్ ఇండియాబోయింగ్ 787 విమానం ఎఐ 139 టెల్‌అవీవ్‌లో ల్యాండ్ కావడానికి దాదాపు గంట ముందు ఈ దాడి జరగడంతో దారి మళ్లించినట్లు సమాచారం. ఈ విమానం తిరిగి ఢిల్లీకి వచ్చేస్తుందని సదరు వర్గాలు పేర్కొ న్నాయి. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌రాడార్ 24.కామ్ ప్రకారం అబుదాబీకి మళ్లించాలని నిర్ణయం తీసుకున్న సమయానికి ఈ విమానం జోర్డాన్ గగనతలంలో ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో టెల్‌అవీవ్ నుంచి ఢిల్లీకి ఆది వారం రావాల్సిన ఎయిరిండియా విమానం రద్దయింది.

**టెల్ అవీవ్‌కు ఎయిరిండియా విమాన సర్వీసులు రద్దు:** మరోవైపు, టెల్‌అవీవ్‌లో తాజా పరిణామాల నేపథ్యంలో మే 6 వరకు విమాన సర్వీసులు రద్దు చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. వినియోగదారులు, సిబ్బంది భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ ఉద్యోగులు కస్టమర్లకు సహాయం చేస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వారికి సహాయం చేస్తున్నట్లు పేర్కొంది. మే 4 నుంచి 6 మధ్య ప్రయాణాలకు టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని రిఫండ్ చేస్తా మని 'ఎక్స్'లో పేర్కొంది. ఇతర సమాచారం కోసం 011-69329333, 011-69329999 నంబర్లు లేదా తమ అధికారిక వెబ్‌సైట్ ఎయి రిండియా.కామ్‌ను సంప్రదించవచ్చని సూచించింది.

**అంతకు ఏడురెట్లు బలంగా దెబ్బ కొడతాం: ఇజ్రాయెల్ రక్షణ మంత్రి:** యెమెన్ నుంచి హూతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన క్షిపణి ఆదివారం ఉదయం బెన్ గురియన్ విమానాశ్రయం ప్రధాన టెర్మినల్ సమీపంలో కూలినట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి దాడి సమీపంలో టెల్ అవీవ్ శివారులో ఉన్న విమానాశ్రయం సమీపంలో దట్టమైన పొగలు అలముకున్నట్లు ఉన్న విడియో ఫుటేజీలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్షిపణి దాడి నేపథ్యంలో టెల్ అవీవ్‌లోని విమానాశ్రయానికి విమాన రాకపోకలు నిలిపివేశారు. ఈ క్షిపణి దాడిలో ఆరుగురికి గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ తమపై దాడిచేసిన వారికి.. అంతకు ఏడు రెట్లు బలంగా దెబ్బతీస్తామని హెచ్చరించారు.

# బలూచ్ ఆర్మీతో పాకిస్థాన్‌కు వణుకు



**ముజఫరాబాద్, మే 4:** భారత్ తమపై ఎక్కడ యుద్ధానికి దిగుతుందోనని భయపడిపోతున్న పాకిస్తాన్‌కు మరో షాక్ తగిలింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడులతో పాకిస్తాన్ ఆర్మీ అల్లాడిపోతోంది. కొన్ని రోజుల క్రితం పాక్ సైనికులు వెళుతున్న ట్రైన్‌ని హైజాక్ చేసిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ తాజాగా బలూచిస్తాన్‌లో ఓ టౌన్‌ని కూడా స్వాధీనం చేసుకుంది. బీఎల్ఏ వరుస దాడులతో బలూచిస్తాన్‌పై పాకిస్తాన్ నియంత్రణ కోల్పోతోంది. తాజా దాడిలో పాక్ సైనికులను బంధించి మంగుచోర్ పట్టణాన్ని బీఎల్ఏ స్వాధీనం చేసుకుంది. బలుచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రకటించాలని బీఎల్ఏ పోరాడుతోంది. ఇప్పటికే బీఎల్ఏ దాడుల్లో వందలాదిమంది పాక్ సైనికులు మృతి చెందారు. సొంతదేశంలో నిరసనకారుల నుంచి ఓ పట్టణాన్ని కాపాడుకోలేక పోయిన పాక్ భారత్‌పై మాత్రం దాడులకు వెనుకాడబోం అంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది. పాకిస్తాన్‌లోని నైరుతి ప్రాంతమే బలూచిస్తాన్. ఇది పాక్‌లో ఒక ప్రావిన్స్‌గా ఉంది. పాకిస్తాన్ మొత్తం విస్తీర్ణంలో 44 శాతం బలూచిస్తాన్ ఉంటుంది. విస్తీర్ణం పరంగా పాకిస్థాన్‌లో అతి పెద్ద ప్రావిన్స్‌గా బలూచిస్తాన్ ఉంది. అలాగే మిగతా అన్ని ప్రావిన్స్‌లో కెల్లా అతి తక్కువ జనాభా ఉన్న ప్రావిన్స్ కూడా బలూచిస్తానే. బలూచిస్తాన్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయు వు వనరులు పుష్కలంగా ఉన్నాయి. బ్రిటిష్ ఇండియాలో విలీనం చేయకముందు వరకు బలూచిస్తాన్ స్వతంత్ర దేశంగానే ఉండేది. బ్రిటీష్ వారి నుంచి మనకు స్వతంత్రం వచ్చిన తర్వాత దేశ విభజన తర్వాత పాకిస్తాన్‌లో భాగమైంది. ఆ తర్వాత కొంత కాలానికి స్వతంత్ర దేశం కోసం బలూచిస్తాన్ నుంచి డిమాండ్ పుట్టుకొచ్చింది. ఆ ప్రావిన్స్‌లో పాక్ సాగిస్తున్న మారణకాండ కూడా తిరుగుబాటుకు మరో కారణం. 2011 నుంచి 2024 జనవరి వరకు పాక్‌లో మొత్తం 10,078 మంది అదృశ్యం అయ్యారు. అదృశ్యమైనవారిలో 2,752 మంది బలూచ్ పౌరులే. 2001-2017 మధ్య 5,228 మంది బలూచ్ పౌరులు అదృశ్యం కావడం గమనార్హం. ప్రస్తుతం బీఎల్ఏ చురుకుగా వేర్పాటువాద కార్యకలాపాలు సాగిస్తోంది. బలూచిస్తాన్ స్వతంత్ర దేశం కావాలనే డిమాండ్‌తో బీఎల్ఏ ఏర్పాటైంది. దశాబ్ద కాలంగా పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తోంది. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం, అమెరికా బీఎల్ఏను ఒక ఉగ్ర సంస్థగా గుర్తించాయి. ప్రస్తుతం పాక్, ఇండియాతో యుద్ధం వస్తుందేమో అని భయపడుతున్న క్రమంలో బీఎల్ఏ పాకిస్థాన్‌తో పాటు చైనాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. వెంటనే బలూచిస్తాన్‌ను వదిలివెళ్లిపోవాలంటూ ఆ రెండు దేశాలను హెచ్చరించింది.



# భారత వాయుసేనతో ఘర్షణ జరగొచ్చు

## పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజ ఆసీఫ్

**ఇస్లామాబాద్, మే 4:** మాపై 36 గంటల్లో భారత్ దాడి చేయడం ఖాయం అంటూ గగ్గోలు పెట్టిన పాక్ రక్షణ మంత్రి ఖవాజ ఆసీఫ్ ఇప్పుడు కొత్త పల్లవి అందుకొన్నారు. ఆయన 36 గంటలు అని చెప్పి నాలుగు రోజులు దాటినా భారత్ నుంచి ఎటువంటి ప్రతిదాడి లేకపోవడంతో కొత్త కోణం తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేనతో ఘర్షణ జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అంచనా వేశారు. ఆయన పాక్‌కు చెందిన ఎఆర్‌వై న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే తమ గగనతలంలోకి వచ్చేందుకు ప్రయత్నించిన రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకొన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఇక ఇదే మంత్రి మరో ఛానెల్‌లో మాట్లాడుతూ సింధు నదిపై భారత్ నిర్మించే ఏ కట్టడాన్నిఅయినా దాడిచేసి కూల్చేస్తామని పేర్కొన్నారు. అసలు భారత్ దీనిపై నిర్మాణాలకు యత్నించడమే దౌర్జన్యంగా భావిస్తా మన్నారు. గత నెల చివరలో ఆసీఫ్ ఓ ప్రకటన చేశారు. భారత్ 24-36 గంటల్లో తమపై సైనిక చర్య చేపడుతుందని సంచలన ప్రకటన చేశారు. భారత్‌లో సిసిఎస్ సమావేశం ముగిసి ఉగ్రవాదులపై చర్యకు మిలటరీకి అధికారాలు ఇచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడటం సంచలనం సృష్టించింది. కానీ అటువంటిది ఏమీ చోటుచేసుకోలేదు.




# జార్ఖండ్‌లో రోడ్డుపై వెళ్తున్న కారులో పేలుడు డ్రైవర్ సజీవ దహనం

**రాంచీ, మే 4:** రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే ఆ కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో కారులో వ్యాపించి మంటల్లో కాలి డ్రైవర్ సజీవదహనమయ్యాడు. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కద్మా ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ కారును రోడ్డుపై ఆపాడు. అయితే ఆ కారు డిక్కీలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ మంటల్లో కారు కాలిపోయింది. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన చూసిఅక్కడున్న జనం షాక్ అయ్యారు. కాగా, ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం అక్కడకు చేరుకున్నారు. మృతుడిని సునీల్ అగర్వాల్‌గా గుర్తించారు. కారు పేలిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# భారత్-పాక్ సరిహద్దులో పాక్ రేంజర్

## అదుపులోకి తీసుకున్న బిఎస్‌ఎఫ్ జవాన్లు



**జైపూర్, మే 4:** భారత్ సరిహద్దులోకి చొరబడిన పాకిస్థాన్ రేంజర్‌ను బీఎస్ఎఫ్ జవాన్లు పట్టుకున్నారు. శనివారం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో ఉన్న భారత్‌పాక్ బోర్డర్‌లోకి ఓ పాకిస్థాన్ రేంజర్ చొరబడ్డాడు. అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో బీఎస్ఎఫ్ జవాన్లు అతడిని అదుపులోకి తీసుకున్నారు. భారత్‌పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ పాకిస్థాన్ రేంజర్ భారత్‌లోకి ప్రవేశించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల అనుకోకుండా భారత్ సరిహద్దు దాటి పాక్‌లోకి ప్రవేశించిన ఓ బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను పాకిస్థాన్ ఆర్మీ నిర్బంధించింది. అతనిని విడుదల చేయాలని భారత్ సైనిక అధికారులు చర్చలు జరుపుతున్నప్పటికీ, ఫలితం కనిపించడం లేదు. ఉన్నతాధికారుల అనుమతి లేనిదే ఆయన్ను విడుదల చేయడం కుదరదని పాక్ ఆర్మీ వర్గాలు అంటున్నాయి. మరి ఇప్పుడు పాక్ రేంజర్‌ను అదుపులోకి తీసుకున్న భారత్ ఎలా స్పందిస్తుందో చూడాలి. పాక్ మహిళను పెళ్లాడిన విషయాన్ని రహస్యంగా ఉంచడమే కాకుండా, వీసా గడువు ముగిసినా ఆమెను ఇక్కడే ఉంచిన ఓ జవాన్‌ను సీఆర్పీఎఫ్ ఉద్యోగం నుంచి తొలగించింది. పహల్గాం ఉగ్రదాడి తరువాత ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ వ్యవహారం బయటకొచ్చింది. పాక్ జాతీయులు స్వదేశానికి వెళ్లిపోవాలని భారత్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆమె వివరాలు ఆరా తీయగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సీఆర్పీఎఫ్ 41వ బెటాలియన్‌కు చెందిన మునీర్ అహ్మద్ అనే జవాన్ గతేడాది మే నెలలో పాక్‌కు చెందిన ఓ మహిళను వీడియో కాల్ మాధ్యమంలో పెళ్లి చేసుకున్నాడు. ఆ తరువాత ఆమె వీసాపై భారత్‌కు చేరుకుంది. అయితే, ఈ విషయాన్ని సదరు జవాన్ ఉన్నతాధికారుల వద్ద దాచి ఉంచాడు. పైగా వీసా గడువు ముగిసినా ఆమెను ఇక్కడే ఉంచాడు. దీంతో ఉన్నతాధికారులు మునీర్‌ను ఉద్యోగం నుంచి తొలగించారు. పాక్ జాతీయురాలితో వివాహం జరిగిన విషయాన్ని మునీర్ అహ్మద్ దాచిపెట్టాడు. అంతేకాదు ఆమె వీసా గడువు ముగిసిందని తెలిసి కూడా ఆశ్రయం కల్పించాడు. అందుకే అతన్ని తక్షణం సర్వీసు నుంచి తొలగిస్తున్నాం. నిబంధనలు ఉల్లంఘించడంతోపాటు జాతీయ భద్రతకు విఘాతం కలిగేలా ప్రవర్తించాడు. అందుకే ఈ మేరకు చర్యలు తీసుకున్నాం'అని ఆర్పీఎఫ్‌ప్రతినిధి వెల్లడించారు.

# 128 యేళ్ల యోగా గురువు స్వామి శివానంద కన్నుమూత



**వారణాసి, మే 4:** ప్రముఖ యోగా గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి శివానంద (128) తుదిశ్వాస విడిచారు. వారణాసిలోని నివాసంలో ఆయన కన్నుమూసినట్లు సన్నిహితులు వెల్లడించారు. శివానంద మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహ పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి యోగా రంగానికి తీరని లోటుగా పేర్కొన్నారు. 1896 ఆగస్టు 8న అవిభాజ్య భారత్‌లోని సిల్హెట్ ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న జిల్లాలో నిరుపేద కుటుంబంలో స్వామి శివానంద జన్మించినట్లు వారి శిష్యులు వెల్లడించారు. ఆరేళ్ల వయసులోనే శివానంద తల్లిదండ్రులు మరణించారు. దీంతో ఆయన బెంగాల్‌లోని ఓ ఆశ్రమంలో పెరిగారు. గురు ఓంకారానంద గోస్వామి ఆయనను పెంచి పెద్ద చేయడమేగాక, యోగా వంటి ఆధ్యాత్మిక విషయాలను బోధించారు. ఈ క్రమంలోనే తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేశారు. 50 ఏళ్లుగా పూరిలో 4,00, 600 కుష్టు రోగులకు సేవ చేశారు. అయితే యోగా రంగానికి చేసిన కృషికి గాను 2022లో శివానంద, అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఆ సమయంలో తెల్లని ధోవతి, కుర్తా ధరించి కాళ్లకు చెప్పులు లేకుండా అత్యంత సామాన్యంగా వచ్చి పురస్కారాన్ని స్వీకరించారు. దీంతో అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించారు.




# ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను వాడం: పుతిన్

**మాస్కో, మే 4:** ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ఉపయోగించే అవసరం తలెత్తదని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ఆ పరిస్థితి ఏర్పడదని తాను ఆశిస్తున్నట్లు స్పష్టం చేశారు. రష్యా అధికారిక టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి తాత్కాలిక ముగింపు తీసుకురావడానికి రష్యా వద్ద బలం ఉందన్నారు. మరో వైపు రష్యా నిర్వహిస్తున్న 'విక్టరీడే' కవాతుకు హాజరయ్యే విదేశీ ప్రముఖుల ప్రాణాలకు తాను హామీ ఇవ్వలేనంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరిక జారీ చేశారు.

# తెరుచుకున్న బద్రీనాథ్ దేవాలయం

## ప్రధాని మోడీ పేరిట ఉత్తరాఖండ్ సిఎం మహాభిషేకం



**డెహ్రాడూన్, మే 4:** ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథుడి ఆలయ ద్వారాలు ఆరు నెలల తర్వాత తెరుచుకోగా, ప్రధాని నరేంద్ర మోదీ పేరిట సీఎం పుష్కర్ సింగ్ ధామి తొలి మహాభిషేక పూజను నిర్వహించారు. ఆ తర్వాత దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. లక్ష్మీ దేవి, వినాయకుడు సహా ఆలయ ప్రాంగణంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆ సమయంలో ఆయనతోపాటు పలువురు పండితులు కూడా ఉన్నారు. కొన్ని నెలలపాటు ఉన్న కఠిన వాతావరణ పరిస్థితులు తగ్గడంతో ఆదివారం ఉదయం ఆరు గంటలకు భక్తుల జయ జయ ధ్వానాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మత పెద్దల సమక్షంలో బద్రీనాథ్ ఆలయ ప్రధాన ద్వారాలను అధికారులు తెరిచారు. ఆ సమయంలో భారత సైనికులు ప్రత్యేక సంగీ తాన్ని ఆలపించారు. అంతకుముందు 15 టన్నుల రకరకాల అందమైన పుష్పాలతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. దేశం నలుమూలలతోపాటు నేపాల్ నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు బద్రీనాథుడిని దర్శించుకున్నారు. బద్రీనాథ్ ధామ్ తలుపులు తెరిచిన సందర్భంగా మానా, బామ్ని గ్రామానికి చెందిన మహిళలు ఆలయ ప్రాంగణంలో నృత్యం చేశారు. సీఎం పుష్కర్ సింగ్ ధామి బద్రీనాథ్‌లోని యాత్రికుల నుంచి ప్రయాణ ఏర్పాట్లపై అభిప్రాయాలను తీసుకున్నారు. సురక్షితమైన చార్‌ధామ్ యాత్ర, భక్తులకు సౌకర్యాల కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఆలయ సమీపంలో జరుగుతున్న నిర్మాణ పనులను కూడా ఆయన పరిశీలించారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యా లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీసు సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. గోవింద్ ఘాట్ వద్ద అలకనంద నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన నిర్మాణ పనుల గురించి ఆయన ఆరా తీశారు. జిల్లా మేజిస్ట్రేట్‌ను వంతెన నిర్మాణాన్ని నాణ్యతతో పూర్తి చేయాలని కోరారు. గతనెల 30న గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలు పులు తెరవడం వల్ల చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. ఈనెల 2న, భక్తుల కోసం కేదార్‌నాథ్ ధామ్ తలుపులు తెరుచుకోగా, బుధవారం బద్రీనాథ్ ధామ్ తలుపులు భక్తుల కోసం తెరుచుకున్నాయి. దీంతో ఛార్‌ధామ్ యాత్ర సంపూర్ణంగా ప్రారంభమైనట్లైంది.



# రాంబన్‌జిల్లాలో లోయలోకి పడిన ఆర్మీ వాహనం

## ముగ్గురు సైనికులు మృతి

**శ్రీనగర్, మే 4:** జమ్ము కశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో సైనిక వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ దుర్ఘటనలో వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన సైనికులను అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. ఆర్మీ వాహనం పడిన లోయ ఏకంగా 700 అడుగుల లోతు ఉండటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రమాద స్థలిలో సైనికుల మృతదేహాలతో పాటు వారికి సంబంధించిన కొన్ని వస్తువులు కొన్ని పత్రాలు దొరికినట్లు సమాచారం. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న సైనిక వాహన శ్రేణిలో ఆవాహనం ఒక భాగమని సైనిక వర్గాలు తెలిపాయి. బ్యాటరీ చష్మా ప్రాంతంలో వాహనం లోయలో పడింది. వెంటనే అక్కడకు చేరుకున్న సైన్యం, జమ్ముకశ్మీర్ పోలీసులు, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కాన్వాయ్‌లో భాగమైన ఆర్మీ వాహన డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరి గింది. వాహనంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. దురదృష్టవశాత్తు వారు ముగ్గురూ మరణించారు. పోలీసు బృందం, ఆర్మీ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు నిర్వహించాయి. మృతదేహాలను వెలికితీసి పైకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాం. ఘటనాస్థలానికి వెళ్లగా అక్కడ ఒక నట్‌బోల్ట్ కనిపించింది.

అది బహుశా స్టీరింగ్ వీల్స్ నుంచి వచ్చి ఉండవచ్చు. కాబట్టి ఆ నట్‌బోల్ట్ కారణంగా డ్రైవర్ స్టీరింగ్ వీల్స్‌పై నియంత్రణ కోల్పోయాడని భావిస్తున్నాం. అదే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా తెలుస్తోంది. దర్యాప్తు తర్వాతే విషయాలు స్పష్టంగా తెలుస్తాయి అని రమ్బాన్ ఎస్ఎస్పీ కుల్బీర్ సింగ్ తెలిపారు.

# శివయ్యకు ధారా పాత్ర



అష్టోత్తర లింగంపై ధారా పాత్ర ఏర్పాటు

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త:** సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం నుంచి డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారి డి. బాపిరెడ్డి తెలిపారు. విశ్వసునామ సంవత్సరం వైశాఖ చిత్త శుద్ధ సప్తమి ఆదివారం రాత్రి 12.23 గంటలకు డొల్లు కత్తిర ప్రారంభం అయినట్లు వివరించారు. మండుటెసవిలో స్వామి వారికి ఉపశమనం కల్గించుటకు ఈ ఏర్పాట్లు చేసేటట్లు ఆది నుంచి వస్తుందని తెలిపారు. ఈ సంప్రదాయాన్ని అమలు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, వేదపండితులతో చర్చించిన మీదట నిర్థారణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని మూల విరాట్టుకు పై భాగాన ధారా పాత్ర నెలకొల్పబడిందని వివరించారు. ఆలయంలోని వాయులింగేశ్వరుని మూల విరాట్టు మీద అలాగే ఆలయ ప్రధాన ద్వారం పక్కనే ఉన్న అష్టోత్తర లింగం ,పట్టణంలోని జెట్టిపాళెం లో వెలసిన చక్రేశ్వరస్వామి ఆలయంలోనూ, అలాగే అర్ధనారీశ్వరాలయంలో కూడా ఈ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆదివారం రెండవ కాలాబిషేకం తరువాత స్వామి విగ్రహంపై ధారాపాత్రను ఏర్పాటు చేసారు. ఈ నెల 11 నుంచి నిజ కత్తెర ప్రారంభమౌతుందన్నారు. ఈ నిజ కత్తెర మే నెల 28 వరకు కొనసాగుతుందన్నారు. 28న రాత్రి 1.28గంలకు కత్తెర త్యాగం జరుగుతుందని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, వివరించారు. ఈ సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**6 నుంచి శివయ్యకు చిన్న కొటాయ్ ఉత్సవం**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలు, సేవలు భిన్నంగా ఉంటాయి. ఈ నేపధ్యంలో ఈ నెల 6నుంచి స్వామి అమ్మవార్లకు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదివారం వివరించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లతోపాటు అనుబంధంగా ఉన్న పరివార దేవతలకు కూడా నిత్యం ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. శ్రీరామ నవమి సందర్బంగా ఆలయంలో పెద్దకొటాయ్ ఉత్సవాలను పది రోజుల పాటు నిర్వహిస్తారు. వేసవిలో స్వామి అమ్మవార్లకు వారం రోజుల పాటు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఏడాది విసువాశ్వ నామ సంవత్సరం చిన్న కోటాయ్ ఉత్సవం ఈ నెల 6 నుంచి 12 వరకు నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం ప్రతి రోజూ 5.30గంటలకు ఈ ఉత్సవం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి గ్రామోత్సవంగా ఆలయ ఆవరణ లోని పొగడ చెట్టు కిందకు తీసుకువస్తారు. అక్కడ వట్టివేళ్ళతో పందిళ్ళు, పరదాలు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్వామి అమ్మవార్లకు సేవలందించి అభిషేకాలు, అనంతరం మూడు ప్రదక్షిణలు జరిపి దీపారాధన, హారతులు అందించి ఆలయానికి చేర్చబడుతుందన్నారు. మే 5న గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు.



## వేసవి సెలవులతో జనసంద్రంగా కాణిపాకం

### సర్వ దర్శనానికి నాలుగైదు గంటలు

**కాణిపాకం, మే 4 ప్రభాతవార్త:** వరుస సెలవుల కారణంగా సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం భక్తుల రద్దీతో ఆదివారం భక్తజన సంద్రంగా మారింది సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శని, ఆదివారాలు వారంతపు రోజులు కావడంతో పాటు విద్యాసంస్థలకు వేసవి సెలవులు రావడం, ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు రావడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో కాణిపాకం ఆలయం భక్తజన సంద్రంగా మారింది. రీద్దతో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్ర దర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి

# భగీరథ మహర్షికి ఘన నివాళి



భగీరథ వవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపి అంబిక లక్ష్మినారాయణ

**అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ దగ్గర గల కేర్ క్యూర్ హాస్పిటల్ ఎదురుగా వున్న భగీరథ మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ ప్రయత్నంతో చాలా పెద్ద సాధనను చేయొచ్చు అనేదానికి భగీరథ మహర్షి ఒక ఉదాహరణ అని అన్నారు. మన జిల్లాకు అది వర్తిస్తుందని, కరువు జిల్లా, తక్కువ వర్షంపడే ప్రాంతం అయినా కూడా ప్రభుత్వం నుంచి చేస్తున్న ప్రయత్నాలు ఉపాధి హామీ పథకం, జల్ శక్తి అభియాన్, లాంటి పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేస్తున్నామన్నారు. అందరూ మంచినీరు, తాగనీటిపై జవాబుదారీగా ప్రవర్తించాలన్నారు.

**భగీరథ ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపీ అంబికా లక్ష్మినారాయణ:** భగీరథ జయంతి సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఉన్న సగర ఆత్మీయ బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. భగీరథుడు ఎలాంటి ప్రయత్నాలు చేపట్టారు అనేది గుర్తుంచుకోవాలని, కరువు సీమలో నీటి కోసం తన శక్తి వంచన లేకుండా ధారపోసి భూమి లోపల నుంచి నీటిని తీసుకువచ్చి అపర భగీరథ ప్రయత్నం గురించి మనం మాట్లాడుకుంటామని, ఎంత కష్టంతో కూడుకున్నదైనా సాధించేందుకు మొక్కవోని దీక్షతో ప్రపంచంలోనే మానవాళికి ఉపయోగపడేటువంటిది భగీరథ ప్రయత్నంగా మనం భావించాలన్నారు. అలాంటి నీటి వనరులను గుర్తించి బయటకు తీసుకువచ్చి మనందరికీ స్ఫూర్తిదాయకమైనటువంటి, కఠోరమైనటువంటి శక్తిని చూపించిన మహానుభావుడుగా భగీరథ మహర్షి మనందరి హృదయాలలో నిలిచిపోయారన్నారు. భగీరథ మహర్షి ప్రయత్నాలను ఎలా సఫలీకృతం చేసారో అలాంటి ప్రయత్నాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని, భగీరథ ప్రయత్నంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి నీటి సదుపాయాన్ని రాష్టానికి కల్పించే ఆలోచనతో పనిచేస్తున్నారన్నారు. భగీరథ మహర్షి ఆశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, మనందరికీ ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

రాష్టాన్ని సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాష్ట్రంలో సాగు తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. భగీరథుడు కేవలం ఉప్పర కులస్తులకు మాత్రమే దైవం కాదని, ఏ పని తలపెట్టినా ఆయన పూర్తిగా నిలిచే దైవమని అన్నారు. భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. లక్ష్యసాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం భగీరథ ప్రయత్నంలా ఉందని అన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి, బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాల నాయకులు, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, జిల్లా కార్యాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మొదలైన ప్రపంచ సుందరీమణుల సందడి

### మిస్ బ్రెజిల్ జెస్సికా, మిస్ సౌత్‌ఆఫ్రికా జోయలైజ్ రాక

### మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబవుతున్న హైదరాబాద్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 4:** హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల సందడి మొదలైంది. ఈ నెల 10న హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుం టున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న మిస్ బ్రెజిల్ జెస్సికా స్కెన్ద్రియుజ్య్ పెడ్రోసో శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు ఆదివారం ఉదయం చేరుకున్నారు. శంషాబాద్‌కు చేరుకున్న మిస్ బ్రెజిల్ కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు. కాగా, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా దయన్నా క్యాథరీన్ మొర్రిసన్ లు ఇప్పటికే చేరుకున్నారు. కాగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు మిస్ సౌత్ ఆఫ్రికా జోయలైజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇప్పటివరకు కెనడా, బ్రెజిల్, సౌత్ ఆఫ్రికా కు చెందిన ప్రతినిధులు హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మిస్ సౌత్ ఆఫ్రికాకు తెలంగాణ ప్రభుత్వ అధికారుల బృందం స్వాగతం పలికింది. ఈ మిస్ వరల్డ్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6 వ తేదీ నుండి హైదరాబాద్‌కు మరింత మంది చేరుకుంటారు. మే 10 నుంచి 31 వరకు పోటీలు జరగనున్నాయి. మూడు వారాల పాటు 120 దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్‌లో సందడి చేయనున్నారు. ఈ పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. తొలిసారి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి. గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. మే 31న ఫైనల్స్ ఉంటాయి. ఈ పోటీల్లో పాల్గొనే బ్యూటీలు మే 8లోపు హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో మహానగరం ప్రపంచ సుందరీమణుల పోటీలకు ముస్తాబవుతోంది. రహదారులు, కూడళ్లు, పర్యాటక కేంద్రాలు, ముఖ్యమైన భవాలను అందంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ నడుం బిగించింది. అందాల భామలు, అతిథులు తిరిగే రహదారులపై గుంతల్లేకుండా చూసుకోవడం, లేన్ మార్కింగ్, కాలిబాటలు, కూడళ్ల సుందరీకరణ, పచ్చదనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని కమిషనం ఆర్‌వి.కర్ణన్ ఆ దిశగా యంత్రాంగానికి ఆదేశాలు సైతం జారీ చేశారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేవారు ఇప్పటికే నగరానికి చేరుకోవడం ప్రారంభించారు. పోటీదారులు, అతిథులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోకి చేరుకునే అన్ని రోడ్లను బల్దియా చక్కదిద్దుతోంది. అటువైపు వెళ్లే రోడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలను ముస్తాబు చేయాలని నిర్ణయం తీసుకుంది. రోజంతా పారిశుద్ధ్య నిర్వహణకు జోనల్, సర్కిళ్ల స్థాయిలో కమిటీలు వేసింది. 151 కి.మీ. రోడ్లను కేంద్ర కార్యాలయం మ్యాపింగ్ చేసి, పర్యవేక్షణకు ఉన్నతాధికారులను బాధ్యులుగా నియమించింది. ప్రపంచ సుందరి పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలను సైతం జీహెచ్ఎంసీ చేపట్టబోతోంది. నగరంలో ఉన్న 250 బస్టాపులపై ఫ్లెక్సీ బోర్డులు, పలు వారసత్వ కట్టడాలు, రహదారుల్లో రూ.1.8 కోట్లతో ఎల్ఈడీ విద్యుద్దీపాల ఏర్పాటు, సెల్ఫీ పాయింట్లు, ఇతరత్రా ఏర్పాట్లు పురోగతిలో ఉన్నాయి. పోటీదారులు, అతిథులు ఆ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో విహరించే అవకాశం ఉండటంతో రూ.1.89 కోట్లతో వంతెనలపై క్రాష్ బారియర్లు, రోడ్ల డివైడ్లు, కాలిబాటలకు రంగులు సైతం వేస్తున్నారు. యూటర్న్‌లు, రహదారులకు మరమ్మతులు, లేన్ మార్కింగ్ చేస్తున్నారు. చౌమహల్లా ప్యాలెస్, చార్మినార్, తదితర ప్రాంతాలనూ అతిథులు సందర్శిస్తారని అధికారులు చెబుతున్నారు. అక్కడా మరమ్మతులు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది.

**మిస్ వరల్డ్ బ్యూటీలపై టాలీవుడ్ కన్ను**

ప్రస్తుతం టాలీవుడ్ పాన్ వరల్డ్ సినిమాలు తీసే స్థాయికి ఎదిగింది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో జరగబోయే మిస్ వరల్డ్ పోటీలపై టాలీవుడ్ దర్శక నిర్మాతలు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ పోటీల్లో తమ అందం, అభిన యంతో అలరించే అందగత్తెలతో సినిమా ఒప్పందాలు చేసుకోవడానికి వారు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. టైటిల్ గెలవని అందమైన ముద్దుగుమ్మలను సైతం తమ సినిమాల్లో నటింపజేసేందుకు మేకర్స్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# బకాయిల చెల్లింపునకు రూ.6వేల కోట్లు విడుదల

### ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు

**శ్రీ సత్యసాయి జిల్లా , మే 4, ప్రభాతవార్త ప్రతినిధి:** విడతలవారీగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చినట్లు ఉత్తరాంధ్ర టీచర్ల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం అయన ఎమ్మెల్సీగా మూడోసారి ఎన్నికవడంతో భగవాన్ సత్యసాయి బాబా దర్శనార్థం విచ్చేసి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై తాను ఇప్పటికే ముఖ్యమంత్రితో పాటు విద్యా శాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని, అందులో భాగంగానే మొదటి విడతలో బకాయిల చెల్లింపులకు రూ.6 వేలకోట్ల నిధులను విడుదలచేసి వారి సమస్యల పరిష్కా రంలో ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో రెండో విడత నిధులను విడుదల చేసి డిఏ బకాయిలతో పాటు ఈ ఎల్ సి తదితర గత ప్రభుత్వ హయాంలో ఉన్నబకాయిలను సైతం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్న ట్లు ఆయన తెలియజేశారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు కోరుకుంటున్నట్లుగా ఐఆర్ తో పాటు పిఆర్సి కమిటీవేసి ఉత్తమమైన రీతిలో పిఆర్సి అందివ్వాలన్నారు. ప్రస్తుత వేసవికాలంలో 10వతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ క్లాసులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తున్నారని, ఇదిసరైనది కాదని వేసవిని దృష్టిలో ఉంచుకొని రోజుకు 6 గంటల సమయం క్లాసులు బోధిస్తే చాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 117 జీవోను రద్దుచేసి తరగతిగదిలో 40 మందిమాత్రమే ఉండేలా చూడాలని అప్పర్ ప్రైమరీ పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. వేసవికాలంలో క్లాసులు బోధించిన ఉపాధ్యాయులకు పనిచేసిన కాలానికి ఈయల్స్ మంజూరు చేయాలని, డీఎస్సీ రిక్రూట్మెంట్ నందు పరీక్షపేపరు జిల్లాల వారిగా కాకుండా రాష్ట్రమంతటా ఒకటే పరీక్ష పేపర్ ఉండేలా చూడాలన్నారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థ కొత్తపుంతలు తొక్కుతోందని, మెరుగైన విద్యా విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం వివిధ రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వీటిలో కూడ కొన్ని ఇబ్బందికర అంశాలు ఉన్నాయని వాటినిసరిచేసి మంచివిద్యను అందిస్తే ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. చాలాకాలం తర్వాత డీఎస్సీ నిర్వహిస్తున్నారని నిరుద్యోగులకు టెట్ లో ఉత్తీర్ణులు కావడానికి మరో అవకాశం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ దరఖాస్తులలో పర్సెంటేజీ విధానాన్ని రద్దుచేయాలని, ప్రస్తుతం బీఈడీ, డీఎడ్ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు కూడా ప్రస్తుత డీఎస్సీలో అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రైమరీ మోడల్ పాఠశాలను నిర్వహించాలన్నారు. పదోన్నతులకు సంబంధించి ఉన్నత పాఠశాలలో గ్రేడ్ వన్ హెచ్ఎంలు నియమించాలని, స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్స్ గా పదోన్నతులు కల్పించాలని, సర్వీస్ రూల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని కేటగిరీల ఉపాధ్యాయులకు పదవి విరమణ వయసు 62 కు పెంచాలన్నారు. ఈహెచ్ఎస్ ద్వారా దేశంలో ఎక్కడికెళ్ళిన వైద్యం సేవలు పొందేటట్లు ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచనలేకుండాకృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్టీఏ జిల్లా అధ్యక్షులు పివి .రమణారెడ్డి , అపుష్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, పిఆర్టియు నాయకులు రామకృష్ణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లాగౌరవాధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, నారాయణస్వామి, సౌధామణి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ స్కాంపై యేడాదిన్నరగా సాగుతున్న ఎసిబి విచారణ

**ఇంకా పట్టుబడని ఇద్దరు అసలు నిందితులు**

**రూ.2.10 కోట్లతో మొదలై రూ.700 కోట్లకు చేరిన కుంభకోణం**

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో వెలుగు చూసిన గొర్రెల పంపిణీ స్కాంపై ఎసిబి విచారణ ఏడాదిన్నరగా సాగుతున్నా పెద్దగా పురోగతి లేదనే విమర్శలు వున్నాయి. ఈ గోల్‌మాల్‌లో అసలు నిందితులు కాంట్రాక్టర్ మొయినుద్దీన్ అలియాస్ మొయిద్ అతని కుమారుడు ఇక్రముద్దీన్ ఇప్పటి వరకు పట్టుబడలేదు. రూ.2.10 కోట్ల రూపాయల స్కాంగా మొదలైన ఈ కుంభకోణం 700 కోట్ల రూపాయలకు చేరడం ఎసిబి అధికారులనే ఆశ్చర్యప రిచింది. ఈ కేసులో 15 మంది నిందితులు అరెస్టయినా అసలైన వారు ఇద్దరు ఇంకా దొరక్క పోవడంతో విచారణ ముందుకు సాగడం లేదని ఎసిబి అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో పెద్ద తలకాయలు వుండడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదనే విమర్శ బలంగా వుంది.

పెద్దపెద్ద కుంభకోణాలు కూడా చిన్నస్థాయిలో జరిగే పొరపాట్ల వల్లే వెలుగు చూస్తాయనడానికి గొర్రెల పంపిణీ స్కాం ఒక ఉదాహరణగా చెప్పాలి. రాష్ట్రంలో 2023 నవంబర్‌లో వెలుగు చూసిన గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసులో కేవలం రెండు కోట్ల పది లక్షల రూపాయల చెల్లింపుల వద్ద జరిగిన పేచీ మొత్తం గోల్ మాల్‌ను రట్టు చేసింది. ఎపిలోని కొందరు రైతుల వద్ద గొర్రెలు ఖరీదు చేసి వారికి రెండు కోట్ల పది లక్షల రూపాయలను ఎగ్గొట్టినందుకు నమోదైన చీటింగ్ కేసు ఆ తరువాత భారీ స్కాంగా మారి గచ్చిబౌలి పోలీసు స్టేషన్ నుంచి ఎసిబికి బదిలీ అయ్యింది. అప్పటి సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం వాస్తవంలో గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఎంతగానో ప్రయోజనకరంగా వుందని రైతుల నుంచి ప్రశంసలు వచ్చాయి. రాష్ట్రంలో మాంసం వినియోగం పె రగడంతో దానికి తగినట్లుగా గొర్రెలు, మేకల ఉత్పత్తి పెరగాలని భావించి అప్పటి సర్కారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టినా అధికారులు, కొందరు నాయకుల చేతివాటం వల్ల ఏకంగా 700 వందల కోట్ల రూపాయల స్కాంగా మారింది. 2024 జనవరిలో రట్టయిన గొర్రెల పంపిణీ నిధుల స్వాహా కేసు అంతకు ముందే గచ్చిబౌలి, నాంపల్లి పోలీసు స్టేషన్‌లలో వేరు వేరుగా నమోదయ్యాయి. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు ఈ పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకమైన గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించాల్సి వుంది. ఈ క్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు ఎపి సహా పలు రాష్ట్రాలకు వెళ్లి మేలు రకమైన గొర్రెలను కొనుగోలు చేసి వాటిని వాహనాలలో తెలంగాణ కు తరలించి ఇక్కడి రైతులకు సబ్సిడీ రూపంలో అందించామని అప్పట్లో అధికారులు ప్రచారం చేసుకున్నారు. అయితే ఇక్కడే స్కాంకు తెరలేచిందని ఎసిబి అధి కారులు గుర్తించారు. గొర్రెల కొనుగోలు సమయంలో ఆయా రాష్ట్రాలకు చెందిన అధికారులతో ఇక్కడి పశు సంవర్ధక శాఖ అధికారులు మాట్లాడకుండా మధ్యవర్తు లు, దళారులతో మాట్లాడి వారిని గొర్రెల రిసైక్లింగ్‌కు ముందుగానే ఒప్పించి కొంత కమీషన్ ఇచ్చి, వారి ద్వారా తమకు నచ్చిన జీవాలను కొన్నారు. ఇందులో మేలు రకం జీవాలు ఎన్ని, సాధారణ రకం ఎన్ని అనేదానిపై లెక్కలు లేవని ఎసిబి అధికారుల విచారణలో తేలింది. దీని తరువాత వీటిని తెలంగాణలో తాము ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇచ్చి ఫోటోలు దిగిన తరువాత వాటిని మరో బృందం లబ్దిదారులకు, ఆ తరువాత ఇంకో బృందం లబ్దిదారులకు ఇలా పది అంత కు ఎక్కువ సంఖ్యలో లబ్దిదారులకు ఇవ్వడం ద్వారా పశు సంవర్ధక శాఖ అధికారులు స్కాంకు పాల్పడినట్లు ఎసిబి అధికారులు తేల్చారు. ఈ క్రమంలో లబ్దిదా రులకు కొంతమేర నగదు ఇచ్చి వారు ఎవరికీ చెప్పకుండా చూసినట్లు తేలింది. గొర్రెల కోసం గట్టిగా కోరిన కొందరు లబ్దిదారులకు మాత్రమే గొర్రెలు, మేకలు ఇచ్చారని, నగదుకు సరే అన్నవారికి కొంత మేర డబ్బులు ఇచ్చేసి ఎవరు మాట్లాడకుండా చేయగలిగారని, ఈ క్రమంలోనే దళారులు, మధ్యవర్తులతో పశు సంవర్ధ క శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని ఎసిబి గుర్తించింది. ఇందుకోసం సర్కారుకు ఇచ్చిన బిల్లులన్నీ నకిలీవని, వాహనాల నంబర్లు కూడా నకిలీవని ఎసిబి విచా రణలో తేలింది. ఈ పథకం కోసం సర్కారు అప్పట్లో నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించగా ఇందులో 700 కోట్ల రూపాయలు దారి మళ్లినట్లు ఎ సిబి తేల్చింది. కొన్నిచోట్ల ముసలి జీవాలు, అనారోగ్యంతో వున్న జీవాలను లబ్దిదారులకు అంటగట్టారని ఎసిబి గుర్తించింది. ఈ వ్యవహారమంతా అప్పట్లో గొర్రె లు, మేకల కొనుగోలుకు సంబంధించి సర్కారు ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా వున్న పశు సంవర్ధక శాఖ సిఈఓ సభావత్ రాంచందర్ నాయక్‌తో పాటు ఆ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ కుమార్‌లకు తెలిసే జరిగిందని ఎసిబి అధికారులు తేల్చారు. రైతులకు గొర్రెలు, మేకలు అందించకు ండానే సరఫరా చేసినట్లు, సర్కారుకు తప్పుడు లెక్కలు ఇచ్చి 700 కోట్ల రూపాయల సర్కారు నిధులకు దళారులు, మధ్యవర్తులు, దళారులు, కొందరు పశు స ంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఈ స్కాంలో నిధులను వీరిద్దరితో పాటు కాంట్రాక్టర్ మొయినుద్దీన్, అతని కుమారుడు ఇక్రముద్దీన్‌లు కాజేశారని ఎసిబి అధి కారులు భావిస్తున్నారు. ఈ కేసులో నిందితులుగా వున్న కల్యాణ్, రాంచందర్ సహా అప్పటి పశుసంవర్ధక శాఖ అధికారులు, దళారులు మొత్తం 15 మందిని ఎ సిబి అరెస్టు చేసింది. ఈ కేసులో పలువురు నాయకులను ఎసిబి అరెస్టు చేయనుందని వార్తలు వచ్చాయి. వారిని విచారించనున్నారని ప్రచారం జరిగినా అలా జరగలేదు. ఎసిబి విచారణలో ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తులను జప్తు చేయలేదు, నిందితుల బ్యాంకు ఖాతాలను కొన్నింటిని జప్తు చేసినా వాటిలో పెద్దగా నగ దు లేదని సమాచారం. ఈ కేసులో అసలు నిందితులుగా చెబుతున్న మొయినుద్దీన్, ఇక్రముద్దీన్‌లు అరెస్టయితే కానీ విచారణ ముందుకు సాగేలా లేదు. మరో వై పు ఇదే కేసులో మనీలాండరింగ్ కోణంలో ఈడీ కూడా విచారణ చేబట్టి పలువురిని విచారించి వాంగ్మూలం తీసుకుంది. మొత్తం మీద గొర్రెల పంపిణీ స్కాంపై ఏడాదిన్నరగా సాగుతున్న విచారణలో పెద్దగా పురోగతి లేదనే విమర్శలు వున్నాయి. ఈ కేసులో పెద్ద తలకాయలు వుండడం వల్లే విచారణ సవ్యంగా సాగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

## క్షణికావేశంలో ప్రేమజంట ఆత్మహత్య

**రాజాపూర్, మే 4, ప్రభాతవార్త :** క్షణికావేశంలో ఓ ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నరేవల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఎస్సై శివానంద్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎట్టి జంగయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కుమారుడు ఎట్టి శివప్రసాద్ (17) గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. వీరిద్దరికీ వయస్సు లేకపోవడంతో తల్లిదండ్రులు నచ్చజెప్పి, వచ్చే సంవత్సరం పెళ్లి చేస్తామని బుజ్జగించారు. ఆదివారం మధ్యాహ్నం ఏమైందో తెలియదు కానీ యువతీ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎట్టి శివప్ర సాద్ ఓ వ్యవసాయ పొలం పశువుల కొట్టంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## విరిగిపడిన టోల్‌గేట్.. నిలిచిపోయిన వాహనాలు



**కొండపాక, మే 4, ప్రభాతవార్త:** రాజీవ్ రహదారిపై దుద్దెడ శివారులోని టోల్‌గేట్ గాలివానకు విరిగిపోయి ట్రాఫిక్‌కు అంతరయం కలిగిన సంఘటన అదివారం చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై ఉన్న టోల్‌గేట్ రాత్రి బలంగా వీచిన గాలివానకు టోల్ గేట్‌కు ఇరువైపు ఏర్పాటు చేసిన క్యాష్ కౌంటర్లపై వేసిన రేకులు, సిగ్నల్ బోర్టులు, ఈ ట్యాగ్ పరికరాలు విరిగి పడిపోయాయి. దాంతో వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్‌కు కొంత సేపు అంతరాయం ఏర్పడింది.

# పర్యాటక ప్రదేశాల షోకేస్‌కు ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ

## రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను సందర్శించనున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు

## ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు దక్కనున్న విశేష ప్రచారం

## దేశీయ పర్యాటకులతోపాటు విదేశీ టూరిస్టులను పెద్దఎత్తున ఆకర్షించనున్న రాష్ట్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 4:** అద్భుత చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం కలిగిన తెలంగాణను దేశంలో ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా రూపదిద్దడం, పర్యాటక రంగంలో రూ.15వేల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ తొలి టూరిజం పాలసీనీ రూపొందించింది. ఇందుకోసం మిస్ వరల్డ్ పోటీలను సరైన వేదికగా వినియోగించు కునేందుకు కార్యాచరణ రూపొందించింది. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ ఈవెంట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం కల్పించి తెలంగాణ పర్యాటకంను ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు తద్వారా ప్రపంచ పర్యాటకంలో తెలంగాణను ప్రముఖంగా నిలిపేందుకు, పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది. 2024 సంవత్సరంలో తెలంగాణను 1,55,113 మంది విదేశీ పర్యాటకులు సందర్శించారు. వీరి సంఖ్య గణనీయంగా పెరిగేందుకు ఈ మిస్ వరల్డ్ ఈవెంట్‌ను ఉపయోగించుకుంటోంది. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా హైదరాబాద్, వరంగల్ వెయ్యి స్తంభాల గుడి, ఖిలా వరంగల్, భద్రకాళి, రామప్ప, నాగార్జున సాగర్, పోచంపల్లి, పిల్లలమర్రి వృక్షం ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు.

ఈ నెల 12న హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్, లాడ్ బజార్‌లలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు 'హెరిటేజ్ వాక్' నిర్వహిస్తారు. 13న హైదరాబాద్‌కే తలమానికంగా నిలుస్తున్న చౌమల్ల ప్యాలెస్‌ను సందర్శించి ఓల్డ్ సిటీ ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి తెలియ చేస్తారు.14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్ లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్ ను సందర్శిస్తారు. ఇదే రోజు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. కాకతీయులు యుద్ధ రంగానికి వెళ్లే ముందు ప్రదర్శించే పేరిణి నృత్యంను రామప్పలో తిలకిస్తారు. 15న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్‌లు ఆధ్యాత్మిక టూరిజంలో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. ఈ నెల 16న మెడికల్ టూరిజం పరిచయ కార్యక్రమంలో భాగంగా మెడికల్ టూరిజంను చేపడతారు.

మహబూబ్‌నగర్ లోని పిల్లలమర్రి వృక్షాన్ని , హైదరాబాదు నగరానికే ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఎక్స్పీరియం పార్కును సందర్శిస్తారు. ఈ నెల 17న ప్రపంచంలోనే పెద్ద ఫిలిం సిటీలలో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామోజీ ఫిలిం సిటీని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సందర్శిస్తారు. 18న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి తెలంగాణ ప్రభుత్వం పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను , ప్రభుత్వం సేఫ్టీ టూరిజం ఇనిషియేటివ్స్ ను పరిశీలిస్తారు.

ఇదే రోజు సాయంత్రం మిస్ వరల్డ్ కాంటెస్టెంట్‌లకు అధికారులు తెలంగాణ రాష్ట్ర గ్రోత్ స్టోరీ, చరిత్రను తెలియజేస్తారు. ట్యాంక్ బండ్ పైన ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే ఫండే కార్నివాల్ ను సందర్శిస్తారు. ఈ నెల 20 లేదా 21న ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌కు కంటెస్టెంట్లు హాజర వుతారు. 21న శిల్పారామం లో తెలంగాణ కళాకారులచే నిర్వహించే ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్ షాప్ హాజరవుతారు.

స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యత ను ప్రపంచానికి తెలుపడంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఒక "మల్టీడైమెన్షనల్ టూరిజం హబ్"గా నిలిపే అవకాశం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# మెరుగైన కనెక్టివిటీ కోసం రూ.5,413 కోట్ల ప్రాజెక్టులు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రహదారి మౌలిక సదుపాయాల కల్పనకు అతిపెద్ద ముందడుగు పడిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 5 వ తేదీన రూ. 5,413 కోట్ల విలువైన వివిధ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారని, భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ఈ రహదారి ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, ఆర్థిక వృద్ధిని పెంపొందిస్తాయని, ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని వివరించారు. దృఢమైన, భవిష్యత్ అవసరాలను తీర్చగలిగే మౌలిక సదుపాయాల కల్పన ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతర సహకారాన్ని అందిస్తూనే ఉంటుందని వివరించారు. సిర్పూర్‌కాగజ్‌నగర్ ప్రాజెక్టు విలువ రూ.3,862 కోట్లు ఉంటుందని తెలిపారు. రూ.3694 కోట్ల వ్యయంతో 123 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సవం, రూ.168.47 కోట్ల వ్యయంతో 8.1 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ ప్రాజెక్టు విలువ రూ. 1,552.91 కోట్లు అని తెలిపారు. రూ.895.64 కోట్ల వ్యయంతో 22.57 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సం, రూ.657.27 కోట్ల వ్యయంతో 20.87 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి భూమి పూజ చేయనున్నట్లు పేర్కొన్నారు.


తల్లికి అంత్యక్రియలు నిర్వహించడానికి శ్మశానానికి వెళుతున్న కూతురు

# తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

**చిన్నశంకరంపేట, మే 4, ప్రభాతవార్త:** ఓ కుమార్తె తన తల్లికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకుంది. చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామానికి చెందిన బాలమణి, నాగయ్య దంపతులు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు ఒక కూతురు. కాగా బాలమణి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. బాలమణి, నాగయ్య దంపతులకు కుమారులు లేకపోవడంతో కూతురు సుజాత తలకొరివి పెట్టి అంతిమ సంస్కారాలు పూర్తి చేసింది. కాగా నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# అనుమానస్పదంగా నవవధువు ఆత్మహత్య

## పోలీసులు, పాత్రికేయులపై దాడి..

## గ్రామంలో తీవ్రఉద్రిక్త పరిస్థితులు

**చిన్నశంకరంపేట, మే 4,ప్రభాతవార్త:** పెళ్లయిన మూడు నెలలకే నవ వధువు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం అగ్రహారం గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. వెల్దుర్తి మండలం శేరిలా గ్రామానికి చెందిన సాయిలు, మంజుల కూతురు పూజ(24)తో చిన్న శంకరంపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన వట్టెం రాజయ్య కుమారుడు మహేశ్‌తో ఫిబ్రవరి 2న వివా హం జరిగింది. పెళ్లయిన మూడు నెలలకే నవవధువు పూజ శనివారం అత్తింట్లో అనుమానస్పదంగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో పూజ తల్లిండ్రులు, గ్రామస్తులు భర్త ఇంటిపై దాడికి పాల్పడి ఇంటిని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని కుటుంబసభ్యులకు నచ్చచెప్పడానికి ప్రయత్నించినప్పటికి వినకుండా పోలీసులను, వార్త సేకరణకు వచ్చిన పాత్రి కేయులపై దాడి చేయగా ఒక పాత్రికేయునికి తీవ్రగాయాలయ్యాయి. తమ కూతురిని హత్యచేసి, ఆత్మహత్యగా చిత్రికరిస్తున్నారని మృతురాలి తల్లి దండ్రులు ఆరోపించారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తపరిస్థితులు నెల కొనడంతో రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ సంఘటన స్థలానికి చేరు కొని బంధువులకు నచ్చచెప్పారు. మెదక్ నుండి వచ్చిన క్లూస్‌టీం సభ్యులు వివరాలను సేకరించారు. కుటుంబసభ్యులకు నచ్చచెప్పి తహశీల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. సంఘటన స్థలాన్ని తూప్రాన్ డిఎస్పీ వెం కటరెడ్డి పరిశీలించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


పూజ (ఫైల్)

# పంట రుణాల్లో కోత.. రైతులకు గుండెకోత

## యేటా మారని బ్యాంకుల తీరు

## ఖరీఫ్, రబీలో రూ.90,715 కోట్ల లక్ష్యం..

## ఇచ్చింది రూ.67,183 కోట్లు

## పెట్టుబడి కోసం అన్నదాతల అవస్థలు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త :** వ్యవసాయంలో అత్యంత కీలకమైన వానాకాలం, యాసంగి సీజనుకు సంబంధించి రుణాల విషయంలో తెలంగాణ రైతుల పట్ల బ్యాంకులు ఉదాసీన వైఖరి అవలం బిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల మేరకు ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు ఘోరంగా విఫలమవుతున్నాయి. వార్షిక లక్ష్యాలను గొప్పగా ప్రకటిస్తున్నా వాటిని పూర్తి స్థాయిలో చేరుకోవడం లేదు. ఈ నేపథ్యంలో బ్యాంకుల నుండి అన్నదాతలకు సహకారం నామమాత్రంగానే ఉంటోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత యాసంగితో పాటు, వానాకాలం సీజనులో రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు మొండి చెయ్యి చూపించాయి. లక్ష్యాలు ఘనంగా ఉన్నా, వాటి ఆచరణలో మాత్రం వెనుకబడిపోతున్నాయి. ఈ సీజన్లలో కలిపి ఎస్ఎల్ బీసీ (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) రూ.90,795.19 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యాలను నిర్ధారించింది. ఇందులో వానాకాలంలో 60 శాతం, యాసంగిలో 40 శాతం చొప్పున రైతులకు పంట పంపిణీ చేయాలని బ్యాంకర్లకు నిర్దేశించింది. అయితే గడచిన వానాకాలంలో రూ.54,480 కోట్ల లక్ష్యం పెట్టుకోగా, బ్యాంకులు 24 లక్షల 5 వేల 419 మంది రైతులకు రూ.44,438 కోట్ల రుణాలు మాత్రమే అందించాయి. దీంతో ఆ సీజన్లో లక్ష్యాల కంటే రూ.10 వేల కోట్లను కోత పెట్టింది. ఇక ప్రస్తుత యాసంగి సీజనులో రూ.36,315.19 కోట్ల లక్ష్యం పెట్టుకోగా, ఇప్పటి వరకూ 15 లక్షల 84 వేల 772 మంది రైతులకు రూ.22,744.92 కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చాయి. ఇలా 2 సీజన్లలో 39 లక్షల 90 వేల191 మంది రైతులకు రూ.67,182.92 కోట్ల రుణాలు(74 శాతం) అందించాయి. అయితే ఈ మేరకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు చెబుతున్నా, వ్యవసాయ పెట్టుబడికి కొత్తగా రుణాలు ఇవ్వక, వడ్డీలు కట్టించుకుని ఎక్కువగా బుక్ అడ్జిష్‌మెంట్లు చేయడం విశేషం.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పట్టాదారుల సంఖ్య సుమారు 65 లక్షలు ఉండగా, బ్యాంకులు మాత్రం 33.85 లక్షల మంది రైతులకు మాత్రమే పంట రుణాలు అందచేస్తున్నాయి. ఇంకా 31 లక్షల మంది రైతుల పంట రుణాలు దూరంగా ఉంటున్నారు. ఇక జనవరి చివరి నాటికే జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేస్తోంది. అయితే బ్యాంకర్ల కమిటీ రుణ ప్రణాళికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అలాగే రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ రాష్ట్ర రుణ ప్రణాళికను ఆలస్యంగా విడుదల చేస్తున్నా, జిల్లాల్లో లీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా రుణ ప్రణాళికలు నఆమోదించడంలో మరింత తీవ్ర జాప్యమవుతోంది. దీంతో పంట రుణాలు ఇవ్వడం ఆలస్యంగా ప్రారంభమవడమే కాకుండా నిర్దేశించిన లక్ష్యాలను చేరక వెనుకబడి పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు చేయక తప్పడం లేదు. వరి, పత్తి లాంటి ఏ పంటలు సాగు చేయాలన్నా ఎకరానికి 40 వేల రూపాయలకు మించిన పెట్టుబడి అవుతోందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడంతో సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పులు చేస్తున్నారు. ఫలితంగా రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

# మురునీటి వ్యవస్థ మరింత బలోపేతానికి చర్యలు

## అధునాతన ఎస్‌టిపిల నిర్మాణాలు

## ప్రతిరోజు 1,650 మిలియల్ గ్యాలన్ల మురుగునీరు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో మురుగు నీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 మిలియన్ గ్యాలన్ల మురుగు నీరు వస్తుంది. ఇందులో జిహెచ్‌ఎంసి ప్రాంతంలో 1650 మిలియన్ గ్యాలన్లు వస్తుంది. ఇప్పటికే 25 ఎస్‌టిపిల ద్వారా 772 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుద్ధి చేస్తున్నారు. ఇక మిగిలిన 878 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుభ్రం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 31 నూతన మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలు చేపట్టింది. వీటిని నిర్మించే బాధ్యతను జలమండలిపై పెట్టింది. రూ.3,866.21 కోట్ల వ్యయంతో 3 ప్యాకేజీల్లో 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. వీటి నిర్మాణం ద్వారా 100 శాతం మురుగును శుద్ధి చేయడమే కాకుండా పరివాహక ప్రాంతాల్లో మురుగు ప్రవాహాన్ని నిరోధించడం, శుద్ధి చేసిన నీటిని మానవేతర అవసరాలకు వినియోగించవచ్చు. అంతేకాకుండా భూగర్భ జలాలు కలుషితం కాకుండా.. పర్యావరణం, ప్రజారోగ్యం పై ఎలాంటి దుష్ఫలితాలు ఉండవు. ఇవి పూర్తయి అందుబాటులోకి వస్తే రోజూ ఉత్పత్తయ్యే మురుగును 100 శాతం శుద్ధి చేసే తొలి నగరంగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ ఖ్యాతికెక్కుతుంది. ఈ 31 ఎస్‌టిపిలు అందుబాటులోకి వస్తే నగరంలో మురుగు సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వీటి ద్వారా రోజూ 1259.50 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేయవచ్చు. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్‌టిపిల నిర్మాణం జరుగుతుంది. జలమండలి ఎస్‌టిపి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న వాటిల్లో ఇప్పటికే 11 ఎస్‌టిపిలు(దుర్గం చెరువు 7 ఎంఎల్‌డి, కోకాపేట15 ఎంఎల్‌డి, మిరాలం 141.5 ఎంఎల్‌డి, పెద్ద చెరువు 17.5 ఎంఎల్‌డి, నల్లచెరువు 86.5 ఎంఎల్‌డి, నాగోల్ 320ఎంఎల్‌డి, మియాపూర్ పటేల్ చెరువు7ఎంఎల్‌డి, సఫిల్‌గూడ 5.5 ఎంఎల్‌డి, ఖాజాకుంట 20ఎంఎల్‌డి, ఫతేనగర్ 133ఎంఎల్‌డి, వెన్నెలగడ్డ 10ఎంఎల్‌డి,) ప్రారంభమయ్యాయి. మరో 6 ఎస్‌టిపిలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో శివాలయనగర్14 ఎంఎల్‌డి, నల్లగండ్ల 7ఎంఎల్‌డి, ముల్లకతువ చెరువు 25ఎంఎల్‌డి, అత్తాపూర్ 164ఎంఎల్‌డి, అంబర్‌పేట్212.50 ఎంఎల్‌డి, పాలపిట్ట పార్క్ 7ఎంఎల్‌డి, ఎస్‌టిపిలున్నాయి. మిగిలిన 3 ఎస్‌టిపిలను రైన్బో విస్టా 43.5 ఎంఎల్‌డి, రామచెరువు 30 ఎంఎల్‌డి, అత్తాపూర్వార్ 240ఎంఎల్‌డి, ఎస్‌టిపిలను జూన్ 2025 నాటికి నిర్మాణం పూర్తి చేస్తారు. సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీ : అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్‌టిపిల నిర్మాణం జరుగుతోంది. మెట్రో నగరాల్లో స్థలాభావం ఉంటుంది కాబట్టి ఎస్బీఆర్ టెక్నాలజీతో నిర్మాణం అనువుగా ఉంటుంది. వీటి వల్ల ఒకే ఛాంబర్లో ఐదు స్టేజీల మురుగునీటి శుద్ధి ప్రక్రియ జరిగి తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ నీటిని శుద్ధి చేయవచ్చు.

# విద్యుత్ డిమాండ్‌పై కార్యాచరణ

## ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త :** భవిష్యత్ విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టుగా కార్యాచరణను రూపొందించాలని ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ మేరకు హైదరాబాద్ విద్యుత్ సౌధలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అందుకు తగినట్లుగా రాబోయే ఐదు సంవత్సరాల వరకు పెరిగే డిమాండ్‌ను అంచనా వేయాలన్నారు. అంతేకాకుండా ఆమేరకు పెరిగే కరెంట్‌ను సమర్థవంతంగా సరఫరా చేసేందుకు వీలుగా నెట్వర్క్‌ను బలోపేతం చేయాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో అత్యధిక డిమాండ్ 16877 మెగావాట్లకు చేరుకుంటుందని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనా వేసిందని తెలిపారు, కానీ వాస్తవంగా గరిష్ట డిమాండ్ 17162 మెగా వాట్లుగా అంచనాలకు మించి నమోదయ్యిందని తెలిపారు. అలాగే 2026 లో గరిష్ట డిమాండ్ 18138 మెగా వాట్లకు పెరుగుతుందని అంచనా వేసిందని వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామిక, ఇతర రంగాల అభివృద్ధి నేపథ్యంలో గరిష్ట డిమాండ్ 19000 19500 మెగావాట్లకు మించే అవకాశం ఉన్నందున అధికారులు దానికి తగినవిధంగా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు సైతం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు సమర్థవంతమైన ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దక్షి ణ తెలంగాణ విద్యుత్‌పంపిణి సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను తీర్చకుంటే ఉద్యమం ఉధృతం

## కార్యాచరణ ప్రకటించిన పెన్షనర్ల జెఎసి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరాల కావస్తున్న కూడా తమకు సంబంధించిన పెండింగ్ సమస్యలను నేటికీ పరిష్కరించక పోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్స్ ఐక్య కార్యాచరణ సమితి ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్స్ ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన సదస్సు జరిగింది. సదస్సులో అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్న అనంతరం ప్రభుత్వంపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. 15న రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాల వద్ద భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శ నలు చేయాలని, అదే విధంగా జూన్ 9న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేపట్టారు నిర్ణయించారు. ప్రభుత్వం గనుక స్పందించకపోతే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో పని వేలల్లో మాత్రమే పని చేయడం, ప్రభుత్వ కార్యాలయం నుండి మానవహారాలు, సాంఘిక భోజనాలు చేయడం, పెండౌన్, సామూహిక సెలవులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కనిపిస్తుంది విస్తృత విశాల ఉద్యమాన్ని నిర్మించడానికి వెనుకాడే ప్రసక్తి లేదని, ప్రత్యక్ష కార్యచరణ ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ సమాజం ఎల్లకాలం అణిచివేతను, సాచివేతను, అలచాట్లను, అవమా నాన్ని పరిచిన చరిత్ర లేదని చైర్మన్ జగదీశ్వర్ అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారం అవుతాయని భావించామని, కాని అవి అపరిష్కృతంగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న ఉద్యోగసంఘాల ప్రతినిధులు డిమాండ్లను ఆమోదించారు. యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేయాలని, 5 డిఎలను వెంటనే విడుదల చేయాలి, ఉద్యోగుల (ఈహెచ్ఎస్) ఆరోగ్యం రక్షణ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలుచేయాలి, సిపియస్ ను రద్దు చేయాలి, వేతన సవరణ కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకుని 51శాతం ఫిట్‌మెంట్ తో అమలు చేయాలి, స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులు సృష్టించి 317 జిఓ ను అమలు చేయాలి, అన్ని ప్రభుత్వ శాఖలలో పదోన్నతుల కమిటీలను సకాలంలో ఏర్పాటు చేసి పదోన్న తులను ఇవ్వాలి, ఎన్నికల సమయంలో నిర్వహించిన బదలీ చేసిన ఉద్యోగులను తిరిగి వారి పూర్వ స్థానాలకు చేర్చాలి, 2025 సంవత్సరానికి సాధారణ బదలీలు మే, జూన్ లోనే చేయాలి అని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సదస్సులో సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి పి దామోదర్ రెడ్డి, కో చైర్మన్లు చావా రవి, రవీందర్ రెడ్డి, జి సదానందం గౌడ్, దాస్య నాయక్, తిరుపతి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లింగారెడ్డి, వైస్ చైర్మన్లు ఎస్‌ఏ హుసేని (ముజీబ్), చంద్రమోహన్, అంజిరెడ్డి, శ్రీధర్, నరహరి, చంద్రశేఖర్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, తిప్పర్తి యాదయ్య, దామోదర్ రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్ల జెఏసి సమావేశంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల ముఖ్యనాయకులు

# కేంద్రం నిధులిచ్చినా మొండిచేయి ఆరోపణలు..

# కెసిఆర్, రేవంత్‌లకు అలవాటుగా మారింది

## మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త :** కేంద్రానికి ఎన్నిసార్లు నిధులు కావాలని విజ్ఞప్తులు చేసినా కేంద్రం మొండిచేయి చూపుతుందని ఆరోపించడం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కోసం లక్షల కోట్ల రూపాయలు తెలంగాణకు మంజూరు చేసిందన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించిన చర్లపల్లి రైల్వే టర్మినల్ కోసం గతంలో మాజీ సిఎం కెసిఆర్‌ను భూమి కేటాయించాలని నేను పలుమార్లు కోరడం జరిగింది. అయినా భూములు ఇవ్వలేదన్నారు. అదే రైల్వే భూమిలో నిర్మాణం పూర్తయి ప్రజలకు అంకితమయిన తర్వాత కూడా ఈ నాలుగు నెలల కాలంలో అదనంగా కొత్తగా ఒక్క వీధిలైట్ కూడా వేయలేదని అన్నారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ.600 కోట్లు కేటాయించినా, అక్కడ స్తంభాలు మార్చడానికి, పైపులైన్లు మార్చడానికి గత బిఆర్ఎస్ సర్కారు ఆరు సంవత్సరాలు జాప్యం చేసిందన్నారు. కేంద్ర పథకాలు, ప్రాజెక్టుల అమలుకు సహకరించకుండా పనిచేయడం స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయి. కేంద్రం నిధులు ఇస్తుంటే కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడంలో విఫలమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రభుత్వ పథకాల అమలుకు, వివిధ ప్రాజెక్టులకు సహాయనిరాకరణ చేస్తూ, అభివృద్ధి అడ్డంకిగా మారుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.



# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వరా?

## బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తారు..

## మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 4:** కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వారా అని ప్రశ్నించారు. విద్యార్థుల చదువును, వారి జీవితాలను కాంగ్రెస్ సర్కార్ ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిగ్రీ కాలేజీలకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా కేసీఆర్ అమలు చేసి గొప్ప మనసు చాటుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయంలో కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆపలేదని ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించరా?. కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి, విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వారి చదువును, జీవితాలను ప్రశ్నార్థకం చేస్తున్నదన్నారు. డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచడంలో పడింది. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు.

సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీసెట్, లా సెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతగాని తనమే. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళాశాల యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికే సెలవులు ప్రకటించారు. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టనట్లు సీఎం, మంత్రులు వ్యవహారిస్తుండడం సిగ్గుచేటు అని తప్పుపట్టారు. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దివంగత సీఎం వైఎస్ ప్రారంభించిన పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా కేసీఆర్‌అ మలు చేశారు. గొప్ప మనసు చాటుకున్నారు.

కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆపలేదని తెలిపారు. ప్రతి ఏటా సగటున రూ. రెండు వేల కోట్లు, తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో మొత్తం రూ.19 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 17 నెలల్లో 17 పైసలు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విడుదల చేయలేదు.

ఈ ప్రభుత్వ ప్రాధాన్యాల్లో విద్య అనేది మిథ్య అని స్పష్టమవుతున్నదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఇంకా మెరుగైన రీతిలో కొనసాగిస్తామని మేనిఫెస్టోలో చెప్పి, పథకాన్ని మరుగునపడేలా చేశారని ఆరోపించారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని మొన్న నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు గాలి మాటలే అయ్యాయి. రెండు నెలల్లో మొత్తం బకాయిలు క్లియర్ చేస్తామని, కళాశాల యాజమాన్యాలకు ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క ఇచ్చిన హామీ నీటి మూటలే అయ్యాయి. మాటమీద నిలబడేది లేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చేది లేదు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరిదీ అదే దారిఅని దుయ్యబట్టారు.

# 'లోర్వెన్ ఎఐ' స్టూడియో లాంచ్



'మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో దిల్ రాజు 'లోర్వెన్ ఎఐ' స్టూడియోని లాంచ్ చేయడం అభినందనీయం. 'లోర్వెన్ ఎఐ' స్టూడియో ఎంటర్‌టైన్‌మెంట్ వరల్డ్ ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను అన్నారు. తెలంగాణ ఐటీ మినిస్టర్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు 'లోర్వెన్ ఎఐ' స్టూడియోని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈ ఈవెంట్ కి తెలంగాణ ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమకు చెందిన అతిరథమహారథులు హాజరైన ఈ వేడుకు చాలా గ్రాండ్ గా జరిగింది.

'లోర్వెన్ ఎఐ' స్టూడియో లాంచ్ ఈవెంట్‌లో తెలంగాణ ఐటీ మినిస్ట శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నా మిత్రుడు దిల్ రాజు మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో ఈరోజు 'లోర్వెన్ ఎఐ' స్టూడియోని లాంచ్ చేస్తున్న సందర్భంలో వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. క్వాంటం నెక్స్ట్ లెవెల్ ఆఫ్ టెక్నాలజీ. వారు 'లోర్వెన్ ఎఐ' స్టూడియోలో భాగస్వామ్యం కావడం అభినందనీయం. టెక్నాలజీతో కొత్త అవకాశాలు తెరపైకి వస్తాయి. కొత్త కొత్త ఉద్యోగాలు వస్తాయి. దిల్ రాజు లాంటి కింగ్ ఆఫ్ మూవీ ప్రొడక్షన్ ప్రొడ్యూసర్ ఎఐలోకి రావడం శుభ పరిణామం. ఇది అద్భుతమైనటువంటి విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత దిల్ రాజ్ మాట్లాడుతూ, ఎఐ గురించి గత రెండేళ్లుగా డిస్కషన్ స్టార్ట్ చేశాం. మా కంపెనీ నుంచి స్టార్ట్ అయిన టీం, క్వాంటంతో కలసి సినిమా గురించి డెవలప్ చేయాలని నిర్ణయించుకున్నాం. 360 డిగ్రీస్ సినిమాని ఎలా చేయొచ్చు అనేది క్రియేటివ్‌గా డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ ఐడియా నుంచి స్క్రిప్ట్ ఫైనల్ అయ్యేవరకు ఒక స్టేజ్. న్యూ కమ్మర్స్‌కి ఇది చాలా యూజ్ ఫుల్‌గా ఉంటుందని డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ అయిపోయిన తర్వాత మేజర్‌గా ప్రీ ప్రొడక్షన్ గురించి ఎంత టెన్షన్ పడుతున్నామో సినిమా వాళ్లకి తెలుసు. సెకండ్ స్టేజ్ ప్రీ ప్రొడక్షన్. తర్వాత షూటింగ్ ప్రాసెస్, పోస్ట్ ప్రొడక్షన్. తర్వాత ప్రమోషన్స్. ఇలా స్టెప్ బై స్టెప్‌గా డెవలప్ డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ అయిపోయిన తర్వాత చేసే ప్రీ ప్రొడక్షన్‌ని ఎఐలో ఎలా చేయొచ్చు అనేది చేయడం జరిగింది. అది చాలా మిరాకిల్‌గా అనిపిస్తుంది. చాలామంది డైరెక్టర్స్‌కి ప్రొడ్యూసర్స్‌కి దీని గురించి చూపించడం జరిగింది. పోస్ట్ ప్రొడక్షన్లో డైరెక్టర్ ఏది అనుకుని సినిమాని తీశాడు ఫైనల్ కట్ సినిమా చూడొచ్చు. 'లోర్వెన్ ఎఐ' అనేది ఎమోషన్ లేని ఒక ఫస్ట్ ఎడిగా భావించవచ్చు. ఇది డైరెక్టర్స్‌కి క్రియేటివ్ సైట్ చాలా హెల్ప్‌ఫుల్‌గా ఉంటుంది. మా సంస్థలో రూపొందుతున్న విజయ్ దేవరకొండతో రౌడీ జనార్ధన సినిమా తీస్తున్న డైరెక్టర్ రవికిరణ్ ఇందులో వర్క్ చేస్తు న్నాడు. అలాగే ఒక విఎఫ్ఎక్స్ సినిమాచేయబోతున్నాం. దాని వర్క్‌కూడా ఇందులోనే జరుగుతుంది. అలాగే ఒక స్క్రిప్ట్ ని కూడా ఇందులోనే డెవలప్ చేస్తున్నాం. మా కంపెనీ కాకుండా మిగతా ప్రొడ్యూసర్స్ ప్రొడక్షన్ హౌసెస్ 'లోర్వెన్ ఎఐ' కావాలనుకుంటే సంప్రదించొచ్చు. అందరికీ థాంక్యు వెరీ మచ్ అన్నారు.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ దిల్ రాజు పాతికేళ్లుగా నాకు తెలుసు. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలోకి ఏఐ ని ప్రవేశ పెట్టడంలో ముందడుగు వేశారు. సినిమా ఇండస్ట్రీకి ఎఐ ఒక కోలాబరేటరీ అని భావిస్తున్నాను. తన ప్రతిష్టాత్మకమైన కంపెనీని లోగోని లాంచ్ చేసిన అవకాశం ఇచ్చిన దిల్ రాజుకి ధన్యవాదాలు. సినిమా రషెస్ చూపించి రిజల్ట్ ఏమిటని ఎఐని అడగాలని వుంది అన్నారు. వైఘా దిల్‌రాజు మాట్లాడుతూ, ఇది డ్రీమ్ కం ట్రూ మూమెంట్. మా ఇష్ట దైవం లార్డ్ వెంకటేశ్వర స్వామి పేరుతో ఈ కంపెనీకి 'లోర్వెన్ ఎఐ' అనిపెట్టడం జరిగింది. 'లోర్వెన్ ఎఐ' ఫ్యూచర్‌గా భావిస్తున్నాము. థాంక్యూ సో మచ్ క్వాంటం గ్లోబల్ ఎఐ. 'లోర్వెన్ ఎఐ' ఆలోచన మా హస్బెండ్ దిల్ రాజుది. ఆయన విజన్ మహా అద్భుతం అన్నారు.

# 'సింగిల్' నాకు చాలా స్పెషల్ మూవీ: ఇవానా



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'సింగిల్'తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతాఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు 'సింగిల్' మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఇవానా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

డైరెక్టర్ కార్తీక్ ఒకరోజు కాల్ చేసి ఈ సినిమా గురించి చెప్పారు. కథ విన్నాను. చాలా నచ్చింది. శ్రీ విష్ణు. వెన్నెల కిషోర్, కేతిక ఇలా చాలా అద్భుతమైనటువంటి నటులు ఉన్నారు. గీత ఆర్ట్స్ లాంటి గొప్ప సంస్థ ఉంది. నేను తెలుగులోకి రావడానికి ఇదే యాప్ట్ అనిపించి చేశాను.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఇందులో హరిణి అనే పాత్రలో కనిపిస్తాను. నాది చాలా జోవియల్ అండ్ ప్లజెంట్ క్యారెక్టర్. హరిణి డాన్సర్. తన క్యారెక్టర్‌లో చాలా ఎమోషన్ ఉంటుంది. ఫ్యామిలీ అటాచ్మెంట్ ఉంటుంది. తాను ఎవరినైనా ఇష్టపడితే వాళ్లకోసం ఏదైనా చేయడానికి సిద్ధపడుతుంది. ఈ క్యారెక్టర్‌ని ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశాను.

**ఇది ఎలాంటి సినిమా?**

ఇది చాలా ఫన్ మూవీ, ఫ్యామిలీ అందరితో కలిసి థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేయొచ్చు. లాఫ్ రైడ్ లా ఉంటుంది. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. కచ్చితంగా చాలా మంచి స్టార్ట్ అవుతుందని భావిస్తున్నాను. ఈ సినిమా నా కెరియర్‌లో చాలా స్పెషల్ ప్లేస్ ఉంటుంది. నాకు డాన్స్ అంటే చాలా ఇష్టం. నా క్యారెక్టర్ డాన్సర్ అని తెలిసినప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్టు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ విన్న వెంటనే నాకు చాలా ఎక్సైటింగ్ అనిపించింది. ఆ ఎక్సైట్ మెంట్ ఆడియన్స్‌లో కూడా ఉంటుందని నా నమ్మకం.

**శ్రీవిష్ణుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

శ్రీవిష్ణు చాలా కూల్ పర్సన్. ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. కాస్త ఇంట్రోవర్ట్ అనిపిస్తారు. కానీ కిషోర్‌తో కలిసినప్పుడు మాత్రం చాలా హిలేరియస్‌గా ఉంటారు. శ్రీవిష్ణు నాకు డైలాగ్స్ రాసి ఇవ్వడం వెరీ మెమరీబల్ ఎక్స్పీరియన్స్. అలాగే కేతిక శర్మతో కూడా వర్క్ చేయడం వెరీ ఫన్ ఎక్స్పీరియన్స్.

**డైరెక్టర్ కార్తీక్ గురించి?**

కార్తీక్ తమిళ్ పర్సన్. ఆయనతో నేను తమిళ్‌నే మాట్లాడేదాన్ని. ఆయన చాలా క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్.

**సినిమా మ్యూజిక్ గురించి?**

సినిమాలో చాలా బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు చాలా మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. మిగిలిన పాటలు కూడా చాలాబ్యూటిఫుల్ గా ఉండబోతున్నాయి.

# విశ్వంభరలో 'అవని'గా త్రిష

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన పోస్టర్లు, విజువల్ వండర్ టీజర్, ఆధ్యాత్మికంగా నిండిన ఫస్ట్ సింగిల్‌రామరామతో భారీ అంచనాలను పెంచింది. యువి క్రియేషన్స్ విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్ పాత్ర పోషిస్తున్నారు.



త్రిషకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, విశ్వంభరలోని ఆమె పాత్ర అవనిగా పరిచయం చేశారు. రాజసం ఉట్టిపడే చీరకట్టులో మెరిసిపోతు కనిపించారు త్రిష. ఈ పోస్టర్‌కి ట్రమండస్ రెస్పాన్స్ వస్తోంది. వశిష్ట విజన్, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న విశ్వంభర పురాణ గాథలను మోడరన్ సినిమాతో బ్లెండ్ చేస్తోంది. హై క్వాలిటీ విఎఫ్ఎక్స్ భారీ సిజిఐస్ బడ్జెట్, అద్భుతమైన కథ ప్రేక్షకులకు విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. ఈ చిత్రంలో ఆశికా రంగనాథ్ మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డీవోపీ చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిషకృష్ణన్, ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్. సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, బ్యానర్: యువి క్రియేషన్స్, సంగీతం: ఎంఎం కీరవాణి, డిఓపి: చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'శుభమ్' ప్రమోషనల్ సాంగ్ విడుదల



ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలి చిత్రం 'శుభమ్'. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన 'శుభమ్' ట్రైలర్‌కు విశేషమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మొదటి సింగిల్ 'జన్మ జన్మల బంధమ్'ను విడుదల చేశారు. ఇది ప్రమోషనల్ వైబ్ కోసం రూపొందించిన ఓ ఎనర్జిటిక్ రీమిక్స్ పాట. నిర్మాతతో పాటు ప్రధాన తారాగణం ఈ ప్రమో షనల్ సాంగ్‌లో కనిపిస్తారు. ఈ సాంగ్‌లో సమంత అందరి దృష్టిని ఆకర్షించేలా ఉన్నారు. టీం అంతా కూడా ఫుల్ వైబ్‌లో ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఈ ప్రమోషనల్ సాంగ్ బీట్ చాలా హుషారుగా ఉంది. నవ్వు, భయం ఇలా అన్ని రకాల ఎమోషన్స్‌ను 'శుభమ్'లో పొందు పర్చారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంఠం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ వంటి వారు నటించారు. మే 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోన్న 'శుభమ్' ఈ వేసవికి ప్రేక్షకులను పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం కానుంది.

# 'పాంచ్ మినార్స్' నుంచి సాంగ్ రిలీజ్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్స్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్ పై మాధవి, ఎమ్ఎస్ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ ఫస్ట్ సాంగ్, టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ జాను మేరి జాను సాంగ్‌ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్ ని క్యాచి ట్యూన్ గా కంపోజ్ చేశారు. వినాయక్ ఈ పాటని ఎనర్జిటిక్‌గా పాడారు. శ్రీహర్ష ఈమని రాసిన లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సాంగ్ లో రాజ్ తరుణ్, రాశి సింగ్ కెమిస్ట్రీ ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ సాంగ్ ఇన్సంట్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఆదిత్య జవ్వాది డీవోపీ కాగా ప్రవీణ్ పూడి ఎడిటర్. 'బేబీ' సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్.

నటీనటులు: రాజ్ తరుణ్, రాశి సింగ్, అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ, సుదర్శన్, కృష్ణ తేజ, నంద గోపాల్, ఎడ్విన్ లక్ష్మి మీసాల, జీవా, అజీజ్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: బ్యానర్: కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి, సమర్పణ: గోవింద రాజు, రచన, దర్శకత్వం: రామ్ కడుముల, నిర్మాతలు: మాధవి, ఎమ్ఎస్ఎమ్ రెడ్డి, సంగీతం: శేఖర్ చంద్ర, డీవోపీ: ఆదిత్య జవ్వాది, ఎడిటర్: ప్రవీణ్ పూడి, ఆర్ట్ డైరెక్టర్: 'బేబీ' సురేష్ భీమగాని, డైలాగ్స్: గొరిజాల సుధాకర్, కోడైరెక్టర్స్: పుల్లారావు కొప్పినీడి, టి రాజా రమేష్, పీఆర్వో: వంశీశేఖర్.



# మే 16న రిలీజ్ కానున్న '23'

మల్లేశం, 8 ఎ.ఎమ్. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ '23'తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. మే 16న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల విడుదలైన టీజర్ సెన్సేషనల్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. కోసి కోయ్యంగానే సాంగ్ వైరల్ అయి సినిమాపై ఎక్స్పెక్టేషన్‌ని పెంచింది. ఈ చిత్రానికి మార్క్‌కె రాబిన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అనిల్ ఆలయం ఎడిటర్, లక్ష్మణ్ ఏలే ఆర్ట్ డైరెక్టర్.




తారాగణం: తేజ, తన్మయి, ఝాన్సీ, పావోన్ రమేష్, తాగుబోతు రమేష్, ప్రణీత్

సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: రాజ్‌ఆర్, బ్యానర్: స్టూడియో 99, విడుదల: స్పిరిట్ మీడియా, సినిమాటోగ్రఫీ: సన్నీ కూరపాటి, సంగీతం: మార్క్ కె రాబిన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వెంకట్ సిద్దారెడ్డి, ప్రొడక్షన్ డిజైన్: లక్ష్మణ్ ఏలే, ఆర్ట్ డైరెక్షన్: విష్ణువర్ధన్ పుల్లా, కాస్టింగ్ డైరెక్షన్: మహేష్ గంగిమల్ల, డైలాగ్స్: ఇండస్ మార్టిన్, కాస్ట్యూమ్ డిజైన్: శ్రీపాల్ మాచర్ల, సాహిత్యం: చంద్రబోస్, రెహమాన్, సింధు మార్టి.

# వరల్డ్స్ బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన అభిషేక్ అగర్వాల్, విక్రమ్ రెడ్డి

ప్రపంచంలోనే బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్‌తో నాగపూర్‌లో మొదటిసారిగా నిర్మించబోయే ఈ సినిమా థియేటర్ భారతీయ సాంకేతిక రంగానికి ఒక మార్గదర్శకంగా నిలవనుంది. ఎంటర్ టైన్మెంట్‌లో మోడరన్ ఇండియాకి ఇది ఒక గర్వకారణంగా మారబోతోంది. వరల్డ్స్ బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్ నిర్మించేందుకు అవకాశం దక్కడం నాకు గర్వకారణం. ఇండియన్ ఎంటర్ టైన్మెంట్ ప్రపంచ స్థాయిలోకి తీసుకెళ్లాలని ప్రధాని లక్ష్యం. అదే ప్రేరణగా ఈ ప్రయత్నం మొదలైంది. మా విజన్‌ని అర్థం చేసుకుని ఈ కలను నిజం చేసేందుకు మమ్మల్ని నమ్మిన ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు, అని అభిషేక్ అగర్వాల్ అన్నారు.

"సినిమాను మరింత గొప్పగా మార్చడమే మా గీజు క్రియేషన్స్ లక్ష్యం. గొప్ప సినిమాలు తీయడమే కాదు, అద్భుతమైన థియేటర్లు కూడా నిర్మించడమే మా ధ్యేయం. ప్రపంచపు అతిపెద్ద స్క్రీన్‌ని నాగపూర్‌లో నిర్మించబోతున్నాము. మా పరిశ్రమ సామర్థ్యాలపై నమ్మకం ఉంచిన ప్రధాని మోదీకి మా కృతజ్ఞతల్లు అని విక్రమ్ రెడ్డి అన్నారు.



# జూలై 4న రానున్న 'తమ్ముడు'

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ రోజు దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టిన రోజు సందర్భంగా "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఓ స్పెషల్ వీడియో క్రియేటివ్‌గా, ఎంటర్ టైనింగ్‌గా ఉండి ఆకట్టుకుంటోంది.

'తమ్ముడు' మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ డిఫరెంట్‌గా ప్లాన్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో నటించిన వివిధ భాషలకు చెందిన యాక్టర్స్ స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, బేబి శ్రీరామ్ దీత్య ఒక్కొక్కరుగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీళ్ల తనకు బర్త్ డే విషెస్ చెప్పేందుకు వచ్చారని శ్రీరామ్ వేణు అనుకోగా...వాళ్లు మాత్రం 'తమ్ముడు' సినిమా రిలీజ్ ఎప్పుడు?, ప్రమోషన్ ఎప్పుడు బిగిన్ చేస్తారు? అని అడుగుతారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న లయ. తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదు, రిలీజ్ డేట్ చెప్పడం లేదు అని అడుగుతుంది. చివరలో బేబి శ్రీరామ్ దీత్య కూడా నేను థర్డ్‌క్లాస్‌లో ఉన్నప్పుడు మూవీ స్టార్ట్ చేశారు, ఇప్పుడు నేను ఫిఫ్త్ క్లాస్ చదువుతున్నా, మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడు? అని అడుగుతుంది. దీంతో డైరెక్టర్ శ్రీరామ్ వేణు వాళ్లకు ఏం చెప్పాలో తెలియక మీకు ఇన్ఫామ్ చేస్తా నంటూ పంపిస్తారు. చివరలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ శ్రీరామ్ వేణు బర్త్ డే కేక్ కట్ చేయడంతో పాటు జూలై 4న 'తమ్ముడు' మూవీ రిలీజ్ అంటూ ప్రకటిస్తారు. మంచి ఫన్ తో డిజైన్ చేసిన ఈ వీడియో క్రియేటివ్‌గా ఉండి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా.. దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్ లో 'తమ్ముడు' సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్పీరియన్స్‌ను "తమ్ముడు" సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు.





# దుస్తుల శుభ్రతలో మెళకువలు

బ్రాండెడ్ దుస్తులకు ప్రత్యేకంగా ట్యాగ్ ఉంటుంది. అందులో వాటిని శుభ్రపరిచే విధానం నుంచి ఆరబెట్టడం , ఇస్త్రీ తదితర విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ పొందుపరచి ఉంటాయి. వాటిని పాటిస్తే ఎక్కువకాలం ఆ వస్త్రం మన్నుతుంది. ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ చేసిన దుస్తులైతే నాణ్యత తగ్గకుండా జాగ్రత్తపడితే మరిన్ని రోజులు ఆకర్షణగా కనిపిస్తాయి. చిన్న మరక పడినా ఘాటైన రసాయనాలున్న లిక్విడ్స్ తో మొత్తం డ్రస్‌ను శుభ్రపరిస్తే కాలక్రమేణా అది కళను కోల్పోతుంది. కొన్నిరకాల వస్త్రాలైతే త్వరగా చిరిగిపోయే ప్రమాదమూ ఉంది. దీనికి బదులుగా మరకలు పడిన ప్రాంతంలో మాత్రం సున్నితమైన డిటర్జెంట్ లేదా సహజమైన స్టెయిన్ రిమూవర్‌ని ఉపయోగించి శుభ్రపరచి ఆరనివ్వాలి. ఆ తర్వాత వస్త్రం మొత్తాన్ని సాధారణంగా ఉతికితే సరిపోతుంది.

దుస్తులను చల్లనినీటిలో శుభ్రపరచాలి. ముదురు వర్ణంలో ఉన్నవాటిని మొదటిసారి ఉతికే ముందు అరబకెట్ నీళ్లలో రెండుచెంచాల కల్లుప్పు వేసి అయిదు నిమిషాలపాటు నాననివ్వాలి.



దాంతో రంగు దిగకుండా ఉంటుంది. ఆ తర్వాత తేలికపాటి డిటర్జెంట్‌తో శుభ్రపరిచి ఆరనిస్తే చాలు. కొన్ని డ్రెస్‌లకు అదనంగా బొత్తాలుంచిన చిన్న కవర్ అటాచ్ చేసి ఉంటుంది. బయటపడేయ కుండా దాన్ని భద్రపరచాలి. బటన్ ఊడినప్పుడు ఆ డ్రెస్‌ను పక్కన పడేయకుండా, ఆ చోట కొత్తదాన్ని కుట్టుకోవాలి. చిన్నగా కుట్టు ఊడినప్పుడు లేదా మరేదైనా మరమ్మతు ఉంటే నేర్చుకుని బాగు చేసుకోవాలి. ఇస్త్రీకి ముందుగా ఆ వస్త్రానికి తగ్గ వేడిని చెక్ చేయాలి. అలాగే అలమరలో కుక్కేయకుండా మడిచి వరసగా సర్దడం లేదా హ్యాంగర్లకు వేయడం అలవరుచుకుంటే దుస్తులు ఎక్కువ కాలం మన్నుతాయి. అలమరలలో దుస్తుల స్థానాన్ని అప్పుడప్పుడు మార్చుతూ ఉండాలి. లేదంటే కంటికి కనిపించేవాటిని మాత్రమే ధరిస్తాం. మిగతావన్నీ అడుగుకు వెళుతుంటాయి. నెలకొకసారి లేదా సీజన్ మారినప్పుడల్లా దుస్తులను బయటకు తీసి వినియోగించేవీ లేదా అనవసరమైన వాటిని విడదీసి తిరిగి సర్దాలి. కొన్నింటిని రీసైకిల్ చేయొచ్చు. అలాగే వాడనివాటినివిరాళంగా ఎన్జీవోలకు అందించడం అలవరచుకోవాలి.

# సిజేరియన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు

సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! అయితే కొత్తగా తల్లైన వారికి రోజులో చాలా సమయం పాపాయితోనే సరిపోతుంది. వారికి పాల్విడం, డైపర్లు/దుస్తులు మార్చడం, వారిని నిద్రపుచ్చడం, ఇలా వారు నిద్రపోయినప్పుడు ఇంటిపని ఏదైనా ఉంటే చేసుకోవడం.. ఇలా ఈ పనులతోనే రోజంతా బిజీబిజీగా గడిచిపోతుంది. ఇక నిద్రపోవడానికి సమయమెక్కడిది? అని చాలామంది తల్లులు ఆందోళన చెందుతుంటారు. దీంతో వారిలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఇటు బాలింతలకు, అటు శిశువుకు.. ఇద్దరికీ మంచిది కాదు. కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుం నొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడచ్చట!

**పాలిస్తే కోలుకుంటారు...** పాలిచ్చే ప్రక్రియ కొత్తగా తల్లైన మహిళలకు ఎంతో ప్రయోజనకరం అంటున్నారునిపుణులు. ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది.

అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడచ్చుట! ఇక ఈ క్రమంలో మీకు, మీ చిన్నారికి సౌకర్యవంతంగా ఉండడం కోసం నిపుణుల సలహా మేరకు ఫీడింగ్ పిల్లోను కూడా వాడచ్చట!

**పోషకాహారం కావాల్సిందే...** సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు. అది తాగకూడదు. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పథ్యాలు అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం

ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం.

ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయుల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

# సోంప్ షర్బత్

ఇది వేసవిలో చల్లని పానీయంగా చాలా మందికి ఇష్టమైనది. సోంపు గింజలను నీటిలో నానబెట్టి, ఆ నీటిని షుగర్ లేదా తేనెతో కలిపి షర్బత్ తయారు చేస్తారు. ఇది జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. అంతేగాక శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది.



ఒక గ్లాసు నీటిలో రెండు టేబుల్ స్పూన్ సోంపు గింజలను వేసి రాత్రంతా నానబెట్టాలి. నానిన సోంపు గింజలను నీటిని వడకట్టి గింజలను పక్కన పెట్టాలి. వడకట్టిన సోంపు నీటిలో రుచికి తగినంత షుగర్ లేదా తేనె కలపాలి. సోంపు షర్బత్ చల్లగా తాగడానికి ఐస్ వేసుకోవచ్చు. లేదా ఫ్రిజ్‌లో పెట్టి అయినా తాగవచ్చు. జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. వేసవిలో డీహైడ్రేషన్ నివారించడానికి సహాయపడుతుంది. వేసవి ఎండ నుంచి ఉపశమనం పొందడానికి చల్లని రుచికరమైన జ్యూస్ తీసుకోవాలనిపిస్తే సోంపు షర్బత్ తీసుకోవచ్చు.

## ఆధ్యాత్మికం

# పాంచజన్యం

దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధ్యేయంగా తన భక్తులని కాపాడే భగవానుడు శ్రీకృష్ణభగవానుడు ఉపయోగించే శంఖం పేరు పాంచజన్యం. మహాభారత యుద్ధంలో ఈ శంఖం పాండవులకు విజయాన్ని తెచ్చి పెట్టంది. కౌరవులకు ఘోర పరాజయం చవి చూసాయి. పాంచజన్యం అనే శంఖం పూరిస్తేచాలు ముల్లోకాలు దద్దరిల్లుతాయి. ఈ పాంచజన్యం శంఖం శ్రీ కృష్ణుడికి ఎలా లభించిందో మనం తెలుసుకుందాం. తమ విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత బలరామకృష్ణులు తమ గురువు శాందీపని మహాముని వద్దకు వెళ్లారు. తమకి విద్యాబోధన గావించిన శాందీపని మునికి గురుదక్షిణ ఇవ్వాలనుకున్నారు. అది గ్రహించిన శాందీపని మునికి శ్రీకృష్ణుడు సాక్షాత్తు దేవ దేవుడు అని కూడా తెలుసు. అందుకే ఈ కోరిక కోరాడు. చాలకాలం క్రితం సముద్రంలో తన పుత్రుడుని తిరిగి తీసుకు రమ్మని కోరాడు గురదక్షిణగా, అప్పుడు శ్రీ కృష్ణ, బలరాములు నేరుగా సముద్రుడి వద్దకు వెళ్లి ఈ విషయం వివరాంచారు. కొంత కాలం క్రితం మా గురుపుత్రుడు ఈ సముద్రంలో పడి మరణించాడు అతన్ని వెంటనే వెనక్కి తీసుకురా! అని అడిగారు. దానికి బదులుగా సముద్రుడు మీ గురుపుత్రున్ని నేను తీసుకుపోలేదు. పంచజునుడు అనే రాక్షసుడు ఆ పిల్లవాడిని పట్టుకెళ్లాడు. వాడు శంఖం రూపంలో సముద్రం నీటి అడుగున ఉండవచ్చును. అని సమాధానం ఇచ్చాడు. శ్రీకృష్ణుడు వెంటనే సముద్రంలోకి వెళ్లి అక్కడ దాగున్న పంచజునుడు అనే రాక్షసున్ని పట్టుకున్నాడు. వాడి కడుపులో గురుపుత్రుడు కనిపించలేదు. అప్పుడు రాక్షసుడి శరీరం నుండి పుట్టిన 'పాంచజన్యం' అనే శంఖాన్ని తీసుకుని యమపురికి చేరుకున్నారు. అక్కడ ఈ శంఖం శ్రీ కృష్ణుడు పూరించగా ఆ శబ్దానికి యమలోకం తలకిందులైంది. అది విని యమధర్మరాజు వెంటనే బయటకు వచ్చి శ్రీ కృష్ణుడికి అభివాదము చేసి, 'స్వామీ ఆజ్ఞపించండి' అని అడిగాడు.

# సమ్మర్‌లో సన్‌స్క్రీన్

సన్‌స్క్రీన్ లోషన్ వాడడం సర్వసాధారణం. ప్రధానంగా రెండు రకాల సన్‌స్క్రీన్‌లు ఉంటాయి. మినరల్ రెండోది కెమికల్. మినరల్ సన్‌స్క్రీన్‌లో జింక్ ఆక్సైడ్, టైటానియం డయాక్సైడ్‌లాంటి క్రియాశీల ఖనిజ పదార్థాలు ఉంటాయి. ఇవి యువి కిరణాలను నిరోధిస్తాయి. ఇక కెమికల్ సన్‌స్క్రీన్‌లు అధికశక్తి గల యువి కిరణాలను గ్రహిస్తాయి. చర్మాన్ని దెబ్బతీయకుండా నిరోధిస్తాయి. ఇవేకాకుండా మా ర్కెట్‌లో కాంబినేషన్ సన్‌స్క్రీన్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. సన్‌స్క్రీన్‌లోని ఇన్‌గ్రేడియెంట్స్ థైరాయిడ్ హార్మోన్లు, టెస్టోస్టెరాన్, ప్రొజెస్టెరాన్ స్థాయులను దెబ్బతీస్తాయని సూచిస్తున్నాయి. అయితే ఇవి తక్కువస్థాయి ఆధారాలతో కూడిన అధ్యయనాలు మాత్రమే.

# వ్యాధుల నుండి రక్షణ కల్పించే స్ట్రాబెర్రీస్

స్ట్రాబెరీ, మల్బరీ, బ్లూబెరీ వంటి బెర్రీ జాతికిచెందిన పండ్లలో యాంథోసెనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, కొన్నిరకాల క్యాన్సర్లు, బీపీ, డయాబెటీస్ లాంటి జీవన శైలి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని శాస్త్రీయ పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఈ బెర్రీ పండ్లలో కూడా బ్లూబెరీలు అధిక మెత్తంలో యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. కానీ మన ప్రాంతాల్లో పండవు కాబట్టి, వీటిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడం వల్ల వీటి ఖరీదు అధికం. స్ట్రాబెరీలు, మల్బరీలు కొంతమేరకు దేశీయంగా లభించినప్పటికీ ఇవి కూడా తక్కువ ఖరీదు కాదు. కానీ, ఈ పండ్లలో లభించే విటమిన్ సి, పీచు పదార్థాలు, కొన్ని యాంటీ ఆక్సిడెంట్లు మనకు వేరే ఆహారం నుంచి కూడా లభిస్తాయి. ముఖ్యంగా కాలానుగుణంగా తాజాగా, మన దగ్గర చవకగా దొరికే అన్ని పండ్లలోనూ ఈ



పోషకాలు ఉంటాయి. విటమీన్ సి. పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇక యాంథోసయానిన్స్ విషయానికొస్తే ముదురు రంగులో ఉండే రేగు పళ్లు నేరేడు పళ్లు అలుబుఖరా పండ్లలో కూడా ఇవి అధికంగా లభిస్తాయి. యాంథోసయానిన్స్ లాగానే, యాంటీ ఆక్సిడెంట్లని పని చేసే మరెన్నో పదార్థాలు తాజాగా లభించే బత్తాయి, కమలా, నారింజ, జామ, సపోటా, సీతాఫలం, అరటి పండు, యాపిల్, నల్ల ద్రాక్ష, బొప్పాయి, పుచ్చకాయ, వంటి అన్నిరకాల పండ్లలోనూ ఉంటాయి. కేవలం ప్రత్యేకమైన పండ్లు తీసుకొంటేనే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అన్న అపోహ. అందుబాటులో ఉండే ఏ పండ్లేవేనా రోజుకు రెండు రకాలు ఆహారంలో భాగం చేసుకొంటే చాలు.

## నేటి నుంచి విశాఖ-తిరుపతి మధ్య మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 4,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ నేటి నుంచి విశాఖపట్నం–తిరుపతి–విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5నుంచి జూన్ 30వరకు ప్రతి సోమవారం విశాఖపట్నం నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణం లో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6నుంచి జూలై 1వరకు ప్రతి మంగళవారం తిరుపతి నుంచి బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో దువ్వాడ,అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ,తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి,రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

## రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడకుండా చూడండి

### రైల్వే సిబ్బందికి ఉన్నతాధికారుల ఆదేశం

**గుంతకల్లు రైల్వే,మే 4,ప్రభాతవార్త:** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైళ్ల నిర్వహణకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ రైల్వే సిబ్బంది విధులు నిర్వర్తించాలని గుంతకల్లు రైల్వే డివిజనల్ ఉన్నతాధికారులు సూచించారు. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధి లోని నంద్యాల–ఎర్రగుంట్ల సెక్షన్‌లో విద్యుత్ రైలు మార్గానికి చెందిన (ఓహెచ్ఇ) విద్యుత్ శక్తిని అందించే పరికరాలు(పాంటోగ్రాఫ్)లు కిందకు జారిపోవడం,వైర్లు కిందకు వేలాడటం వంటి వాటివల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని, అలాగే రైళ్ల ట్రాఫిక్‌కు సైతం భారీ నష్టం వాటిల్లుతుందని వారు ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్టేషన్ మాస్టర్లు, లోకో పైలట్లు,రైల్వే సిబ్బంది అందరు నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం ద్వారా ముందస్తు సమాచారంతో తగు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నష్టాన్ని నివారించవచ్చు అన్నారు.

## భగీరథునికి ఎపి సిఎం చంద్రబాబు నివాళి



భగీరథ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జలం ఉన్నచోటే సంస్కృతి, నాగరికతల వికాసం జరుగుతుంది. ప్రజల శ్రేయస్సుకోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీరథుని త్యాగం, దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయానికి గొప్ప ముద్ర వేసాయి. ఆయన స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ప్రాధాన్యతగా తీసుకుంది. పోలవరం ప్రాజెక్టును సాకారం చేసి భగీరథుని కలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నాం.శ్రీ భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించడం మన సంస్కృతిపై గౌరవానికి నిదర్శనమన్నారు. గంగను భువికి తెచ్చిన ఆ మహనీయుడిని స్మరించడం, పూజించడం మనందరి కర్తవ్యమని తెలిపారు. ఏదైనా సాధించాలనే పట్టుదలకు భగీరథ ప్రయత్నం ఒక స్ఫూర్తి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భగీరథుని త్యాగం మరువలేనిది ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీరథుని త్యాగం, దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయానికి గొప్ప ముద్ర వేశాయని మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు.భగీరథుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ప్రాధాన్యతగా తీసుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టును సాకారం చేసి భగీరథుని కలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించడం మన సంస్కృతిపై గౌరవానికి నిదర్శనమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

**కఠోర శ్రమతో ఎంతటి ఆశయాన్నైనా సాధించవచ్చు: మాజీ సిఎం జగన్**

నేడు భగీరథ మహర్షి జయంతి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నగర కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. "ఎక్స్'వేదికగా ఈ మేరకు చేసిన పోస్టులో కఠోర శ్రమ, పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని అయినా సాధించగలమని నిరూపించిన మహనీయులు భగీరథుడు అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చి ప్రజలకు వరంగా అందించిన మహా రుషి భగీరథ మహర్షి. కఠోర శ్రమ పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని అయిసా సాధించగలమని సగర కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చి ప్రజలకు వరంగా అందించిన మహా రుషి భగీరథ మహర్షి, కఠోర శ్రమ, పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని అయినా సాధించగలమని నిరూపించిన మహనీయులు భగీరథుడు. నేడు భగీరథ మహర్షి జయంతి సందర్భంగా నగర కులస్తులకు శుభాకాంక్షలు.

## ఎపిలో 3 రోజుల పాటు భిన్నమైన వాతావరణం

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ఆర్.కూర్మనాధ్ వెల్లడించారు. కొన్ని చోట్ల ఎండ,మరి కొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలో అక్కడక్కడ సోమ, మంగళవారాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. అలాగే రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు.నిన్న తిరుపతి జిల్లా మంగ నెల్లూరులో 42.9 డిగ్రీలు, ప్రకాశం జిల్లా బొట్లగూడరూరులో 41.5, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 చొప్పున అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.ఈ క్రమంలో ఆదివారం రాష్ట్రంలో ఉదయం ఉక్కపోత ప్రజలను బాగా ఇబ్బంది పెట్టింది.ఉన్నట్లుండి ఆకాశం మెఘా వృతమై భారీ వానలు పలు ప్రాంతాల్లో కురిసాయి.అయితే ఆదివారం వేసవి ఉష్ణోగ్రతలు తక్కువగానే ఉన్నాయి.35డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## బిసి గురుకుల డిగ్రీ కాలేజీల్లో 15 వరకు దరఖాస్తులు

### తెలంగాణ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న బిసి గురుకుల డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 15 వరకు అవకాశం కల్పించినట్టు బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో సీటు కోసం దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 15వ వరకు పెంచామని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు, వారి తల్లి దండ్రుల వినతి మేరకు గడువు తేదీని పొడిగించామని కార్యదర్శి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలలో (ఇంగ్లీష్ మీడియం) మొదటి సంవత్సరంలో బిఎస్‌సి(ఫిజికల్ అండ్ లైఫ్ సైన్సెస్), బికామ్, బిఎ, బిబిఎ, బిఎఫ్‌టి, యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో బిసి గురుకుల సొసైటీ అధికార వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని సొసైటీ కార్యదర్శి సైదులు ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటికే ఎంజెపి జూనియర్ కళాశాలలో చదివిన ఇంటర్మీడియట్ విద్యార్థులు దరఖాస్తు చేయనవసరం లేదని వారు సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 040-23328266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సొసైటీ కార్యదర్శి సైదులు పేర్కొన్నారు.

## భారీ వర్షాల వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు

### ఎపి రెవెన్యూ మంత్రి అనగాని

**విజయవాడ మే4 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాల వలన ఎవ్వరికి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేసారు.. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో భారీగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఆయన అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ విషయంలో రెవెన్యూ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండా లన్నారు. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈదురు గాలులతో చెట్లు పడిపోయినందున వాటిని తొలగించి ప్రజల రవాణాకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. భారీ వర్షాల వల్ల మంచినీరు, విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవాలని సూచన. వర్షాలతో నష్టపోయిన పంటల వివరాలను సేకరించాలని ఆదేశించారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ, మురుగు కాల్వలులో నీరు నిల్వడం లేకుండా పారుదల మెరుగుపర్చాలన్నారు.వర్షం నీరు ముంపుకు గురయ్యే అవకాశాలు ఉండే ప్రాంతాల్లో సహాయచర్యలు తీసుకోవాలన్నారు.

భారీ వర్షాలు,ఈదురుగాలుల కారణంగా విద్యుత్తు సరఫరాలో ఇబ్బందుకులు లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.ఆయనసంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆయా జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడానని మంత్రి గొట్టిపాటి తెలిపారు. గాలివానకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను వెంటనే పునరుద్ధరించి విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు.

## రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిల చెల్లింపు: మంత్రి నాదెండ్ల

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో రైతులకు ఇవ్వాల్సిన రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించినట్లు పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.గత ప్రభుత్వం రైతుల జీవితాలతో ఆడుకుందన్నారు.ధాన్యం కొనుగోళ్ళలో అక్రమాలకు పాల్పడిందన్నారు.బకాయిలు చెల్లించని కారణంగా రైతులు భారీగా నష్ట పోయారన్నారు.తమ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతగా చెల్లించిందని . ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే రూ.8,277.59 కోట్లు వారి ఖాతాల్లో జమచేసినట్లు మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఈ రబీ సీజన్‌లో 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రూ.2,722.81 కోట్లు జమ చేశామన్నారు.ఏపీ రాజధాని నిర్మాణ పనులకు ప్రధాన మంత్రి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఇక ఎటువంటి అడ్డంకులు ఉండవన్నారు.



## జైలులో వల్లభనేని వంశీకి అస్వస్థత

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** జైలులో వల్లభనేని వంశీ అస్వస్థతకు గురయ్యారు. జిల్లా జైలు నుండి ప్రభుత్వాసుపత్రికి జైలు సిబ్బంది తీసుకొచ్చారు.గుండెసంబంధిత టెస్టులతో పాటు, బ్లడ్ టెస్ట్‌లను ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు చేశారు. వైద్యపరీక్షల అనంతరంజిల్లాజైలుకు తరలించారు.



## మహిళల హాకీలో.. ఆస్ట్రేలియా చేతిలో
# భారత్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత మహిళల హాకీ జట్టు వైఫల్య ప్రదర్శన కొనసాగుతున్నది. మహిళల హాకీ సిరీస్ చివరి మ్యాచ్‌లో భారత్ 2-3 తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. పెర్త్ హాకీ స్టేడియంలో జరిగిన నాల్గవ మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉత్సాహభరితమైన పోరాటాన్ని ప్రదర్శించినా, ఆస్ట్రేలియా చేతిలో ఓటమి తప్పలేదు. భారత్ తరపున నవనీత్ కౌర్ (35వ నిముషం), లాల్రెమ్సియామి (59వ నిముషం) గోల్స్ చేయగా, గ్రేస్ స్టీవర్ట్ (2వ నిముషం), జాడే స్మిత్ (36వ నిముషం), మరియు గ్రెటా హేస్ (42వ నిముషం) గోల్స్ చేయడంతో ఆస్ట్రేలియా ఆతిథ్య జట్టును ఓడించింది. మొదటి క్వార్టర్ ప్రారంభంలోనే ఆస్ట్రేలియా గోల్ చేసి, రెండో నిమిషంలోనే 1-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. క్వార్టర్‌లో మిగిలిన సమయంలో భారత్ ఈక్వలైజర్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది కానీ గోల్ చేయలేకపోయింది. ఇక రెండవ క్వార్టర్‌లో, భారత్ బాగా ఆడుకుంది. ప్రారంభంలోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను మరియు చివరిలో వచ్చిన మరో సెట్‌పీస్ ముప్పును విజయవంతంగా తిప్పికొట్టింది, హాఫ్ టైమ్‌లో లోటును ఒకే గోల్‌కు పరిమితం చేసింది. మూడో క్వార్టర్‌లో నవనీత్ 35వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి 1-1తో భారత్‌ను ముందుకు తీసుకెళ్లింది. అయితే, 36వ నిమిషంలో స్మిత్ ఫీల్డ్ గోల్ చేయడంతో ఆస్ట్రేలియా వెంటనే ఆధిక్యాన్ని పునరుద్ధరించింది. ఆస్ట్రేలియా మరో రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్న తర్వాత 42వ నిమిషంలో హేస్ ఆతిథ్య జట్టు ఆధిక్యాన్ని పెంచాడు. చివరి క్వార్టర్ చివరిలో లాల్రెమ్సియామి గోల్ చేయడంతో భారతదేశం ఆధిక్యాన్ని తగ్గించింది, కానీ ఆస్ట్రేలియా విజయాన్ని ఖాయం చేసుకోవడానికి దృఢంగా నిలబడి సత్తా చాటి చివరకు విజయం సాధించింది.




## కెకియావో డైమండ్ లీగ్‌లో..
# సాబ్లెకు 8వ స్థానం

**న్యూఢిల్లీ:** కెకియావో డైమండ్ లీగ్‌లో 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో భారత్ యువ అథ్లెట్ అవినాష్ సాబుల్ 8వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. కెకియావో వేదికగా జరిగిన పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ ఈవెంట్‌లో సాబ్లె 8 నిమిషాల 23.85 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేశాడు. అయితే ఇది అతని వ్యక్తిగత ఉత్తమ సమయం మరియు జాతీయ రికార్డు 8:09.91 కంటే చాలా దూరంగా ఉంది. కాగా గత వారం జియామెన్‌లో జరిగిన ఈ సంవత్సరం తన మొదటి ఢిల్లీ మీట్‌లో సాబుల్ పాల్గొని, దాన్ని 8:22.59 సమయంతో ముగించాడు. దీనికి ముందు, 30 ఏళ్ల అతను చివరిసారిగా సెప్టెంబర్ 2024లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్‌లో పాల్గొన్నాడు, అక్కడ అతను 8:17.09 సమయంతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. అయితే, సేబుల్ తన అర్హత ర్యాంక్ 12ని మెరుగుపరుచుకున్నాడు, అది అతనికి ఒక అర్హత పాయింట్‌ను తెచ్చిపెట్టింది. 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో 8:14.18 సమయంతో 11వ స్థానంలో నిలిచిన సాబుల్, తన పారిస్ 2024 ప్రదర్శన ఆధారంగా సెప్టెంబర్‌లో టోక్యోలో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లకు ఇప్పటికే అర్హత సాధించాడు. ఇక అబ్రహాం సిమ్ 8:07.92 సమయంలో అందరికంటే ముందు నిలిచాడు. ఇథియోపియన్ 2000 మీటర్ల మార్కు ద్వారా ఆధిక్యాన్ని నెలకొల్పాడు. కెన్యాకు చెందిన ఎడ్మండ్ సెరెమ్ (8:08.68) మరియు సైమన్ కిప్రోప్ కోచ్ (8:09.05) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. మొరాకోకు చెందిన అబ్దేరాఫియా బౌసెల్ దీవినీగా ట్యాగ్ చేయబడటానికి ముందు కిలోమీటర్ మార్కు వరకు ఆధిక్యంలో ఉన్నాడు. స్పెయిన్‌కు చెందిన డేనియల్ ఆర్స్, కెన్యాకు చెందిన చెమియాట్ విల్బర్‌ఫోర్స్ కోన్స్ రేసును పూర్తి చేయలేకపోయారు. జియామెన్‌లో మొరాకోకు చెందిన ప్రస్తుత ఒలింపిక్ మరియు ప్రపంచ ఛాంపియన్ సౌఫియానే ఎల్ బక్కాలిని ఆశ్చర్యపరిచిన సిమ్ స్వదేశీయుడు శామ్యూల్ ఫై రేవు 8:11.18తో ఆరో స్థానంలో నిలిచాడు. గత శనివారం ఫైర్వే 8:05.61 సమయంతో ఆరో స్థానంలో నిలిచాడు. 2024 పారిస్ ఒలిపిక్స్‌లో కాంస్య పతక విజేత అబ్రహాం కిబివోట్ ఏడో స్థానంలో నిలిచాడు.

# ఐపిఎల్‌లో ఖరీదైన ఓవర్
## టాప్ 5లో జడేజా.. ఒక ఓవర్ 37 రన్స్‌తో అగ్రస్థానంలో క్రిస్ గేల్









**న్యూఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్‌ను వారి సొంత మైదానంలో 2 పరుగుల తేడాతో ఓడించి ఐపిఎల్ -2025లో ఎనిమిదో విజయాన్ని నమోదు చేసింది. ఈ సీజన్‌లో చెన్నైకి ఇది తొమ్మిదో ఓటమి. ఇక ఆర్‌సీబీ తరపున ఆడిన ఈ మ్యాచ్‌లో రొమారియో షెపర్డ్ 14 బంతుల్లో 53 పరుగులు చేశాడు. ఖలీల్ అహ్మద్ వేసిన ఒక ఓవర్లో అతను 33 పరుగులు చేశాడు. ఐపిఎల్ 2025లో ఇదే అత్యంత ఖరీదైన ఓవర్‌గా నిలిచింది. ఇలాగే ఐపిఎల్ చరిత్రలో టాప్5 అత్యంత ఖరీదైన ఓవర్ల గురించి తెలుసుకుంటే ఆర్‌సీబీ ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఖలీల్ అహ్మద్ చెన్నై తరపున బౌలింగ్ చేయడానికి వచ్చాడు. అతను 33 పరుగులు ఇచ్చాడు. ఐపిఎల్ 2025లో అత్యంత ఖరీదైన ఓవర్ బౌలింగ్ వేశాడు. అంతేకాకుండా, ఐపిఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఒకే ఓవర్లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్ అయ్యాడు. అతను 4 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టాడు. 2020లో రాజస్థాన్ రాయల్స్ పై లుంగీ న్గిడి, 2021లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై సామ్ కుర్రాన్ తలా 30 పరుగులు ఇచ్చాడు. 2019లో, డ్వేన్ బ్రావో వేసిన ఓవర్‌లో ముంబై ఇండియన్స్ బ్యాట్స్‌మెన్ 29 పరుగులు చేశారు. ఖలీల్ 3 ఓవర్లలో 65 పరుగులు ఇచ్చాడు. ఒక మ్యాచ్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన చెన్నై బౌలర్‌గా కూడా అతను నిలిచాడు. కాగా ఐపిఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఓవర్ గూర్చి తెలుసుకుంటే 8 మే 2011న ఆర్‌సీబీ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్, కొచ్చి టస్కర్స్ కేరళ బౌలర్ పి. పరమేశ్వరన్‌పై ఒక ఓవర్‌లో 37 పరుగులు చేశాడు. పరమేశ్వర్ ఒక ఓవర్లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్ అయ్యాడు. తన ఓవర్లో గేల్ 6, 6 (నోబాల్), 4, 4, 6, 6, 4 పరుగులు చేశాడు. అలాగే ఐపిఎల్ 2021లో, చెన్నై సూపర్ కింగ్స్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆర్‌సీబీ ఆటగాడు హర్షల్ పటేల్ వేసిన ఓవర్‌లో 37 పరుగులు చేశాడు. హర్షల్ వేసిన ఓవర్‌లో జడేజా 6, 6, 6 (నోబాల్), 6, 2, 6, 4 పరుగులు చేశాడు. ఐపిఎల్ 2022లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్ డేనియల్ సామ్స్ ఒకే ఓవర్‌లో 35 పరుగులు ఇచ్చాడు. సామ్స్ ఓవర్‌లో కోల్‌కతాకు చెందిన పాట్ కమ్మిన్స్ 6, 4, 6, 6, 2 (నోబాల్), 4, 6 పరుగులు చేశాడు. తాజాగా 2025 ఐపిఎల్‌లో ఖలీల్ అహ్మద్ వేసిన ఓవర్‌లో రొమారియో షెపర్డ్ 33 పరుగులు చేశాడు. తన ఓవర్లో రొమారియో 6, 6, 6, 4, 6, 6 (నోబాల్), 0, 4 పరుగులు చేశాడు. 2014లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ఇప్పుడు పంజాబ్ కింగ్స్) తరపున పర్వేందర్ అవానా ఒక ఓవర్‌లో 33 పరుగులు ఇచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌కు చెందిన సురేష్ రైనా అవానా ఓవర్‌లో 6, 6, 4, 4, 4 (నోబాల్), 4, 4 పరుగులు చేశాడు.



## ఉత్కంఠ పోరులో.. కోల్‌కతా నైట్ రైడర్స్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 18వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసులోకి కోల్‌కతా నైట్ రైడర్స్ దూసుకొచ్చింది. ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఒక్క పరుగు తేడాతో ఓడించింది. రియాన్ పరాగ్(95) పవర్ హిట్టింగ్‌తో భయపెట్టినా, హర్షిత్ రానా(241) రెండు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అయితే 20వ ఓవర్లో శుభమ్ దూబే(25) 6, 4, 6 బాదడంతో కోల్‌కతా శిబిరంలో కలవరం మొదలైంది. కానీ, రెండో పరుగు తీసే క్రమంలో జోఫ్రా ఆర్చర్(12) రనౌటయ్యాడు. ఇక ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ సమిష్టి ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. ఆండ్రూ రస్సెల్(57 నాటౌట్) మెరుపులతో భారీ స్కోర్ కొట్టిన కోల్‌కతా ప్రత్యర్థిని 2025 పరుగులకే కట్టడి చేసింది. ఛేదనలో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(4)మరోసారి నిరాశపరిచాడు. వైభవ్ అరోరా బౌలింగ్‌లో టైమింగ్‌కు కుదరక.. అజింక్యా రహానే చేతికి చిక్కాడు. వరుసగా వికెట్లు పడినా కెప్టెన్ రియాన్ పరాగ్(32 నాటౌట్) మాత్రం పట్టువిడవలేదు. ఒంటరి పోరాటం చేసిన అతడు సిక్సర్లతో రెచ్చిపోయాడు. మోయిన్ అలీని ఉతికేస్తూ ఏకంగా ఐదు సిక్సర్లు బాది మ్యాచ్‌ను రాజస్థాన్‌ను వైపు తిప్పాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన హర్షిత్ రానా(241) ఈ ఇద్దరిని ఔట్ చేయడంతో కోల్‌కతా పోటీలోకి వచ్చింది. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్ శుభమ్ దూబే(25) వైభవ్ ఆరోరా వేసిన 20వ ఓవర్లో 6, 4, 6 బాదాడు. దాంతో, ఆఖరి బంతికి 3 పరుగులు అవసరమయ్యాయి. అయితే రెండో పరుగు తీసే క్రమంలో ఆర్చర్ రనౌట్ కావడంతో కోల్‌కతా ఒక్క రన్ తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది.

# టీమిండియాకు శ్రీలంక షాక్
## ఉత్కంఠ పోరులో 3 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే వరల్డ్ కప్ సన్నాహకాల్లో ఉన్న భారత జట్టుకు శ్రీలంక ఝలక్ ఇచ్చింది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో అజేయంగా దూసుకెళ్తున్న హర్మన్ ప్రీత్ సేనను ఓడించింది. తొలి పోరులో కంగుతిన్న అనూహ్యంగా పుంజుకొని ఈసారి టీమిండియాకు షాకిచ్చింది. శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో జోరుమీదున్న భారత మహిళల జట్టుకు దీంతో కోలుకోలేని దెబ్బతిన్నట్లయింది. వరుసగా రెండు విజయాలతో టేబుల్ టాపర్‌గా ఉన్న హర్మన్ ప్రీత్ కౌర్ సేన ఎట్టకేలకు శ్రీలంక చేతిలో చిత్తయింది. ఆదివారం శ్రీలంక వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారీ స్కోర్లతో ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ నెలకొనగా, లంక 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ ప్లేయర్లు రీచా ఘోష్ (58) అర్ధ శతకానికి జెమీమా రోడ్రిగ్స్ (37) మెరుపులు తోడవ్వగా, భారత్ 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలో నీలాక్షిడిసిల్వా (56), హర్షిత సమర విక్రమ (53)లు హాఫ్ సెంచరీలతో



చెలరేగి జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (24), కష్వీ గౌతమ్ (17)లు ధనాధన్ ఆడడంతో ప్రత్యర్థికి భారత్ పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ఇక టీమిండియా నిర్దేశించిన 279 పరుగుల ఛేదనలో లంక ఓపెనర్లు హాసిని పెరీరా (22), విష్మీ గుణరత్నే (33)లు అదిరే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు 30 రన్స్ జోడించిన హాసిని దీప్తి శర్మ త్రోకు రనౌట్‌గా వెనుదిరిగింది. ఆ తర్వాత హర్షిత సమరవిక్రమ (53), కెప్టెన్ చమరి ఆటపట్టు (23) భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోర్ బోర్డును ఉరికించారు. టెయిలెండర్లు అనుష్క సంజీవని(23 నాటౌట్), సుగంధిక కుమారి(19 నాటౌట్)లు అజేయంగా నిలబడి జట్టుకు 3 వికెట్ల విజయాన్ని అందించారు. ఇక గత పోరులో దకిణాఫ్రికాను చిత్తు చేసిన లంకకు ఇది రెండో విక్టరీ.

# పాక్ రూపీతో పోలిస్తే భారత్ కరెన్సీ మెరుగు

**న్యూఢిల్లీ, మే 4:** ట్రంప్ సుంకాల భయం ఆసియాదేశాలలో ఎక్కువగా ఉన్న ప్రస్తుత సమయంలో భారత రూపాయి డాలర్‌తో పోటీ పడే సామర్థ్యం కలిగి ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా చైనా అయినా, వియత్నాం అయినా, పాకిస్తాన్ అయినా లేదా ఇతర దేశాల సుంకాలు కూడా భారతదేశం కంటే ఎక్కువగా ఉన్నాయి. గత 10 సంవత్సరాల గురించి మాట్లాడుకుంటే డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి పనితీరు పాకిస్తాన్ కంటే చాలా మెరుగ్గా ఉంది. ప్రస్తుత సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే పాకిస్తాన్ రూపాయి దాదాపు ఒక శాతం తగ్గింది. మరో వైపు, ప్రస్తుత సంవత్సరంలో భారత రూపాయి దాదాపు ఒక శాతం లాభంతో ట్రేడవుతోంది. గత 10 సంవత్సరాల్లో అంటే 2015 నుంచి ఇప్పటివరకు భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే తగ్గింది. 2016 సంవ



త్సరంలో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి 6 శాతం పెరిగింది. అదే సమయంలో ప్రస్తుత సంవత్సరంలో భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే ఎక్కువగా ట్రేడవుతోంది. అయితే గత 10 సంవత్సరాల్లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి రెండంకెల క్షీణతను చూసిన సంవత్సరం ఒకటుంది. 2022 సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి 11 శాతం క్షీ ణతతో ముగిసింది. 5శాతం కంటే ఎక్కువ క్షీణత కనిపించిన సందర్భాలు మూడు ఉన్నాయి. సాజ్ 2022 కాకుండా 2018 సంవత్సరంలో దాదాపు 9 శాతం తగ్గుదల కనిపించింది. అయితే 2015 సంవత్సరంలో దాదాపు 5 శాతం తగ్గుదల కనిపించింది. మరోవైపు భారత రూపాయితో పోలిస్తే పాకిస్తాన్ రూపాయి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గణాంకాలను పరిశీలిస్తే పాకిస్తాన్ కరెన్సీ విధ్వంస స్థితిలో ఉన్నట్లు అనిపిస్తుంది. గత దశాబ్దంలో డాలర్‌తో పోలిస్తే పాకిస్థాన్ రూపీ పెరిగిన సందర్భం ఒక్కటే ఉంది. 2024 సంవత్సరంలో పాకిస్థాన్ రూపాయి 1.22 శాతం పెరుగుదల ఉంది. 2016 సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే పాకిస్థాన్ రూపాయి స్థిరంగా కనిపించింది. ప్రత్యేకత ఏమి టంటే గత పదేళ్లలో డాలర్‌తో పోలిస్తే పాకిస్తాన్ రూపాయి రెండంకెల క్షీణతను చూసిన 5 సంవత్సరాలు ఉన్నాయి. డేటా ప్రకారం 2022 సంవత్సరంలో 28.34 శాతం అతిపెద్ద క్షీణత కనిపించింది. దీనికి ముందు 2018లో పాకి స్థాన్ రూపాయి 25.62 శాతం తగ్గింది. 2023 సంవత్సరంలో 24.54 శాతం తగ్గుదల కనిపించింది. 2019 సంవత్సరంలో 11.60 శాతం, 2021లో 10.12 శాతం తగ్గుదల కనిపించింది. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు పాకిస్తాన్ కరెన్సీ దాదాపు ఒక శాతం తగ్గుదల కనిపించింది. భారత కరెన్సీ, పాకిస్తాన్ కరెన్సీ మధ్య చాలా తేడా ఉంది. భారత దేశం, పాకిస్తాన్ మధ్య రాకపోకలు ఆగిపోయినప్పటికీ ఎవరైనా పాకిస్తానీ భారతదేశానికి రావాల్సి వస్తే, పాకిస్తాన్‌లోని రూ.10లక్షలు భారతదేశంలో రూ. 3,03,049.50గా మారతాయి. దీని అర్థం పాకిస్తాన్ కరెన్సీ భారతదేశం కంటే 3రెట్లు ఎక్కువ బలహీనంగా ఉంది. అలాంటి పరిస్థితిలో భారత రూపాయి పాకిస్తాన్ రూపాయికి నిరం తరం నష్ట పోతోందని చెప్ప వచ్చు.

# పతంజలి సూపర్ సక్సెస్‌కు మూలం డిమాండ్

**ముంబై, మే 4:** 2024 ఆర్థిక సంత్సవరంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆహార తినదగిన నూనెల విభాగం దాదాపు 70శాతం అత్యధిక ఆదాయ వాటాను సాధించింది. ఆ తర్వాత ఆహారం, ఇతర ఎఫ్ఎంజిసి విభాగాలు వచ్చాయి. వారి ఆదాయ వాటా దాదాపు 30 శాతంగా కనిపించింది. పతంజలి ఫుడ్స్ అనేది భారతదేశంలో వినియోగదారు ఉత్పత్తులు, తినదగిన నూనె ఉత్పత్తులను తయారు చేసే ఒక భారతీయ ఎఫ్ఎంజిసి కంపెనీ. ప్రత్యేక విషయం ఏమిటంటే పతంజలి ఫుడ్స్ ఉత్పత్తులకు డిమాండ్ నిరంతరం పెరుగుతుండటం వల్ల, ఆదాయం, లాభం కూడా పెరుగుతోంది. ముందుగా ఆదాయం గురించి మాట్లాడుకుంటే.. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆదాయం 2025 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసిక ఫలితాలను కంపెనీ ఇంకా విడుదల చేయలేదు. కానీ మూడవ త్రైమాసికంలో ఆదాయం రూ.9,103.13 కోట్లుగా కనిపించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.7,910.70 కోట్లు. దీని అర్థం కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.1,192.43 కోట్లు పెరిగింది. లాభం గురించి మాట్లాడుకుంటే, గత 4 త్రైమాసికాలలో కంపెనీ లాభం నిరంతరం పెరుగుతూనే ఉంది. 2023 డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.216.54 కోట్లు. ఒక సంవత్సరం తర్వాత, అంటే డిసెంబర్ 2024 లో కంపెనీ లాభం రూ.370.93 కోట్లకు పెరిగింది. దీని అర్థం కంపెనీ లాభం రూ.154.39 కోట్లు పెరిగింది. రాబోయే రోజుల్లో కంపెనీ ఆదాయం, లాభం మరింత పెరిగే అవకాశం ఉందని పతంజలి అధికారులు భావిస్తున్నారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ మార్కెట్ క్యాప్ గురించి మాట్లాడుకుంటే, అది చాలా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం, పతంజలి ఫుడ్స్ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.69 వేల కోట్లు. ఇటీవల, కంపెనీల షేర్లలో క్షీణత కనిపించింది. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ కూడా తగ్గింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో పతంజలి ఫుడ్స్ మార్కెట్ క్యాప్ రూ.1 లక్ష కోట్లకు మించి ఉండవచ్చు. పతంజలి తమ ఉత్పత్తులు పూర్తిగా హానిచేయనివని, ఎటువంటి రసాయనాలను కలిగి ఉండవని పేర్కొంది. అలాగే, వారి ఉత్పత్తులన్నీ సహజమైనవి, దీని కారణంగా వారి ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా కనిపిస్తుంది. పెట్టుబడిదారుల ఆదాయాల గురించి మాట్లాడుకుంటే, పతంజలి ఫుడ్స్ షేర్లు గత ఒక నెలలో 4 శాతానికి పైగా పెరిగాయి. కాగా, పతంజలి షేర్లు 6 నెలల్లో 6 శాతానికి పైగా పెరిగాయి. బిఎస్ఇ డేటా గురించి మాట్లాడుకుంటే, ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు 5 శాతం పెరిగాయి.




## వాణిజ్యం

# రియల్ ఎస్టేట్‌లోకి పెట్టుబడుల వరద..

**ముంబై, మే 4:** దేశంలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రత్యామ్నాయ పెట్టుబడులు (ఎఐఎఫ్) వెల్లువెత్తుతున్నాయి. 2024 డిసెంబర్ చివరి నాటికి రూ.73,903 కోట్లకు చేరాయి. గతేడాది డిసెంబరు నాటికి అన్ని రంగాల్లో ఎఐఎఫ్‌లు కలిపి రూ.5,06,196 కోట్లు రాగా, ఇందులో 15శాతం వాటా రియల్ ఎస్టేట్ రంగాలోకి వచ్చాయని ఒక నివేదిక వెల్లడించింది. నిధుల లేమీతో ఇబ్బందులు పడుతున్న ప్రాజెక్ట్‌లకు ఎఐఎఫ్ పెట్టుబడులు జీవాన్నిస్తున్నాయని, డెవలపర్లకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. రియల్ ఎస్టేట్ తర్వాత అత్యధికంగా ఐటి, ఐటిఇఎస్ రంగంలోకి రూ.30,279 కోట్ల ఎఐఎఫ్ పెట్టుబడులు వెళ్లాయి. ఆతర్వాత ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.26,807 కోట్లు, ఎన్‌బిఎఫ్‌సి రూ.21,929 కోట్లు, బ్యాంకులు రూ.21,273 కోట్లు, ఫార్మా రూ.18,309 కోట్లు, ఎఫ్ఎంజిసి రూ.12,743 కోట్లు, రిటైల్ రూ.11,550 కోట్లు,

పునరుత్పాదక ఇంధన రంగం రూ.11,433 కోట్ల చొప్పున ఎఐఎఫ్ పెట్టుబడులు ఆకర్షించగా, ఇరత రంగాల్లోకి రూ.2,77,970 కోట్లు, ఫార్మా

రూ.18,309 కోట్లు, ఎఫ్ఎంసిజి రూ.12,743 కోట్లు, రిటైల్ రూ.11,550 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగం రూ.11,433 కోట్ల చొప్పున ఎఐఎఫ్ పెట్టుబడులు ఆకర్షించగా, ఇతర రంగాల్లోకి రూ.2,77,970 కోట్ల పెట్టుబడులు వెళ్లాయి. రియల్ ఎస్టేట్ అభివృద్ధి పరంగా వివిధ దశల్లో ఉన్న నిధుల సమస్యకు ఎఐఎఫ్ రూపంలో పరిష్కారం లభించినట్లయింది. దేశంలో సంపన్నులైన పెట్టుబడిదారులు ముఖ్యంగా కనీసం



రూ.కోటి పెట్టుబడి పెట్టగల హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్, సంస్థల కోసం ఉద్దేశించిన ప్రైవేట్ పెట్టుబడి సమీకరణ సాధనాలే ఈ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్. 2012 ఎఐఎఫ్ నిబంధనల ప్రకారం సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) వీటిని నియంత్రిస్తుంది. స్టాక్స్, బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి సంప్రదాయ పెట్టుబడులకు భిన్నంగా ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ కేపిటల్, హెడ్జ్ ఫండ్స్, రియల్ ఎస్టేట్, కమోడిటీస్, డెరివేటివ్స్ వంటి సంప్రదాయేతర ఆస్తుల తరగతులలో ఎఐఎఫ్ పెట్టుబడులు పెడతారు.

# ఐపిఒకు అర్బన్ కంపెనీ

**ముంబై, మే 4:** అర్బన్ కంపెనీ పెట్టిన ఈ ప్రతిపాదన కారణంగా ఆక్సెల్, ఎలివేషన్ కేపిటల్, టైగర్ గ్లోబల్, వైక్యాపిటల్ వంటి కంపెనీ పెట్టుబడిదారులు తమ వాటాలను విక్రయిస్తున్నందున ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.429 కోట్ల కొత్త ఇష్యూ, రూ.1,471 కోట్ల సెకండరీ షేర్ అమ్మకం జరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అర్బన్ కంపెనీ కొత్త టెక్నాలజీ అభివృద్ధితో పాటు క్లౌడ్ మౌలిక సదుపాయాల కోసం కంపెనీ రూ.190 కోట్లు ఖర్చు చేయనుంది. మిగిలిన డబ్బును ఆఫీస్ రెంట్, మార్కెటింగ్ కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టనుంది. గతంలో అర్బన్ కంపెనీ రూ.3,000 కోట్ల ఐపీఓ తీసుకురాబోతుందని వార్తలు హాల్‌చల్ చేశాయి. కానీ ఇప్పుడు దానిని రూ.1,900 కోట్లకు తగ్గించారు. ఈ ఐపీఓ కోసం అర్బన్ కంపెనీ కోటక్ మహీంద్రా క్యాపిటల్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ సాచ్స్, జేఎం ఫైనాన్షియల్‌లను తన బ్యాంకర్లుగా నియమించింది. ఈ కంపెనీ వ్యవస్థాపకులు అభిరాజ్ సింగ్ భాల్, వరుణ్ ఖైతాన్, రాఘవ్ చంద్ర, కంపెనీలో దాదాపు 21 శాతం వాటాను కలిగి ఉన్నారు. వారు ఈ ఐపీఓలో తమ వాటాను విక్రయించడం లేదు. 2025 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో అర్బన్ కంపెనీ రూ. 846 కోట్ల నిర్వహణ ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం కంటే 41 ఎక్కువగా ఉంది. ఈ కాలంలో కంపెనీ రూ.242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేయగా గత ఏడాది ఇదే సమయానికి రూ.58 కోట్ల నష్టాన్ని చవిచూసింది.

# క్రికెట్‌తో యూట్యూబ్ వేల కోట్ల ఆదాయం

**ముంబై, మే 4:** యూట్యూబ్‌లో వీడియోలు చేస్తూ డబ్బులు సంపాదించవచ్చు అనే విషయం చాలా మందికి తెలుసు. అయితే భారతీయ కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్లు ఎన్ని వేల కోట్ల ఆదాయం పొందారో తెలిస్తే మాత్రం నోరెళ్లబెట్టడం ఖాయం. ముంబైలో జరిగిన వేవ్ 2025 సమ్మిట్‌లో యూట్యూబ్ సిఇఒ నీల్ మోహన్ ఈ విషయం వెల్లడించారు. భారతదేశంలోని కంటెంట్ క్రియేటర్లకు యూట్యూబ్ ఇప్పటివరకు రూ.21,000 కోట్లు చెల్లించిందని, స్థానిక ప్రతిభను ప్రోత్సహించడం, సమర్ధించడంలో యూట్యూబ్ పాత్రను మోహన్ పేర్కొన్నారు. భారతీయ క్రియేటర్ల వృద్ధిని, ప్రపంచవ్యాప్తంగా వారి పరిధిని మరింత పెంచడానికి రాబోయే రెండు సంవత్సరాలలో అదనంగా రూ.850 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. భారతదేశంలోని తదుపరి తరం సృష్టికర్తలకు మద్దతు ఇవ్వడానికి యూట్యూబ్ ఇక్కడ ఉంది అని మోహన్ అన్నారు. కొత్త పెట్టుబడి ప్రతిభకు శిక్షణ ఇవ్వడం, సృజనాత్మకతకు మద్దతు ఇవ్వడం, భారతీయ సృష్టికర్తలు ప్రపంచ ప్రేక్షకులను చేరుకోవడంలో సహాయపడటంపై దృష్టి సారిస్తుందని ఆయన వివరించారు. ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో 25 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్‌లతో అత్యధికంగా ఫాలోవర్లు ఉన్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కూడా ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో కంటెంట్ క్రియేటర్ల సంఖ్య వేగంగా అభివృద్ధి చెందుతోంది. గత సంవత్సరంలో 100 మిలియన్లకు పైగా భారతీయ యూట్యూబ్ ఛానెల్‌లు కంటెంట్‌ను ప్రచురించాయి. 1 మిలియన్ కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉన్న ఛానెల్‌లు 11,000 నుండి 15,000కి పెరిగాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.